ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను


తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కార్తీ హాలిడే మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం, 13 నవంబర్ 2026 | Friday 13 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 203 | Vol.No 28 Issue No .203 | Hyderabad | www.visionandhra.in



తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన!

హైదరాబాద్ సీపీగా మహేష్ భగవత్.. సజ్జనార్‌ను తప్పించిన ప్రభుత్వం!

21 మంది ఐపీఎస్‌ల బదిలీ.. ఏసీబీ, ప్రిజన్స్, ఆర్టీసీ, మహిళా భద్రత అన్నీ మారిపోయాయి!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. సాధారణ 02

హైకోర్టు అంటే లెక్కలేదా?



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు షాక్.. డీజీపీనే తీసుకురావాలి!

- **నవంబర్ 17న కోర్టుకు రాకపోతే అరెస్ట్ కూడా తప్పదా?..**
- **శంషాబాద్ భూమి కేసులో సంచలన పరిణామం!**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. కోర్టు సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాకపోవడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 17న రంగనాథ్‌ను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుపర్చాల్సిన బాధ్యత డీజీపీ సీవీ ఆనంద్‌దేనని స్పష్టం చేసింది. అధికారిక విధుల్లో బిజీగా ఉన్నామనే సాకుతో కోర్టు నుంచి తప్పించుకోలేరని తేల్చి చెప్పింది.

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):

సమన్లు ఇచ్చినా రాలేదు.. జడ్జి సీరియస్!

శంషాబాద్‌లో 9.05 ఎకరాల భూమి స్వాధీనం వ్యవహారంలో దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోర్టు ఇదివరకే సమన్లు జారీ చేసి హాజరుకావాలని ఆదేశించింది. అయినప్పటికీ ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కోర్టు పిలిస్తే రాకపోవడం అంటే ఏమిటి? కోర్టు కంటే ఎవరూ గొప్ప కాదు. అధికారి అయినంత మాత్రాన కోర్టుకు అతీతులు కారు. ఒక సాధారణ పౌరుడు కోర్టుకు రాకపోతే ఊరుకుంటామా?" అని ధర్మాసనం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కోర్టు ఆదేశాలను ధిక్కరించడం చాలా తీవ్రమైన విషయమని, దీనిని తేలికగా 08



హంగు ఆర్భాటాలకు వెళ్తే అప్పులపాలే!

చూసి చూసి అప్పులు చేసి ఆర్థికంగా కుంగిపోతున్న జనం!

- **పెళ్లి, శుభకార్యాల పేరుతో స్థాయికి మించి ఖర్చు..**
- **చిట్టి ఫైనాన్స్ సంస్థలు కూడా చేతులెత్తేస్తున్నాయ్!**

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):

నేటి సమాజంలో ఆడంబరాలకు, హంగులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఒకరిని చూసి మరొకరు పోటీపడుతూ తమ స్థాయికి మించి ఖర్చులు చేయడం, అప్పులు తీసుకొని ఆడంబరాలకు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు ఉన్నంతలో సంతోషంగా బతకడం గొప్పగా భావించే సమాజం, ఇప్పుడు లేనిది తెచ్చుకుని మరీ గొప్పలు చెప్పుకోవడం గొప్పగా భావిస్తోంది. ఈ మార్పు ఎన్నో కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. 08

గోపాలమిత్రాలకు మంత్రుల భారీ భరోసా!

మీ వెంటే ప్రభుత్వం.. సమస్యలు ఒక్కొక్కటిగా తీరుస్తాం!

మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో గంటల తరబడి సమావేశం..

గోడు విన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి.. సంక్షేమానికి పెద్ద ప్లాన్!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):

గోపాలమిత్రాలకు ఎట్టకేలకు గుడ్ న్యూస్ వచ్చింది. ఎన్నో రోజులుగా తమ సమస్యలు ఎవరికీ చెప్పుకోలేక బాధపడుతున్న గోపాలమిత్రాలకు మంత్రులు భారీ భరోసా ఇచ్చారు. మీ సమస్యలు పరిష్కరిస్తాం.. మీకు అండగా ఉంటాం.. మిమ్మల్ని వదిలిపెట్టం అని 02

వీడీ కాన్ఫరెన్స్‌లో నూతన శకం ఆరంభం!


960 సంఘాల ఒక్కటైన గళం.. ఏకగ్రీవంగా కొత్త నాయకత్వం!

- **మహబూబ్‌నగర్ మిషన్ కాంపౌండ్‌లో 2000 మంది సాక్షిగా చారిత్రాత్మక ఎన్నిక..**
- **అధ్యక్షుడిగా రెవ. డా. C.S. జోయెల్..**
- **పునర్నిర్మాణానికి నూతన సంకల్పం!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):



మెనోనైట్ బ్రద్రెన్ (వీడీ) కాన్ఫరెన్స్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది. 08



సొంత ప్రభుత్వంలోనే మంత్రులకు అవమానం!

వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లను ఎమ్మెల్యేలుగా చూపించిన భారత్ సమ్మిట్ ఆహ్వాన పత్రిక!

అందరినీ మంత్రులుగా గుర్తించి.. వీరిద్దరిని మాత్రమే ఎందుకు తగ్గించారు? కాంగ్రెస్‌లో కలకలం!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):

సొంత ప్రభుత్వమే తమను మంత్రులుగా గుర్తించడం లేదని మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్ కోసం రూపొందించిన ఆహ్వాన పత్రికలో జరిగిన తప్పిదం ఇప్పుడు కాంగ్రెస్‌లో పెద్ద చర్చకు దారితీసింది. 02

గ్రీన్ ఎస్ఎమ్ అంటేనే డేంజర్..

జియో చేసిన మోసమే మళ్లీ రిపీట్ అవుతోంది!

- ముందు వారానికి రూ.8,000 ఎర తర్వాత రూ.1,000కే దించి డ్రైవర్లను బానిసలు చేస్తారు

- **ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన హెచ్చరిక!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర):




తెలంగాణలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడబోతోందని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన హెచ్చరిక చేశారు. గ్రీన్‌మావీ అనే కంపెనీ జియో చేసినట్టే అదే మోసాన్ని మళ్లీ చేయబోతోందని, డ్రైవర్లు అప్రమత్తంగా లేకపోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందని అన్నారు. ఒక కంపెనీ తన అడ్వర్టైజింగ్, తన వ్యాపారం కోసం లక్షలాది మంది డ్రైవర్ల పొట్ట కొట్టాలని చూస్తుంటే, ఇదంతా చూసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దానికి పర్మిషన్ ఎలా ఇచ్చారని నిలదీశారు. 02

సోనియా బయోపిక్‌లో "తెలంగాణ" మిస్సింగ్!

తెలంగాణ తల్లి అంటూ చెప్పుకున్న కాంగ్రెస్ కథ అబద్ధమని తేలిపోయింది!

- **'ఏ జర్నీ ఆఫ్ లవ్' లో తెలంగాణ ఊసే లేదు..**
- **కేసీఆర్ దీక్ష, ఉద్యమకారుల త్యాగాలు, వైఎస్సార్ పాత్ర గురించి ఒక్క పేజీ కూడా లేదు..**
- **సోనియా మనసులో తెలంగాణ ఎప్పుడూ లేదని మరోసారి రుజువు!**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. సోనియా గాంధీ రాసిన బయోపిక్ బుక్ 'ఏ జర్నీ ఆఫ్ లవ్' విడుదలైన తర్వాత ఆ చర్చ మరింత ముదిరింది. కారణం ఒక్కటే.. ఆ బుక్‌లో "తెలంగాణ" అనే పదమే కనపడలేదు. తెలంగాణ ఇచ్చింది మేమే.. సోనియానే తెలంగాణ తల్లి అని ఇన్నాళ్లు గొంతు చించుకుని ప్రచారం చేసుకున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఇది పెద్ద షాక్. సోనియానే తమ ప్రచారాన్ని తన బుక్‌తో కొట్టిపారేశారు.



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):


తెలంగాణ ఉద్యమం గురించి గానీ, రాష్ట్ర ఏర్పాటు గురించి గానీ, ఆ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్ గురించి గానీ, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ గురించి గానీ ఆ బుక్‌లో ఎక్కడా ప్రస్తావన లేదు. కోట్ల మంది ప్రజల ఆకాంక్ష, వందలాది మంది అమరవీరుల త్యాగం, పదేళ్లకు పైగా సాగిన మహా ఉద్యమం.. సోనియా జీవిత కథలో కనీసం ఒక్క పేజీకి కూడా నోచుకోలేదు. ఇది యాదృచ్ఛికమా? లేక కావాలనే తెలంగాణను విస్మరించారా? అని తెలంగాణ వాదులు ప్రశ్నిస్తున్నారు. మొదటి నుంచీ తెలంగాణ పట్ల అదే వివక్ష! సోనియా గాంధీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని, ఆమె ఎప్పుడూ సమైక్యాంధ్రకే అనుకూలంగా ఉన్నారని తెలంగాణ ఉద్యమకారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం 08

భూభారతిలో రూ.87 కోట్ల మాయం!

ప్రజల డబ్బుతో ప్రభుత్వం ఆట!

- **స్లాట్ క్యాన్సిల్ చేస్తే రీఫండ్ ఇవ్వని సర్కార్..**
- **26,740 మంది బాధితులు.. ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగినా పైసా రావడం లేదు!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):



తెలంగాణలో భూభారతి ఇప్పుడు భూహారతిగా మారిపోయింది. ప్రజల భూములకు భరోసా ఇవ్వాల్సిన భూభారతి.. ఇప్పుడు ప్రజల జేబులకు చిల్లు పెడుతోంది. స్లాట్ బుక్ చేసిన ప్రజలు.. ఏదో కారణంతో క్యాన్సిల్ చేసుకుంటే.. వారి డబ్బులు తిరిగి రావడం లేదు. నెలలు గడుస్తున్నా, ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా రీఫండ్ మాత్రం రావడం లేదు. ప్రజల సొమ్ము ప్రభుత్వ ఖజానాలోనే మగ్గిపోతోంది. 02

నవంబర్ 16న చిన్నారుల కోసం పెద్ద వేదిక!

- **కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి.. ,**
- **మీ పిల్లల సమస్యకు ఇక పరిష్కారం!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):



తెలంగాణ వ్యాప్తంగా పిల్లల కోసం ఒక చారిత్రాత్మక కార్యక్రమం జరగబోతోంది. నవంబర్ 16, 2026న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్‌లలో పిల్లల ప్రజావాణి - బాలల సహాయ కేంద్రం నిర్వహించనున్నారు. పెద్దల ప్రజావాణి గురించి అందరికీ తెలుసు. కానీ ఈసారి వేదిక పూర్తిగా పిల్లలదే. పిల్లలే నేరుగా కలెక్టర్‌ను కలిసి, తమ సమస్యలు చెప్పుకుని, వినతిపత్రాలు ఇచ్చే అరుదైన అవకాశం ఇది.పిల్లలు నేరుగా జిల్లా కలెక్టర్ మరియు ఇతర సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, తమ సమస్యలను తెలియజేసి, వాటికి తగిన పరిష్కారాలు పొందేందుకు ఇది ఒక మంచి అవకాశమని నిర్వాహకులు చెబుతున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలలోని పిల్లలందరికీ ఈ అవకాశం లభించనుంది. 02

తెలంగాణ పోలీస్ అకాడమీకి జాతీయ స్థాయిలో మరో ఘనత!

ISO 'QUALITY MARK' తో దేశానికే ఆదర్శం!

- **నాణ్యత, క్రమశిక్షణ, శిక్షణలో నంబర్ వన్ గా RBVRR..**
- **ముఖ్యమంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న డైరెక్టర్ అభిలాష బిస్త్!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ పోలీస్ శాఖకు మరో గర్వకారణం. ప్రపంచ నాణ్యతా దినోత్సవం సందర్భంగా RBVRR తెలంగాణ పోలీస్ అకాడమీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ISO సంస్థ నుంచి ప్రతిష్ఠాత్మక 'QUALITY MARK' సర్టిఫికెట్‌ను అకాడమీ సొంతం చేసుకుంది. దేశంలోని పోలీస్ శిక్షణ సంస్థలన్నింటిలోనూ నాణ్యతా ప్రమాణాల్లో అగ్రస్థానంలో నిలిచినందుకు ఈ గుర్తింపు దక్కడం విశేషం.



నవంబర్ 10న MCR HRDలో జరిగిన 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీల శిక్షణ ముగింపు వేడుకలో ఈ సర్టిఫికెట్ ప్రదానం జరిగింది. రాష్ట్ర 02

అభివృద్ధిలో మోదీ-బాబుది 'ఆర్ఆర్ఆర్' జోడీ..

సీఎం చంద్రబాబుపై గోయెల్ ప్రశంసల వర్షం

సీఐఐ సదస్సులకు విశాఖపట్నం శాశ్వత వేదికగా ఉంటుందని పీయూష్ గోయెల్ ప్రకటన

అభివృద్ధి కోసం మోదీ, చంద్రబాబు 'ఆర్ఆర్ఆర్'లోని నీరు, నిప్పులా పనిచేస్తున్నారని కితాబు

చంద్రబాబుది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం అని కేంద్రమంత్రి ప్రశంస

విశాఖపట్నం, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):



ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం ఇకపై కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) భాగస్వామ్య సదస్సులకు శాశ్వత వేదికగా మారనుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయెల్ కీలక ప్రకటన చేశారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి 02

అభివృద్ధిలో మోదీ-బాబుది 'ఆర్ఆర్ఆర్' జోడీ..

చంద్రబాబు పాలనపై ప్రశంసల వర్షం కురిపించారు. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబుల పనితీరును 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని నీరు, నిప్పుతో పోలుస్తూ, ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఏపీ ముందుకు

ఇటీవల రెండు తీవ్రమైన తుపాన్లు రాష్ట్రాన్ని దెబ్బతీసినా, విశాఖ నగరం వేగంగా కోలుకుని అంతర్జాతీయ సదస్సుకు వేదిక కావడం అభినందనీయమని గోయెల్ అన్నారు. "ప్రపంచమంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చర్చిస్తుంటే, సీఎం చంద్రబాబు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కాలం కంటే ముందు ఆలోచించి ఏఐ, క్వాంటం టెక్నాలజీల ప్రాముఖ్యతను ఎప్పుడో గుర్తించారు" అని వివరించారు. 2024లో చంద్రబాబు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అప్పుల్లో ఉండగా, వ్యవస్థలు చిన్నాభిన్నమై ఉన్నాయని, అయినా పట్టుదలతో రాష్ట్రాన్ని పునరుద్ధరించి పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచేందుకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ప్రారంభించడం గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు.

పెట్టుబడిదారులకు భారత్ భరోసా

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం, సవాళ్లు నెలకొన్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడిదారులకు భారత్ అత్యంత సురక్షితమైన, విశ్వసనీయమైన గమ్యస్థానంగా నిలుస్తోందని గోయెల్ భరోసా ఇచ్చారు. "అప్పటి కాకతీయ రాజు గణపతి దేవుడు విదేశీ పెట్టుబడిదారులకు భరోసా కల్పించిన చారిత్రక నేపథ్యం మనది. అప్పటి నుంచి ఇప్పటి వరకు భారత్ విదేశీ భాగస్వాములను గౌరవిస్తూనే ఉంది" అని గుర్తుచేశారు. భారత్ ఎన్నడూ టెక్నాలజీ బదిలీని కోరదని, ఇతర దేశాల మేధోసంపత్తిని దొంగిలించదని, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ హక్కులను పూర్తిగా గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖ నగరం 'స్టీల్ సిటీ' నుంచి 'సిలికాన్ సిటీ'గా రూపాంతరం చెందుతోందని, ఓర్వకల్లు, పూడిమడక వంటి ప్రాంతాలు గ్రీన్ ఎనర్జీ హబ్స్‌గా ఎదుగుతున్నాయని తెలిపారు. తయారీ, పర్యాటకం వంటి అనేక రంగాల్లో ఏపీలో, భారత్‌లో అపార అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. "దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని, అలాంటి తీయనైన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం సంతోషాన్నిస్తుంది" అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

నవంబర్ 16న చిన్నారుల కోసం పెద్ద వేదిక!

ఎందుకు ఈ పిల్లల ప్రజావాణి?

పిల్లలకు ఎన్నో సమస్యలు ఉంటాయి. కానీ అవి పెద్దల వరకు చేరవు. స్కూల్‌లో సౌకర్యాలు లేకపోవడం, మంచినీటి సమస్య, టాయిలెట్ల సమస్య, ఉపాధ్యాయుల కొరత, స్కూల్ బస్సు సమస్య, రోడ్డు ప్రమాద భయం, బాల కార్మిక సమస్య, బాల్య వివాహాలు, ఇంట్లో వేధింపులు, పోషకాహార లోపం, ఆట స్థలాలు లేకపోవడం.. ఇలా ఎన్నో సమస్యలు పిల్లలను వేధిస్తుంటాయి. కానీ పిల్లలు వాటిని ఎవరికి చెప్పుకోవాలో తెలియక మౌనంగా ఉంటారు. అలాంటి పిల్లల గొంతును అధికారుల వరకు చేర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పిల్లల సమస్యలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత మరియు సకాలంలో పరిష్కారాలు లభించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

NGOలు ఏం చేయాలి?

ఈ కార్యక్రమ విజయంలో NGOల పాత్ర చాలా కీలకం. అన్ని NGO ప్రతినిధులు తమ తమ జిల్లాల్లోని ఐజాఖ – జిల్లా బాలల సంరక్షణ విభాగం బృందాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తాము పని చేసే తెలంగాణ జిల్లాలలోని పిల్లలను వారి సంబంధిత కలెక్టర్ ఆఫీసుకు తీసుకురావాలని కోరుతున్నారు. పిల్లలు తమ సమస్యలు, ఆందోళనలు మరియు అవసరాలను వివరిస్తూ నేరుగా జిల్లా యంత్రాంగానికి వినతిపత్రాలు సమర్పించేలా వారిని ప్రోత్సహించాలి. అవసరమైన సహకారం అందించాలి. పిల్లలు భయపడకుండా, ధైర్యంగా తమ మాట చెప్పేలా వారికి తోడుగా నిలవాలి.


తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనించండి!

ఈ కార్యక్రమం కేవలం NGOల కోసం మాత్రమే కాదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు కూడా పిల్లలను ప్రోత్సహించాలి. మీ పిల్లలకు ఏదైనా సమస్య ఉంటే, ఈ అవకాశాన్ని వదులుకోకండి. నవంబర్ 16న మీ జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి పిల్లల ప్రజావాణిలో పాల్గొనండి. పిల్లలు రాసిన చిన్న వినతిపత్రం కూడా పెద్ద మార్పుకు కారణం కావచ్చు. ఒక స్కూల్‌కు మంచినీరు రావచ్చు. ఒక గ్రామంలో ఆట స్థలం ఏర్పడవచ్చు. ఒక పిల్లవాడి చదువు ఆగిపోకుండా కాపాడవచ్చు.

పిల్లల హక్కుల కోసం అందరూ కలిసిరండి!

పిల్లల హక్కులను కాపాడటానికి మీ అందరి చురుకైన భాగస్వామ్యం మరియు సమన్వయం అవసరమని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. పిల్లల గొంతును అధికారుల వరకు చేర్చుదాం. వారి భవిష్యత్తును కాపాడుదాం. నవంబర్ 16.. తేదీ గుర్తుపెట్టుకోండి. మీ జిల్లా కలెక్టరేట్‌కు పిల్లలను తీసుకురండి.


తెలంగాణ పోలీస్ అకాడమీకి జాతీయ స్థాయిలో మరో ఘనత!





ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ISO మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య ఈ సర్టిఫికెట్‌ను అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, IPSకు అందజేశారు.

ప్రతి విభాగంలో నాణ్యతే కొలమానం!



వార్షిక ISO ఆడిట్‌లో భాగంగా ISO ప్రతినిధులు అకాడమీలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, మీ బ్లాక్, తరగతి గదులు, మెస్‌లో ఆహార పరిశుభ్రత, యూనిట్ హాస్పిటల్, క్రీడాభవన్, బెల్ ఆఫ్ ఆర్మ్స్, వెపన్స్ వింగ్, శిక్షణా మైదానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విభాగంలో పాటిస్తున్న ప్రమాణాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందే శిక్షణా ప్రమాణాలు, గ్రీనరీ, ఆహార నిర్వహణలో ISO సర్టిఫికేషన్లు సాధించిన అకాడమీ, 2024లో ISO 5 స్టార్ రేటింగ్‌ను కూడా పొందింది. దేశంలో ఈ ఘనత సాధించిన ఏకైక పోలీస్ శిక్షణ సంస్థగా RBVRR నిలిచింది.

"ఇది సమష్టి కృషికి దక్కిన గౌరవం" డైరెక్టర్ అభిలాష బిస్త్

ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ, "నాలుగు దశాబ్దాలుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న మా అకాడమీకి ఈ గుర్తింపు దక్కడం గర్వంగా ఉంది. మారుతున్న పోలీసింగ్ అవసరాలకు, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా శిక్షణను నిరంతరం మెరుగుపరుస్తున్నాం. ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణతో పాటు పరిపాలన, పరిశుభ్రత, ఆహార భద్రత, పచ్చదనం, వైద్య సదుపాయాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నాం. ఈ విజయం వెనుక అధికారులు, బోధనా సిబ్బంది, ఉద్యోగుల సమష్టి కృషి ఉంది" అని అన్నారు.

వినూత్నంగా 'క్వాలిటీ హారం'!

నాణ్యతా దినోత్సవ వేడుకల్లో భాగంగా అకాడమీ వాహనాలు, బుల్లెట్ మోటార్ సైకిళ్లతో వినూత్నంగా 'క్వాలిటీ హారం' నిర్వహించారు. నాణ్యత ఒక్క విభాగానికే పరిమితం కాకుండా ప్రతి ఉద్యోగి పనితీరులో ప్రతిబింబించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో ఇండోర్ ఫ్యాకల్టీ DSP ఆదూరి శ్రీనివాసరావు, డాక్టర్ రమాదేవి, RIలు మహేష్, శ్రీనివాస్, మీ వింగ్ శ్రీరాజు తదితరులు పాల్గొన్నారు. నాణ్యత, క్రమశిక్షణ, పరిశుభ్రత, సమర్థవంతమైన శిక్షణతో ముందుకు సాగుతున్న RBVRR అకాడమీకి 'QUALITY MARK' మరో మైలురాయిగా నిలిచింది.

భూభారతిలో రూ.87 కోట్ల మాయం!

అసలు లెక్కలు చూస్తే గుండె ఆగిపోతుంది!

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 31,314 స్లాట్లు క్యాన్సిల్ అయ్యాయి. వీరందరికీ కలిపి ప్రభుత్వం సుమారు లిరూ.100.57 కోట్లులి రీఫండ్ చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు చెల్లించింది ఎంతో తెలుసా? కేవలం లిరూ.12.97 కోట్లులి మాత్రమే. అంటే కేవలం 4,574 మందికి మాత్రమే డబ్బులు తిరిగి వచ్చాయి.

అంటే క్యాన్సిల్ చేసుకున్న వారిలో 85 శాతం మందికి పైగా.. అంటే లి26,740 మందిలి బాధితులు ఇంకా తమ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. వారి డబ్బు లిరూ.87.60 కోట్లులి ఇంకా ప్రభుత్వం దగ్గరే ఉండిపోయింది. ఇది చిన్న మొత్తం కాదు. ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్ము.

స్లాట్ బుక్ చేసేటప్పుడు నిమిషం.. రీఫండ్ అంటే నెలలు!

భూమి కొనాలన్నా, అమ్మాలన్నా, రిజిస్ట్రేషన్ చేయాలన్నా ముందు భూభారతి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుక్ చేసేటప్పుడు ఆన్‌లైన్‌లో నిమిషంలో డబ్బులు తీసుకుంటారు. కానీ అదే స్లాట్ ఏదైనా కారణంతో క్యాన్సిల్ చేసుకోవాల్సి వస్తే.. అక్కడే అసలు కథ మొదలవుతుంది.

కొందరికి డాక్యుమెంట్లు సరిలేక, కొందరికి భూమిపై వివాదం ఉండటంతో, కొందరికి సర్వర్ సమస్యతో, మరికొందరికి తేదీ కుదరక స్లాట్ క్యాన్సిల్ చేసుకోవాల్సి వచ్చింది. స్లాట్ క్యాన్సిల్ చేసి నెలలు అవుతున్నా.. రీఫండ్ మాత్రం అకౌంట్‌లో పడటం లేదు.

'స్లాట్ బుక్ చేసినప్పుడు డబ్బులు ఎలా తీసుకున్నారో, అలాగే రీఫండ్ కూడా ఇవ్వాలి కదా? మా డబ్బులు మాకు ఇవ్వడానికి ఇంత జాప్యం ఎందుకు? ఆఫీసుకు వెళ్తే రేపు రమ్మంటారు, ఎల్లుండి రమ్మంటారు. ఫోన్ చేస్తే ఎవరూ ఎత్తరు. మా కష్టార్జితం ఎగ్గొట్టడానికే భూభారతి తెచ్చారా?" అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భూభారతి పోర్టల్‌లోనే లోపమా? లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా?

భూభారతి వచ్చినప్పటి నుంచి సమస్యలే సమస్యలు. సర్వర్ డౌన్ అవ్వడం, స్లాట్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాకపోవడం, ఆధార్ లింక్ కాకపోవడం.. ఇలా రోజూ ఏదో ఒక సమస్య. ఇప్పుడు రీఫండ్ సమస్య మరో పెద్ద తలనొప్పిగా మారింది.

స్లాట్ క్యాన్సిల్ చేసినా రీఫండ్ ప్రాసెస్ ఆటోమేటిక్‌గా జరగడం లేదు. మాన్యువల్‌గా అధికారులు అప్రూవ్ చేయాల్సి వస్తోంది. నిధులు విడుదల కావడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ పట్టింపులేకపోవడంతోనే ఈ జాప్యం జరుగుతోందని అధికార వర్గాల్లోనే చర్చ జరుగుతోంది.

ప్రతిపక్షాల విమర్శలు.. ప్రజల డిమాండ్!

భూభారతి పేరుతో ప్రభుత్వం ప్రజల డబ్బును వాడుకుంటోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రజల సొమ్మును నెలల తరబడి తమ దగ్గరే ఉంచుకుని, వడ్డీతో సహా వాడుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. భూభారతి కాదు.. ఇది భూహారతి అని, ప్రజలను దోచుకునే కొత్త మార్గమని మండిపడుతున్నారు.

ప్రజలు కోరుతున్నది ఒక్కటే.. తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వండి. రీఫండ్ ప్రక్రియను సులభం చేయండి. స్లాట్ క్యాన్సిల్ అయిన 7 రోజుల్లోనే డబ్బులు నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో పడేలా వ్యవస్థను మార్చండి. రీఫండ్ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో చూసుకునేలా చేయండి.

ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న రూ.87.60 కోట్లను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే బాధితులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతారని హెచ్చరిస్తున్నారు.

మొత్తం మీద భూభారతి రీఫండ్ వ్యవహారం ఇప్పుడు తెలంగాణలో పెద్ద వివాదంగా మారింది. ప్రభుత్వం ఈ సమస్యను ఎంత త్వరగా పరిష్కరిస్తుందో చూడాలి.

గ్రీన్ ఎస్ఎమ్ అంటేనే డేంజర్..

జియో కథ మర్చిపోయారా? ఫ్రీ అని వచ్చి.. ఇప్పుడు లూటీ చేస్తోంది!

2016లో జియో అనే కంపెనీ ఫ్రీ డేటా, ఫ్రీ కాల్స్ అనే ఆఫర్‌తో రాగానే దేశంలో టెలికాం రంగం మొత్తం తలకిందులైందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. ఫ్రీ అనే మాట వినగానే కోట్లాది మంది ప్రజలు జియో వైపు పరుగులు పెట్టారని, ఆ దెబ్బకు ఎయిర్‌సెల్, టాటా డొకోమో, రిలయన్స్ టెలికమ్యూనికేషన్స్ వంటి పెద్ద పెద్ద కంపెనీలే కనుమరుగైపోయాయని చెప్పారు. వొడాఫోన్, ఐడియా వంటి కంపెనీలు బతకలేక ఒకటైపోయి వొడాఫోన్ ఐడియాగా మారిపోయాయని అన్నారు. అప్పుడు ఫ్రీ అని చెప్పి కోట్ల మంది కస్టమర్లను తన ఖాతాలో వేసుకున్న జియో, ఆ తర్వాత మెల్లమెల్లగా రేట్లు పెంచడం మొదలెట్టిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఒకప్పుడు ఫ్రీగా వచ్చిన డేటా, కాల్స్ కోసం ఇప్పుడు నెలకు రూ.300, రూ.400, రూ.500 పెట్టి రీఛార్జ్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఇతర కంపెనీలు లేకపోవడంతో ప్రజలకు వేరే దారి లేకుండా పోయిందని, జియో చెప్పిన రేట్లే కట్టాల్సి వస్తోందని అన్నారు. "ఫ్రీ అంటే ఫ్రీ కాదు, అది పెద్ద ట్రాప్" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

గ్రీన్ SM కూడా అదే ట్రాప్ వేస్తోంది!

ఇప్పుడు గ్రీన్ SM అనే కంపెనీ కూడా అచ్చం అదే పద్ధతిలో ముందుకు వెళ్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆటో డ్రైవర్లను, క్యాబ్ డ్రైవర్లను వాళ్ల పనులు బంద్ చేసి తమతో కలవాలని సిగ్నల్స్ ఇస్తోందని చెప్పారు.

మొదట వారానికి రూ.8000 ఇస్తామని ఎర వేస్తారని, ఆ తర్వాత మెల్లమెల్లగా దాన్ని రూ.1000కి తగ్గించేస్తారని ఆయన స్పష్టం చేశారు. ముందు డబ్బు ఎర చూపించి డ్రైవర్లను తమ వైపు లాక్కుంటారని, ఆ తర్వాత డ్రైవర్లకు వేరే దారి లేకుండా చేసి, వారు చెప్పిన దానికే పని చేయాల్సిన పరిస్థితి తెస్తారని ఆరోపించారు.

ఒకసారి డ్రైవర్లందరూ తమ సొంత ఆటోలు, సొంత క్యాబ్‌లు వదిలేసి గ్రీన్ SMలో చేరిపోతే, ఆ తర్వాత కంపెనీదే రాజ్యం అవుతుందని అన్నారు. "అప్పుడు కంపెనీ చెప్పిందే వేదం. డ్రైవర్లు అడిగేది ఎవరూ వినరు. జియో స్టోరీనే ఇక్కడ రిపీట్ అవుతోంది" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

సొంత ఆటో వదిలి.. కంపెనీకి బానిసలు అవుతారా?

ఒకప్పుడు సొంత ఆటో నడుపుకుంటూ స్వతంత్రంగా బతికిన డ్రైవర్లు, ఇప్పుడు కంపెనీకి బానిసలుగా మారిపోతారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ చెప్పిన టైమ్‌కు పని చేయాలి, కంపెనీ చెప్పిన రేటుకే తిరగాలి, కంపెనీ కట్ చేసుకున్న తర్వాత మిగిలిందే డ్రైవర్‌కు వస్తుందని అన్నారు. ఇది డ్రైవర్ల స్వేచ్ఛను హరించడమేనని అన్నారు.

వేలాది మంది డ్రైవర్లు రోజూ కష్టపడి సంపాదించుకుంటున్నారని, వారి జీవనోపాధిని ఒక కంపెనీ చేతిలో పెట్టడం ఎంత వరకు సరైనదని ప్రశ్నించారు. ఒక కంపెనీ తన అడ్వర్టైజింగ్ కోసం, తన వ్యాపారం కోసం ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల పొట్ట కొట్టాలని చూస్తోందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి!

ఇదంతా చూసి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి పర్మిషన్ ఎలా ఇచ్చారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. తెలంగాణలో లక్షలాది మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

ప్రభుత్వం డ్రైవర్ల పక్షాన నిలబడాల్సిందే తప్ప, పెద్ద కంపెనీల పక్షాన నిలబడకూడదని అన్నారు. గ్రీన్ ఎస్ఎమ్ వంటి కంపెనీలకు పర్మిషన్ ఇచ్చే ముందు డ్రైవర్ల సంఘాలతో, నిపుణులతో చర్చించాల్సిందని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస ఆదాయానికి గ్యారెంటీ ఇవ్వకుండా ఏ కంపెనీకి కూడా అనుమతి ఇవ్వకూడదని అన్నారు.

డ్రైవర్లకు ప్రవీణ్ కుమార్ స్పెషల్ సూచన!

ఆటో, క్యాబ్ డ్రైవర్లు తొందరపడి తమ వృత్తిని వదిలి గ్రీన్ ఎస్ఎమ్‌లో చేరవద్దని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. మొదట వచ్చే రూ.8000 చూసి మోసపోవద్దని, భవిష్యత్తులో అది రూ.1000కి పడిపోతుందని హెచ్చరించారు. జియో వచ్చినప్పుడు ప్రజలు ఎలా మోసపోయారో గుర్తుంచుకోవాలని చెప్పారు.

డ్రైవర్లు అందరూ కలిసికట్టుగా ఉండాలని, తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

గోపాలమిత్రాలకు మంత్రుల భారీ భరోసా!

మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో బుధవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి వాకిటి శ్రీహరి గోపాలమిత్రాలతో నేరుగా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన గోపాలమిత్రాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

గంటల తరబడి గోడు విన్న మంత్రులు!

సమావేశం మొదలవగానే గోపాలమిత్రాలు ఒక్కొక్కరుగా తమ సమస్యలను మంత్రుల ముందు ఉంచారు. తమకు సరైన వేతనం అందడం లేదని, నెలల తరబడి జీతం పెండింగ్‌లో ఉంటోందని, ఉద్యోగ భద్రత లేదని, ఎప్పుడు తీసేస్తారో తెలియని భయంతో పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో పశువులకు వ్యాక్సినేషన్ వేయడం, కృత్రిమ గర్భధారణ, పశువుల ఆరోగ్య పరీక్షలు, రైతులకు అవగాహన కల్పించడం వంటి ఎన్నో పనులు చేస్తున్నామని, అయినా తమకు తగిన గుర్తింపు లేదని వాపోయారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, సరైన సౌకర్యాలు, కిట్లు, మందులు అందడం లేదని చెప్పారు. కొన్ని చోట్ల తమను తక్కువ చేసి చూస్తున్నారని, అధికారుల నుంచి సహకారం అందడం లేదని కూడా మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.

మంత్రులు ఇద్దరూ చాలా ఓపికగా, సావధానంగా గోపాలమిత్రాల మాటలు విన్నారు. ఒక్కో సమస్యను అడిగి తెలుసుకున్నారు. నోట్స్ రాసుకున్నారు. మధ్యలోనే అడ్డుపడకుండా అందరికీ మాట్లాడే అవకాశం ఇచ్చారు. మంత్రులు ఇంత ఓపికగా వినడం చూసి గోపాలమిత్రాలు సంతోషం వ్యక్తం చేశారు.

"మీరు గ్రామీణ పశు సంపదకు వెన్నెముక!"

గోపాలమిత్రాల సమస్యలను విన్న తర్వాత మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. "గోపాలమిత్రాలు లేకపోతే గ్రామాల్లో పశు సంరక్షణే లేదు. మీరు గ్రామీణ పశు సంపదకు వెన్నెముక లాంటివారు. రైతు బతుకు మీ మీద ఆధారపడి ఉంది. పశువు ఆరోగ్యంగా ఉంటేనే రైతు కుటుంబం బాగుంటుంది. అలాంటి గొప్ప సేవ చేస్తున్న మిమ్మల్ని ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు" అని భరోసా ఇచ్చారు.

గోపాలమిత్రాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేతనాలు, ఉద్యోగ భద్రత, సౌకర్యాల అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వంపై నమ్మకంతో వెనుదిరిగిన గోపాలమిత్రాలు!

మంత్రుల హామీతో సమావేశం ముగిసిన తర్వాత గోపాలమిత్రాలు సంతోషంతో వెనుదిరిగారు. ఇన్ని రోజులు తమ గోడు ఎవరూ వినలేదని, ఇప్పుడు మంత్రులు నేరుగా విని హామీ ఇవ్వడంతో తమ సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశం తమకు ఎంతో భరోసా ఇచ్చిందని, ప్రభుత్వం తమ పక్షాన ఉందనే నమ్మకం కలిగిందని అన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, త్వరలోనే మంచి నిర్ణయం వస్తుందని ఎదురుచూస్తున్నామని చెప్పారు.

మొత్తం మీద గోపాలమిత్రాల సమావేశం విజయవంతంగా ముగిసింది. ఇక మంత్రులు ఇచ్చిన హామీలు ఎంత త్వరగా అమలు అవుతాయో చూడాలి.

సొంత ప్రభుత్వంలోనే మంత్రులకు అవమానం!

ఆహ్వాన పత్రికలో ఏం జరిగింది?

భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్ కోసం రూపొందించిన ఆహ్వాన పత్రికలో పాల్గొనే వారందరినీ మంత్రులుగా గుర్తించి పేర్ల ముందు మంత్రి అని వేశారు. కానీ వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లను మాత్రమే కేవలం ఎమ్మెల్యేలుగా పేర్కొనడం గమనార్హం. ఇది చూసిన వారందరూ ఆశ్చర్యపోయారు.

ఒకే కార్యక్రమానికి వచ్చే మంత్రుల్లో కొందరిని మంత్రులుగా, మరికొందరిని ఎమ్మెల్యేలుగా చూపించడం ఏంటని అందరూ ప్రశ్నిస్తున్నారు. ఇది పొరపాటున జరిగిందా? లేక కావాలనే చేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇద్దరు మంత్రుల్లో తీవ్ర అసహనం!

ఈ అంశాలపై సదరు మంత్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. తాము మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి, శాఖలు నిర్వహిస్తుంటే, సొంత ప్రభుత్వ కార్యక్రమంలోనే తమను ఎమ్మెల్యేలుగా చూపించడం అవమానించడమేనని వారు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

"మేము మంత్రులమా కాదా? మమ్మల్ని మంత్రులుగా గుర్తించరా? మా శాఖలకు మేము మంత్రులం కాదా?" అని వారు సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు చెబుతున్నారు.

ఇది పొరపాటా? కావాలనే చేశారా?

ఆహ్వాన పత్రికను తయారు చేసిన అధికారులు దీనిని సాధారణ పొరపాటుగా చెబుతున్నా, మంత్రుల అనుచరులు మాత్రం దీనిని అంత తేలికగా తీసుకోవడం లేదు. వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లు ఇటీవల మంత్రివర్గ విస్తరణలో మంత్రులు అయిన సంగతి తెలిసిందే. వారిని ఇంకా కొందరు సీనియర్ నేతలు, అధికారులు మంత్రులుగా పూర్తిగా గుర్తించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇదే విషయం ఆహ్వాన పత్రికలో కూడా ప్రతిబింబించిందని, వారి పట్ల చిన్నచూపు ఇంకా పోలేదని వారి అనుచరులు అంటున్నారు. "అందరినీ మంత్రులు అని రాసి, వీరిద్దరిని మాత్రమే ఎమ్మెల్యేలు అని రాయడం పొరపాటు ఎలా అవుతుంది? ఇది కావాలనే చేసిన అవమానం" అని వారు మండిపడుతున్నారు.

కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలకు సంకేతమా?

ఈ ఘటనతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మళ్లీ బయటపడ్డాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. సీనియర్ మంత్రులకు, జూనియర్ మంత్రులకు మధ్య ఇంకా అంతరం ఉందని, కొత్త మంత్రులను కొందరు అంగీకరించడం లేదని చెబుతున్నారు.

భారత్ సమ్మిట్ వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఇలా జరగడం పార్టీకి, ప్రభుత్వానికి కూడా ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని పట్టుకుని విమర్శలు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నారు.

అధికారులపై చర్యలు తీసుకుంటారా?

ఈ పొరపాటుకు బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? లేక ఇది పొరపాటుగా వదిలేస్తారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రులను అవమానించినట్టుగా భావిస్తున్న ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో అందరూ చూస్తున్నారు.

వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లకు న్యాయం చేస్తూ, ఆహ్వాన పత్రికను సరిదిద్ది మళ్లీ విడుదల చేస్తారా? లేక ఇదే విధంగా కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి.

తెలంగాణ పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళన!

పరిపాలన (స్పెషల్ బి) శాఖ జీ.ఓ.ఆర్.టి.నం.1654 ద్వారా 2026 నవంబర్ 12న ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నుంచి ఏసీబీ డీజీ, ప్రిజన్స్ డీజీ, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వరకు అన్ని కీలక పోస్టులు మారిపోయాయి. ఈ బదిలీలు ఇప్పుడు పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

హైదరాబాద్‌కు కొత్త బాస్.. మహేష్ భగవత్!

ఈ బదిలీల్లో అందరి దృష్టి పడింది హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మార్పుపైనే. డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఉన్న శ్రీ మహేష్ మురళీధర్ భగవత్ (1995 బ్యాచ్)ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్య, నేర నియంత్రణ, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి అత్యంత కీలక బాధ్యతలు ఇక ఆయన చేతిలోకి వెళ్లాయి. భగవత్ గతంలో కూడా పలు కీలక పదవుల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్ సీపీగా ఉన్న శ్రీ వి.సి. సజ్జనార్ (1996 బ్యాచ్)ను డీజీ, ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ & సివిల్ డిఫెన్స్‌గా బదిలీ చేశారు. ఆయనకు డీజీ (ఎస్పీఎఫ్) అదనపు బాధ్యత కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో సజ్జనార్ చేసిన సేవలకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలకు ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడు ఆయన ఫైర్, విపత్తు నిర్వహణ శాఖ బాధ్యతలు చూసుకోనున్నారు.

ఏసీబీకి చారు సిన్హా.. అవినీతిపరులకు చుక్కలు!

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా శ్రీమతి చారు సిన్హా (1996 బ్యాచ్)ను నియమించారు. ఆమెకు డీజీపీ (సీఐడీ) అదనపు బాధ్యత కూడా ఇచ్చారు. అవినీతిపై ఉక్కుపాదం మోపే బాధ్యత ఇక ఆమెదే. ఏసీబీ డైరెక్టర్‌గా శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి (2004 బ్యాచ్)ను నియమించారు. అవినీతి అధికారులపై దాడులు, అక్రమాస్తుల కేసుల్లో ఏసీబీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని భావిస్తున్నారు.

మహిళా భద్రతకు సౌమ్య మిశ్రా.. ప్రిజన్స్‌కు స్వాతి లక్రా!

డీజీ, ప్రిజన్స్ & కరెక్షనల్ సర్వీసెస్‌గా శ్రీమతి స్వాతి లక్రా (1995 బ్యాచ్)ను నియమించారు. ఆమెకు డీజీపీ (హోంగార్డ్స్) అదనపు బాధ్యత కూడా ఇచ్చారు.

ఇప్పటి వరకు ప్రిజన్స్ డీజీగా ఉన్న డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్)ను డీజీపీ, మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగానికి బదిలీ చేశారు. ఆమెకు డీజీపీ (ఆర్గనైజేషన్), డీజీపీ (లీగల్) అదనపు బాధ్యతలు కూడా ఇచ్చారు. మహిళా భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ఈ నియామకం ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేసే బాధ్యత ఆమెపై ఉంది.

ఆర్టీసీకి కొత్త ఎండీ.. డా. అనిల్ కుమార్!

టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా డా. అనిల్ కుమార్ (1996 బ్యాచ్)ను నియమించారు. ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావడం, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ఆయన ముందున్న సవాళ్లు.

ఇప్పటి వరకు ఆ పదవిలో ఉన్న శ్రీ వై. నాగిరెడ్డి (1997 బ్యాచ్)ను పౌరసరఫరాలు, ఆహార శాఖ కమిషనర్ & ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. రేషన్, పౌరసరఫరాల శాఖలో అక్రమాలను అరికట్టడం ఆయన బాధ్యత.

పూర్తి జాబితా.. ఎవరికి ఏ పోస్టు?

- శ్రీ విక్రమ్ సింగ్ మాన్ (1998): డీజీపీ (ఆపరేషన్స్), గ్రేహౌండ్స్ & ఆక్టోపస్‌గా నియామకం. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీపీ అదనపు బాధ్యత.
- శ్రీ ఎం. స్టీఫెన్ రవీంద్ర (1999): టీజీ-టీఎంఏఆర్ఎస్ డైరెక్టర్‌గా నియామకం.
- శ్రీ అకున్ సభర్వాల్ (2001): ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్)గా నియామకం. ఏడీజీపీ (కోఆర్డినేషన్), ఏడీజీపీ (టెక్నికల్ సర్వీసెస్, టీ-స్పార్క్) అదనపు బాధ్యతలు.
- శ్రీ కార్తికేయ (2006): ఐజీపీ, మల్టీ-జోన్-Iగా నియామకం. ఐసీసీసీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యత.
- శ్రీ కె. రమేష్ నాయుడు (2006): ఐజీపీ, రైల్వేస్‌గా నియామకం.
- శ్రీ డి. జోయెల్ డేవిస్ (2010): జాయింట్ డైరెక్టర్, రోడ్ సేఫ్టీ & జాయింట్ డైరెక్టర్, ట్రాఫిక్, టీజీ-టీఎంఏఆర్ఎస్‌గా నియామకం.
- శ్రీ ఎల్.ఎస్. చౌహాన్ (2009): డీఐజీ (కోఆర్డినేషన్)గా నియామకం.

అలాగే శ్రీ సంజయ్ కుమార్ జైన్ (ఏడీజీపీ, టీజీఎస్పీ), శ్రీమతి జి. చందన దీప్తి, శ్రీ ఆర్. భాస్కరన్, శ్రీ కె. నారాయణ నాయక్ ప్రస్తుత స్థానాల్లోనే కొనసాగుతూ అదనపు బాధ్యతలు పొందారు. ఎస్పీఎస్ అధికారులైన శ్రీమతి శ్రీ బాల దేవి, శ్రీ వి. అరవింద్ బాబులకు కూడా కొత్త పోస్టింగ్‌లు ఇచ్చారు. అదనపు బాధ్యతలు తదుపరి ఉత్తర్వుల వరకు కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భారీ బదిలీలతో పోలీస్ శాఖలో కొత్త ఉత్సాహం వచ్చిందని, శాంతిభద్రతలు మరింత పటిష్టం అవుతాయని, అవినీతిపై ఉక్కుపాదం మోపుతారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

సంపాదకీయం

అమెరికా టార్గెట్ గా హానీట్రాప్

చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది. చైనా గూఢచర్య కార్యకలాపాలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న అలిన్ హువాంగ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలపై సంస్థ స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ అమెరికా న్యాయ సంస్థ వాచెల్, లిప్టన్, రోసెన్ అండ్ కట్జ్‌ను నియమించింది. మరోవైపు ఉద్యోగులతో జరిగిన అంతర్గత సమావేశంలో తన వ్యక్తిగత తప్పిదాన్ని అంగీకరించి, కుటుంబానికి కలిగించిన బాధకు హువాంగ్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.గతంలో ఓపెన్‌ఏఐ, సేల్స్‌ఫోర్స్ వంటి దిగ్గజాల తరఫున వాదించిన ఈ న్యాయసంస్థ, హువాంగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు జరపనుంది. ఆర్థిక మోసాలు, క్రిమినల్ కేసులను వాదించడంలో అపార అనుభవం ఉన్న న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ మాజీ అటార్నీ జూన్ కిమ్ ఈ దర్యాప్తునకు నేతృత్వం వహించనున్నారు. గతంలో ఆయన న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్‌లో తాత్కాలిక ఫెడరల్ అటార్నీగా పనిచేశారు. పెద్ద సంస్థలకు సంబంధించిన క్లిష్టమైన న్యాయపరమైన వ్యవహారాలు, దర్యాప్తుల్లో ఈ న్యాయ సంస్థకు అనుభవం ఉంది. 2021లో అప్పటి న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై జరిగిన విచారణలోనూ కిమ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు హువాంగ్ వ్యవహారంలోనూ స్వతంత్రంగా అన్ని అంశాలను పరిశీలించనున్నారు.ఎన్విడియా స్వతంత్ర డైరెక్టర్లతో కూడిన కమిటీ విచారణను పర్యవేక్షించనుంది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, సంస్థ రహస్యాలు బయటకు వెళ్లినట్లు ప్రస్తుతం తమ వద్ద ఆధారాలు లేవని ఎన్విడియా ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న సమాచారాన్ని బోర్డు సమగ్రంగా పరిశీలిస్తుందని తెలిపింది. ఈ విచారణకు హువాంగ్ పూర్తిగా సహకరిస్తారని వెల్లడించింది. ఇదే అంశంపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా అలిస్ హువాంగ్‌ను విచారించే అవకాశం ఉందా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు.'ది న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం, ఆలిస్ హ్వాంగ్ అనే చైనా వ్యాపారవేత్త.. చైనా తరపున గూఢచర్యానికి పాల్పడుతున్నారని అమెరికా నిఘా అధికారులు అనుమానిస్తున్నారు.ఎన్విడియా సీఈఓ, దాని సహ వ్యవస్థాపకుడైన జెన్సన్ హ్వాంగ్‌తో ఆలిస్‌కు సన్నిహిత సంబంధం ఉందని అధికారులు భావిస్తున్నారు.హ్వాంగ్ తన భార్యకు నమ్మకద్రోహం చేసినట్లు అంగీకరించి, భార్యకు, పిల్లలకు క్షమాపణలు చెప్పారు.ఈ కథనాలపై ఎన్విడియా ఒక స్వతంత్ర దర్యాప్తును ప్రారంభించింది. అయితే, దీనివల్ల అమెరికా జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఆ సంస్థ పేర్కొంది.ఈ విషయంపై ఎఫ్‌బీఐ కూడా దర్యాప్తు చేస్తోందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తెలిపారు. హ్వాంగ్‌తో తాను మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.గూఢచర్యంలో అమెరికాను టార్గెట్‌గా చేసుకున్న చైనా ఇందుకోసం హ్వాంగ్‌ను పావుగా వాడుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి..ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక ప్రకారం గూఢచర్యం చేసే ఉద్దేశ్యంతో చైనా అగ్రశ్రేణి గూఢచార నంస్థ ఆలిన్ హ్వాంగ్‌ను నియమించుకుందని అమెరికా అధికారులు భావించారు. ఆమె ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియదు.ఆలిస్ హ్వాంగ్‌కు జెన్సన్ హ్వాంగ్‌తో ఎలాంటి కుటుంబ సంబంధం లేదు. మార్చి-నవంబర్ 2023 మధ్య ఆమె సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ కంపెనీ మెగాస్పీడ్‌లో ఒక ఉన్నత పదవిని నిర్వహించారు. ఈ సంస్థ చైనాకు ఎన్విడియా చిప్‌ల రవాణాను సులభతరం చేసిందనే అనుమానం ఉండేది. అయితే, ఈ విషయంపై విచారణ జరిపి, ఆ ఆరోపణలు అవాస్తవమని తేలిందని ఎన్విడియా పేర్కొంది.మెగాస్పీడ్‌పై గతంలో వచ్చిన ఆరోపణలపై సింగపూర్ ప్రభుత్వం విచారణ జరుపుతోంది. ఆ ఆరోపణల ప్రకారం, ఉన్నత శ్రేణి ఎన్విడియా చిప్‌లపై అమెరికా విధించిన ఎగుమతి ఆంక్షలను ఆ కంపెనీ తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయంపై వ్యాఖ్య కోసం మెగాస్పీడ్‌ను సంప్రదించింది.గత నెలలో, ప్రస్తుత నాయకత్వం ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిందని, అంతర్గత విచారణ జరిపేందుకు న్యాయ సలహాదారులను నియమించిందని ఆ కంపెనీ 'ది న్యూయార్క్ టైమ్స్'కు తెలిపింది.నిఘా పెట్టినప్పుడు ఆలిస్ హ్వాంగ్‌కు ఒక అమెరికా పౌరుడికి మధ్య సంభాషణలు జరిగినట్లు తేలింది. 'అన్‌మాస్కింగ్' అనే ప్రక్రియ ద్వారా పరిశోధించినప్పుడు ఆ వ్యక్తి జెన్సన్ హ్వాంగ్ అని గుర్తించారు.అయితే, హ్వాంగ్ లే అనే మరో పేరు కూడా ఉన్నా ఆలిస్ హ్వాంగ్ ఎలాంటి సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు పంపారు అన్నది స్పష్టంగా తెలియలేదు..అమెరికా గూఢచార అధికారులు లేవనెత్తిన ఆందోళనల గురించి తమ కంపెనీకి తెలుసా అని అడిగినప్పుడు, తమకు అలాంటి సమాచారం తెలియదని ఎన్విడియా ఖండించింది.

వేసవి విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలి

ఓవర్‌లోడ్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్‌లో నూతన ఎస్ఈ, ఈఆర్వో కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన టీజీ ఎన్పీడీసియల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్12:(విజన్ ఆంధ్ర)కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయం భవన నిర్మాణ పనులను తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను పూర్తి చేసి కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాబోయే వేసవిలో ఎల్‌ఎనినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎండీ సూచించారు. ఓవర్‌లోడ్‌కు గురవుతున్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ముందుగానే గుర్తించి అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్ల కోసం ప్రత్యేక లైన్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అన్‌మ్యాన్డ్ వర్కర్లకు రూ.10 లక్షల గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకున్నందుకు యూనియన్ నాయకులు సిఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరగా, సిఎండీ సానుకూలంగా స్పందించారు.అనంతరం సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితి, తక్కువ వోల్టేజీ సమస్యలు, వినియోగదారుల ఫిర్యాదులు, సిబ్బందికి సంబంధించిన సమస్యలపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ సర్కిల్ ఉత్తమ్ జాడే, ఎస్ఏఓ దేవీదాస్, డి ఈ లు సుధాకర్, నాగరాజు, ఏడిఈలు, ఏ ఈలు, అకౌంట్స్ అధికారులు, యూనియన్ నాయకులు, జా&వీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చేయూత పింఛన్లు పేదవారికి ఆర్థిక భరోసా -జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12:(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న చేయూత పింఛన్లు పేదవారికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కాగజ్ నగర్ మున్సిపాలిటీ, కాగజ్ నగర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ పర్వీన్ సుల్తానా, వైస్ చైర్మన్ కొత్తపల్లి అనిత లతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చేయూత పింఛన్లు మంజూరు కావడం పింఛను మంజూరు కోసం ఎదురుచూస్తున్న పేదవారికి వారమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 871 మంది, కాగజ్ నగర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు 781 మంది కొత్తవారికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చేయూత పింఛన్లు పేదవారికి ఆర్థిక భరోసా అని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో 8 వేల 486 మంది నూతన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అభాగ్యులకు చేయూత పింఛన్లు మంజూరు ద్వారా ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమాజంలో వారి పట్ల గౌరవాన్ని పెంచుతుందని తెలిపారు. దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, వయసు పైబడిన గీత కార్మికులకు గౌరవప్రదమైన సామాజిక భద్రతతో కూడిన జీవితం గడపడానికి పింఛన్లు అవసరమైన ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ పరిచయం: రూ.2.16 లక్షలు కాజేసిన కేటుగాడు

లండన్‌లో వ్యాపారం చేస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మోసం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో): హైదరాబాద్ శ్రీకృష్ణానగర్ ప్రాంతానికి చెందిన షేక్ సూర్జహాన్ అనే యువతికి ఫేస్‌బుక్‌లోని పెళ్లి సంబంధాల ప్రకటన ద్వారా పరిచయమైన కబీర్ అనే వ్యక్తి లండన్‌లో వ్యాపారం చేస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని వాట్సాప్ ద్వారా దగ్గరై నిందితుడు.అయితే, ఇండియాకు వస్తుండగా ఢిల్లీ విమానాశ్రయంలో తన 33 తులాల బంగారం, రూ.2.75 కోట్ల నగదును కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారని యువతికి చెప్పిన కబీర్,కబీర్ మాటలు నమ్మి రెండు విడతలుగా రూ.2.16 లక్షలు చెల్లించిన యువతి,ఫ్లైట్ టికెట్ చూపించాలని అడగగా స్పందన రాకపోవడంతో మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధం

తాళ్లపెల్లి దివాకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12:(విజన్ ఆంధ్ర)ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లిజిజిహెచ్‌లి ముందు శానిటేషన్, పేషేంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది తో కలిసి నిరసన తెలియజేసి, అనంతరం =మీ లిడా,, తిరుమలేష్ లి కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి దివాకర్ గౌడ్‌లి మాట్లాడుతూ గతంలో ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ కార్మికుల వేతనాలు పెంచేవారు. కానీ ఈ సారి 4 సంవత్సరాలు దాటిన వేతనాలు పెంచలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు డ్యూటీలో జాయిన్ అయినవారికి కనీసం 16వేలు చెల్లించాలని జి.ఓ.నెం.6 జారీ చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గత 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల సర్వీసులో ఉన్న ఉద్యోగులు. కావున వారికి న్యాయమైన పద్ధతిలో నెలకు రూ. 26వేలు చెల్లించాలని అలాగే చట్ట ప్రకారం పైన సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరానికి ఒక నెల జీతం బోనస్ గా చెల్లించాలని, కాంట్రాక్టర్లు ఇస్తున్న మొత్తం వేతనంపై ఇయస్ఐ, పిఎఫ్‌లను కట్చేస్తూ కార్మికుల ఖాతాల్లో మాత్రం చాలా తక్కువ సొమ్మును జమచేస్తున్నారు. చట్ట ప్రకారం కార్మికులకు చెల్లించే పూర్తి వేతనంపై పిఎఫ్, ఇయస్ఐలను మినహాయించగా వచ్చిన సొమ్ముకు అంతే సొమ్ము కలిపి కార్మికుల ఖాతాల్లో జమచేయాలి. ఒకవేళ కాంట్రాక్టర్ జమచేయని యడల చట్టం ప్రకారం ముఖ్య యజమాని చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అలాగే లిఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవిలి మాట్లాడుతూ తేది: 09.08.2026న డి.ఎం.ఐ. గారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినప్పుడు ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లిస్తామని అప్పటి డి.ఎం.ఐ. గారు మరియు వైద్య ఆరోగ్య శాఖామాత్యులు గౌరవనీయులు దామోదర రాజనర్సింహ్మ గారు ప్రతికల ద్వారా ప్రకటించారు. కానీ ఒక్క ఉస్మానియా ఆసుపత్రి మినహాయించి ఏ ఆసుపత్రిలో కూడా 1వ తేదీన వేతనాలు చెల్లించడం లేదు. కాబట్టి అన్ని ఆసుపత్రుల్లో ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 12.11.2026 నుండి ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు జిల్లాలోని అన్ని ఆసుపత్రిల ముందు ధర్నాలు నిర్వహించామని, స్పందించి యడల 28.11.2026 నుండి లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. మా న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆందోళన కార్యక్రమాలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నీల, మాలతి, పద్మ, ప్రమీల, తిరుపతి ఆసుపత్రి శానిటేషన్, పేషేంట్ కేర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

16న పిల్లల ప్రజావాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12(విజన్ ఆంధ్ర) బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని నవంబరు 16 (సోమవారం రోజు) న హనుమకొండ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజా వాణి నిర్వహించనున్నట్టు కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించి, వారి సమస్యలపై ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సహకారంతో సోమవారం రోజున కలెక్టరేట్ లో సాధారణ ప్రజావాణి ప్రాంగణంలోనే పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు, తద్వారా తమ విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలకు సంబంధించి నేరుగా తెలియజేసి వినతిపత్రాలు సమర్పించాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు.

రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా రెవిన్యూ అధికారి శారదా దేవి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 12,(విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాలను తగ్గించి, రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శారదాదేవి పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ సహకారంతో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శారదాదేవి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీమతి అఫ్రీన్ సిద్ధిఖీ, జిల్లా రవాణా అధికారి శ్రీ కె. వాసుదేవరావు, రోడ్లు మరియు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. రణేష్, రోడ్ సేఫ్టీ కన్సల్టెంట్ శ్రీ ధన్‌రాజ్ గౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి సాయి శ్రుతి, శ్రీమతి బి. స్వాతి, శ్రీ ఎం. రాఘవులు తదితరులు హాజరయ్యారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాల గుర్తింపు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, రహదారుల మౌలిక సదుపాయాల మెరుగుదల, రోడ్డు భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించే అత్యవసర స్పందన వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శాస్త్రీయంగా విశ్లేషించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని కార్యక్రమంలో వివరించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రమాదాల తీవ్రతను తగ్గించే చర్యలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు నొక్కిచెప్పారు.రంగారెడ్డి జిల్లాను జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్‌గా తీర్చిదిద్దడం ద్వారా విలువైన మానవ ప్రాణాలను కాపాడటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు అన్ని సంబంధిత శాఖలు సమష్టి బాధ్యతతో పనిచేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-వచ్చే దీపావళి నాటికి హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణాలు పూర్తి

- రాజేంద్రనగర్‌లో పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

- గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో దీపావళి వెలుగులు

- కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారుల హాజరు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 12,, (విజన్ ఆంధ్ర) : పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా, కేటాయింపుల కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎకరా రూ.250 కోట్ల నుంచి రూ.270 కోట్ల వరకు విలువ చేసే అత్యంత ఖరీదైన భూముల్లో సైతం పేదల కోసం ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా పంపకుండా, వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లు నిర్మించి అందించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.ఇందులో భాగంగా హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 23 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే దీపావళి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, కుల, మత వివక్షకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మొదటి విడతలో ఇళ్లను కేటాయించామని, మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాబోయే రెండు, మూడు, నాలుగు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా మహిళలకు రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.50 లక్షల మందికి కొత్త ఆసరా పెన్షన్లు అందిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన గృహాలను నిర్మించి అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా నగరానికి దూరంగా కాకుండా, విలువైన భూముల్లోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇళ్లు అందిస్తామని, మొదటి విడతలో ఇల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మహేశ్వరం శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, తహశీల్దార్లు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాతం,పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సాంప్వి (కే) గ్రామంలో నిమ్మల బాపురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12)విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం సాంగ్వి (కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల బాపురెడ్డి ఇటీవల అనారోగ్యంతో పరమాపాదించారు . ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నరేష్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజీద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅల్లూరి సంజీవ రెడ్డి,లి,గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, ఈరోజు వారి స్వగ్రామమైన సాంగ్వి (కే) గ్రామాన్ని సందర్శించి, నిమ్మల బాపురెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నాయకులు నిమ్మల బాపురెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారుఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూనిమ్మల బాపురెడ్డి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ఎంతోకాలంగా అంకితభావంతో పనిచేశారని, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, నాయకులు మరియు కార్యకర్తలతో ఆయనకున్న అనుబంధం చిరస్మరణీయమని అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12(విజన్ ఆంధ్ర)భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి రీసర్వే పురోగతిని సమీక్షించారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతగా ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.రీసర్వే సమయంలో రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. అసైన్డ్ భూముల పట్టాలు, భూముల విస్తీర్ణం, ప్రభుత్వ భూములు, గతంలో సేకరించిన భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.రాబోయే ఏడాదిన్నరలో మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీసర్వేలో అక్రమాలు, అవకతవకలకు పాల్పడే అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో మృతి చెందిన షేక్ షమా కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

షమా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన ఏం ఐ ఎం టౌన్ ప్రెసిడెంట్ నజీర్ హైమద్ గారి సోదరుడు షేక్ షమా ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న లిడా. నరేష్ జాదవ్ వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. షేక్ షమా గారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజిద్ ఖానలి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅల్లూరి సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లిబోరంచు శ్రీకాంత్ రెడ్డిలి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ లిగండ్రత్ సుజాత, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ లికిజార్ పాషలి, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లితొడసం దౌలత్ రావు, టౌన్ జనరల్ సెక్రటరీ లిమహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిజావిద్లి, మోసిన్ పటేల్, సుదర్శన్, కలీం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డేపల్లి పీఏసీఎస్ నూతన చైర్మన్ గా ఎనుముల నాగరాజు, వైస్ చైర్మన్ గా బి.రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం

రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం ఎఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్



వడ్డేపల్లి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలోని వడ్డేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా ఎనుముల నాగరాజు, వైస్ చైర్మన్‌గా బి.రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎన్.ఏ.నంవత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూముందుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలంపూర్ నియోజకవర్గ ప్రజలు నా పేరు పక్కన అలంపూర్ మాజీ శాసనసభ్యులు అనే పేరును శాశ్వతంగా నిలిపినందు వలన వారికి నా జీవితకాలం రుణపడి ఉంటానని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఈ అల్లంపూర్ బాగు కొరకే నా తాపత్రయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారాలతో ఈ అలంపూర్ ను అభివృద్ధి పథంలో నడపడం కొరకు సాయశక్తుల కృషి చేస్తానని, సహకార సంఘాలు రైతులకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని నూతన చైర్మన్ ఎనుముల నాగరాజు, వైస్ చైర్మన్ బి.రామకృష్ణారెడ్డి లకు సూచించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమం, అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అణివేశ్వర్ రెడ్డి గారు, శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీను, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామ రెడ్డి, వడ్డేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న రెడ్డి, వాల్మీకి కమిటీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకపురం రాముడు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆదిలాబాద్ లోఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ఘనంగా భాయ్ దూజ్ దీపావళి వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12(విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ కేంద్రంలో భాయ్ దూజ్ దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ దీపాలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దీపావళి పండుగ ప్రత్యేకమైన గుర్తింపు అని, భాయ్ దూజ్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆప్యాయత, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ప్రేమ, శాంతి, సంతోషం, సౌభాగ్యం నిండాలని ఆకాంక్షించారు.ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ సంస్థ సమాజంలో ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత, సోదరభావం పెంపొందించేందుకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల ఆలోచనలు, మానవీయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్‌కు చెందిన విజయలక్ష్మి అక్కయ్య, రేవతి అక్కయ్య, దేవదాస్ దేశ్‌పాండే, బ్రహ్మకుమారీస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ నిర్వహణలో ఆదిలాబాద్‌లోని విద్యానగర్‌లో నూతన ఆధార్ సేవా కేంద్రం(ఏఎస్కే)ను గురువారం అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు చేతుల మీదుగా ప్రారంభించినట్లు బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఆధార్ నమోదు, వ్యక్తిగత వివరాలు, బయోమెట్రిక్ అప్‌డేట్లతో పాటు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నాలుగు కిట్లతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రోజుకు 200 నుంచి 250 మందికి సేవలు అందించనున్నట్లు తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12:(విజన్ ఆంధ్ర)జిల్లాలో అర్హులైన ప్రతి పేదవారికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆసిఫాబాద్ మండలంలో అన్ని గ్రామపంచాయతీలలోని లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి.అహ్మద్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. చేయు తపించనుల కొరకు 9 వేల 466 దరఖాస్తులు రాగా 8 వేల 540 మంది దరఖాస్తుదారులు అర్హులుగా ఉన్నారని, మిగతా దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చేయూత పించను పథకం అనేది సమాజంలోని అత్యంత బలహీనవర్గాలను రక్షించేందుకు ఉద్దేశించబడిందని, ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ దరఖాస్తులు పింఛన్ల మంజూరు కొరకు వచ్చేవని, వాటి సంఖ్య తగ్గుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ చేయూత పింఛన్ల మంజూరీ ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు వారికి ఎంతో ఆసరా ఉంటుందని, సామాజిక భద్రతతో కూడిన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన రోజువారి కనీస అవసరాలకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఎవరి మీద ఆధారపడకుండా పించను ద్వారా బ్రతికేందుకు దోహదపడుతుందని, చేయూత పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, డి పి ఎం రామకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బియ్యం అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

-షాపుల ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలి -వెంకటాపురం తహశీల్దార్ ఎంవేణు గోపాల్



వెంకటాపురం నూగూరు, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బియ్యం రిటైల్ అమ్మకపు ధరలు దిగువ తెలిపినవిధంగా అమ్మకాలు చేపట్టాలని సూచించారు.1. బిపిటి/ బియ్యం ధర: 66/ -రూపాయలు 2 ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోన బియ్యం ధర: 74/- రూపాయలు
3.జెఎస్ఆర్(జై శ్రీరామ్) బియ్యం ధర: 79/- రూపాయలు ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా, వెంకటాపురం మండలలోని నిత్యావసర దుకాణాలలో పైన తెల్పిన ధరలకు అమ్మకాలు జరపాలని ఆదేశాలు జారీ చేసినారు. వెంకటాపురం మండలంలోని అన్ని నిత్యావసర దుకాణాలో ప్రభుత్వం సూచించిన ధరలకు మాత్రమే అమ్మకాలు చేయాలని నిత్యావసర దుకాణా యజమానులు పాటించాలి అని,అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, షాపుల ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలి అని వెంకటాపురం తహశీల్దార్ ఎం వేణు గోపాల్ రెవెన్యూ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ టి.నేతాజీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విష్ణు వర్ధన్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల భూలీ బహిరంగ సభకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి12 నవంబర్ విజన్ ఆంధ్ర సిద్దిపేట జిల్లాకుఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సభ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కే హైమావతి. సిద్దిపేట జిల్లా కేంద్రం నాగదేవత గుడ్ నుండి సిరిసిల్ల వెళ్ళే బైపాస్ రోడ్ వెంబడి దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ నిర్వహణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూబారి బహిరంగ సభ ప్రాంగణం వేదిక, వివిఐపి లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా కోసం ఏర్పాటు చేయవలసిన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీఐపీలు, అధికారుల వాహనాల పార్కింగ్, బందోబస్తు నిర్వహణ ప్రక్రియ ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక గ్యాలరీల భారీ కేడింగ్, విద్యుత్ సౌకర్యానికి ఇబ్బంది కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, తహసిల్దార్ కిరణ్, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ, ఆర్అండ్ బి, విద్యుత్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో అప్రమత్తంగా ఉండండి

వాహనాలను నెమ్మదిగా నడపండి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోండి .జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత వరకు రాత్రి వేళల్లో, తెల్లవారుజామున ప్రయాణాలను నివారించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం తప్పనిసరైతే వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు సూచించారు.ఇటీవల పొగమంచు కారణంగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గురువారం విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, మలుపులు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తక్కువ దూరం మాత్రమే కనిపించే పరిస్థితుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని, అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు చేయవద్దని సూచించారు.పొగ మంచు సమయంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపొగమంచు ఉన్న సమయంలో వాహనాలను అతివేగంగా నడపకుండా, నియంత్రిత వేగంతో ప్రయా ణించాలి వాహ నాల హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వినియోగించాలిముందున్న వాహనానికి తగినంత దూరం పాటించాలి. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయడం చేయరాదు.ప్రయాణానికి ముందు వాహనాల బ్రేకులు, హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, టైర్ల పనితీరును తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు. రహదారిపై పూర్తి అప్రమత్తతతో వాహనం నడపాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.పొగమంచు మరీ ఎక్కువగా ఉండి రహదారి కనిపించని పరిస్థితుల్లో సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, పరిస్థితులు అనుకూలించిన తర్వాత ప్రయాణం కొనసాగించాలిప్రజల ప్రాణాల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, వాహనదారులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తమ ప్రయాణాన్ని సురక్షితంగా ముగించుకోవాలని, తమ కుటుంబ సభ్యులకు క్షేమంగా చేరుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

స్మార్ట్ హీటర్లతో ఎకోలింక్ ఉత్పత్తుల విస్తరణ



హైదరాబాద్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ లైటింగ్ సంస్థ సిగ్నిఫై తన ఎకోలింక్ బ్రాండ్‌లో స్మార్ట్ వాటర్ హీటర్లు, వింటర్‌కంఫర్ట్ ఆయిల్ ఫిల్డ్ రేడియేటర్ రూమ్ హీటర్లను ప్రవేశపెట్టినట్లు సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సీఈఓ, ఎండీ సుమిత్ జోషి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కన్స్యూమర్ బిజినెస్ విభాగం అధిపతి సి.అరుణ్ కుమార్ తోకలసి ఆయన మాట్లాడుతూ థర్మోక్వాడ్ స్మార్ట్ వాటర్ హీటర్లను వైజ్ యాప్, అమెజాన్ అలెక్సా, గూగుల్ అసిస్టెంట్, యాపిల్ సిరి ద్వారా నియంత్రించుకోవచ్చని తెలిపారు. వీటిలో అధునాతన భద్రత, తుప్పు నిరోధక సాంకేతికతతో పాటు వింటర్‌కంఫర్ట్ హీటర్లలో సూపర్ టర్బో పీటీసీ సాంకేతికతను అందించినట్లు చెప్పారు. గరిష్ఠంగా పదేళ్ల ట్యాంక్ వారంటీ, రూమ్ హీటర్లకు రెండేళ్ల వారంటీ అందిస్తున్నట్లు తెలిపారు.

36వ వార్డులో అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ పట్టణంలోని 36వ వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్షిస్తూ, అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు వహించాలి అని ఆదేశించారు.ముఖ్యంగా పైప్‌లైన్ పనుల కారణంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యంప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యండప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జ్యోతి రమేష్ నాయక్ గారు.మీ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ముత్యం వెంకన్న, ణవ ఉపేందర్,ూజు కుమార్, అదేవిధంగా, సంబంధిత మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

గ్రామాభివృద్ధికి రూ.౭౦ లక్షల నిధులు..
మూడు కీలక భవనాలకు భూమిపూజచేసిన ఎమ్మెల్యే పాయల శంకర్
రూ.30 లక్షలతో పాఠశాల భవనం..
రూ.20 లక్షలతో పంచాయతీ భవనం,
మరో రూ.20 లక్షలతో సమైక్య భవనం
రూ.4.30 కోట్లతో వాగుపై బ్రిడ్జి నిర్మాణం



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12 (విజన్ ఆంధ్ర)గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. అదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామంలో పలు అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీ భవనం, మహిళా భవనం., ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదులు స్థానిక సర్పంచ్ తో కలిసి బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామంలో గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో పాటు 54 డ్వాక్రా సంఘాలకు సమైక్య భవనం లేకపోవడంతో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా జెడ్పీహెచ్ఎన్ పాఠశాలలోనే కార్యకలాపాలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రూ.30 లక్షలతో పాఠశాల భవనం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, మరో రూ.20 లక్షలతో గ్రామ సమైక్య భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి భూమిపూజ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో గ్రామ రైతులు వాగు దాటి వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను గుర్తించామని, వారి సమస్య పరిష్కారానికి రూ.4.30 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. మరోవైపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు, ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణాలు పూర్తయితే జిల్లా రూపురేఖలు మారిపోతాయని, కనీసం 20 నుంచి 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మంజూరైన రూ.70 లక్షల నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కార్తీక్, మండల ఉపసర్పంచ్‌లు, స్థానిక నాయకులు, మయూర్ చంద్ర, దయాకర్, దత్తు, ఆశ రెడ్డి, సత్యం, వెంకన్న, శ్రీకాంత్, గంట జీవన్, గంగాధర్, ప్రభాకర్ తదితరులు గ్రామ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా మండల రెవెన్యూ కార్యాలయం సాక్షిగా అక్రమ బోర్లు:ట్యాంకర్లకొద్ది నీళ్ల దందా,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో)కాప్రా, చర్లపల్లి చెరువుల భూగర్భం, పరిసరాలలో అక్రమంగా బోర్లు వేసి లక్షల లీటర్లను తోడేస్తూ ప్రతినిత్యం వందల ట్యాంకర్లను కమర్షియల్ గా అమ్మేస్తూ నీళ్లదందా చేస్తున్నారు. 5,6, 7 ఆపైన హెచ్పివిద్యుత్ మోటార్లతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో 5,500 లీటర్ల ట్యాంకర్ ల ను (సంపులో నీళ్లు తోడినట్లు) నింపేస్తున్నారంటే నీళ్ల దోపిడి ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.కాప్రా తహసిల్ కు కూత వేటు దూరం, ఎల్లారెడ్డి గూడ ల నుంచి అక్రమ బోర్ల ద్వారా నీళ్లను ఫిల్లింగ్ చేసిన దాదాపు 100 పైనే ట్యాంకర్లు మండల రెవెన్యూ కార్యాలయం ఎదురునుంచి వెళుతూ కమర్షియల్ గా దందా చేస్తూ హోటళ్ళు, వాణిజ్య సముదాయాలలో పోస్తు సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అక్కడ మండల అధికారులు గానీ జిహెచ్ఎంసి అధికారులు గానీ చర్యలు తీసుకోకపోవడం వెనుక వీలకు ముడుపులు ముడుతున్నాయని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకే అక్కడి అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు.అక్రమ బోర్ల ద్వారా లక్షల లీటర్ల భూగర్భ నీళ్లను తోడేస్తున్న సంఘటనపై చర్య తీసుకోవాలని కాలనీ కమిటీల సమాఖ్య సి సి ఎస్ విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి

పాఠకులు, విద్యార్థులు, యువతకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ,నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారుగురువారం జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట వద్ద నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ గదులు, రీడింగ్ రూమ్, స్టోర్ రూమ్, ఇతర మౌలిక సదుపాయాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠకులకు, విద్యార్థులకు, యువతీ యువకులకు మెరుగైన గ్రంథాలయ సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.1.53 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.90 లక్షల విలువైన పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కొనసాగుతున్నాయని వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ భవనం నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన ప్రణాళిక ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులన్నీ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణంలో వాస్తు, సౌకర్యవంతమైన నిర్మాణ విధానాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు పాఠకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రత్యేకంగా రీడింగ్ రూమ్‌ను విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పాఠకులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునే విధంగా ఆకర్షణీయమైన డిజైన్‌తో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌తో పాటు గ్రంథాలయానికి సంబంధించిన మిగిలిన గదులు, అంతర్గత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భవనానికి అవసరమైన గ్లాస్ ఫ్యాబ్రికేషన్ పనులను ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం నాణ్యతతో చేపట్టాలని, భవనం పై అంతస్తు (మిద్దె)పై చేపట్టాల్సిన పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, గాలి, వెలుతురు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రంథాలయ భవనం పక్కనే నిర్మాణంలో ఉన్న నీటి ట్యాంకు పనులను కూడా పరిశీలించిన కలెక్టర్, వాటిని డిసెంబర్ నెలలోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనం పరిశీలనఅనంతరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయానికి ఎదురుగా సివిల్ లైన్ ప్రాంతంలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనం పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం ప్రస్తుత స్థితి, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి అవసరమైన వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, పబ్లిక్ హెల్త్ ఏఈ జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదరంగంలో సత్తా చాటిన ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి

జిల్లా స్థాయి పోటీల్లో లూనావత్ మహేష్‌కు ప్రథమ బహుమతి
విద్యార్థికి బహుమతి ప్రదానం చేసిన జిల్లా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండు మురళి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్‌లోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీబీఎస్ఈ విద్యార్థి లూనావత్ మహేష్ జిల్లా స్థాయి చదరంగం (చెస్) పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. పదవ తరగతి చదువుతున్న మహేష్ తన ప్రతిభను చాటుకొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లిలిగండు మురళిలిలి గారి చేతుల మీదుగా విద్యార్థి లూనావత్ మహేష్‌కు బహుమతిని అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా గండు మురళి గారు మాట్లాడుతూ, చదరంగం పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం విద్యార్థి ప్రతిభ, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. మహేష్ భవిష్యత్తులో మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని, పదవ తరగతి పరీక్షల్లో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బేలీనలిలి గారు విద్యార్థి సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ రాణించేలా పాఠశాల కృషి చేస్తోందని తెలిపారు. మహేష్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లిలినుధాకర్‌లిలి గారు పాల్గొని విద్యార్థి మహేష్‌ను అభినందించారు.విద్యార్థి సాధించిన ఈ విజయంపై ఫాతిమా ఇంగ్లీష్ మీడియం , ప్రిన్సిపాల్ సిస్టర్ బేలీన, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

-సర్వే సమయంలో హద్దులను పరిశీలించుకోవాలి
-కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-12(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.గురువారం ధర్మారం మండలం శాయంపేట, జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో జరుగుతున్న సోషల్ ఎకనామిక్ సర్వేను తనిఖీ చేసి, వివరాల నమోదు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీ సర్వేకు ముందు గ్రామాల్లో రైతులకు ముందస్తు సమాచారం అందిస్తామని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత వివరాలను గ్రామంలో ప్రకటించి, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన గడువు కల్పిస్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే సమయంలో రైతులు అందుబాటులో లేకపోతే భవిష్యత్తులో జియో కోఆర్డినేట్ల ఆధారంగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.చామనపల్లి ముంపు గ్రామ తరలింపు ప్రక్రియలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ తరలింపు ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు విద్యార్థులకు అల్పాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో ధర్మారం తహసిల్దార్ శ్రీనివాస్, జూలపల్లి తహసీల్దార్ దత్తు ప్రసాద్,సంబంధిత అధికారులు ,పాల్గొన్నారు.

కొలిపుర కాలనీలో చెరువు సుందరీకరణ నేపథ్యంలో ఇళ్ల తొలగింపు నోటీసులు

బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 12 విజన్ ఆంధ్ర ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ (కొలిపుర) కాలనీలో చెరువు సుందరీకరణ పనుల నేపథ్యంలో చెరువు పక్కన నివాసం ఉంటున్న 122 ఇళ్ల యజమానులకు ఇళ్లను ఖాళీ చేసి తొలగించాలంటూ సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు లిడా.నరేష్ జాదవ్‌లి,మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజీద్ ఖాన్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅల్లూరి సంజీవ రెడ్డిలి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ లిగంద్రత్ సుజాత లి,కొలిపుర కాలనీని సందర్శించి, కాలనీలో పర్యటిస్తూ నోటీసులు అందుకున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎన్నో ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న తమకు ఇళ్ల తొలగింపు నోటీసులు రావడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని స్థానికులు తమ ఆవేదనను లిడా. నరేష్ జాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ బాధితుల సమస్యలను, వారి ఇబ్బందులను సావధానంగా విన్నారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, ఇబ్బందులు కలగకుండా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, బాధితులకు అండగా నిలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కిజార్ పాషా గారు,టౌన్ జనరల్ సెక్రటరీ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం

-తక్కువ నీటితో కూరగాయల సాగుకు ప్రాధాన్యమివ్వాలి
-జిల్లా ఉద్యానశాఖాధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-12(విజన్ ఆంధ్ర)వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యానశాఖాధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. గురువారం పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్న కూరగాయల పంటలను ఆయన పరిశీలించారు.గ్రామానికి చెందిన రైతు గౌరవెల్లి రవీందర్ రావు తన 4.5 ఎకరాల ఆయిల్‌పామ్ తోటలో డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్లను వినియోగిస్తూ టమాటా, మిరప పంటలను సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.రానున్న సీజన్‌లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండే అవకాశాలున్నాయని, భూగర్భ జలమట్టాలు తగ్గుతూ బోరు బావుల్లో నీటి లభ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో వరి, పత్తి, చెరకు, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా బెండ, అలసంద, గోరుచిక్కుడు వంటి స్వల్పకాలిక పంటలు సాగు చేయాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న టమాటా, పచ్చిమిర్చి, బీరకాయ, కాకరకాయలను కూడా బిందుసేద్యం, మల్చింగ్ పద్ధతుల్లో సాగు చేసుకోవచ్చన్నారు.డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ పద్ధతుల అమలుకు ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించి మెరుగైన ఆదాయం పొందేలా పంటల మార్పిడికి ప్రాధాన్యమివ్వాలని శ్యామ్ ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రాము మరియు రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు మంజూరు
లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేయూత పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చేయూత పింఛన్ల కోసం జిల్లావ్యాప్తంగా 9,466 దరఖాస్తులు రాగా, వాటిలో 8,540 మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రజావాణిలో పింఛన్ల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని తెలిపారు.ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ పింఛన్లు రోజువారీ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, మున్సిపల్ చైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, పీఏసీఎస్ అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, డీఆర్డీఓ దత్తారావు, డీపీఎం రామకృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి రూ.2.9 లక్ష విరాళం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

గద్వాల నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ధరూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ట కొరకు 2 లక్ష 9 రూపాయల విరాళాలు ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తరపున ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా వాల్మీకి కమిటీ సభ్యులకు నగదు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంగాల నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి నవీన్ రెడ్డి, ,వాల్మీకి కమిటీ సభ్యులు అంజనేయులు, రాము, సవారప్ప, గోవిందు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి చేనేతలకు కొత్త పెన్షన్ల పంపిణీ.!



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో):తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన చేనేత కార్మికులకు పెన్షన్ల పంపిణీని చేపట్టనుంది. ఈ ప్రక్రియ గురువారం (నవంబర్ 12) నుంచి ఈ నెల 18 వరకు కొనసాగనుంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే సెర్ప్ సీఈవో అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. ఈ మేరకు మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేయనున్నారు.

రైతులకు ప్రత్యేక ఉపశమన చర్యలు చేపట్టాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : కరువు ప్రభావిత రైతులకు ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక ఉపశమన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో బ్యాంకుల పనితీరు, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయ రుణాల పంపిణీ, ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు రుణాలు, కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు అందించాల్సిన ప్రత్యేక ఆర్థిక ఉపశమన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ప్రకృతి వైపరీత్యాల ప్రభావిత ప్రాంతాల్లో బ్యాంకులు అందించాల్సిన ఉపశమన చర్యల మార్గదర్శకాలను అమలు చేయాలన్నారు.జిల్లాలో 20 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతాల్లో అర్హులైన రైతుల రుణ ఖాతాలను ఆర్బీఐ నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన రుణ పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపుల గడువు పొడిగింపు అంశాలను పరిశీలించాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. రైతుల ఆర్థిక పరిస్థితిని, పంట నష్టాన్ని, తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసి అర్హులైన వారికి అదనపు ఆర్థిక సహాయం అందించాలని ఆయన తెలిపారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ పెట్టుబడి రుణాలు, పశుపోషణ, ఇతర అనుబంధ రంగాల రుణాలపై కూడా అవసరమైన ఉపశమన చర్యలు చేపట్టాలని సూచించారు.రుణ పునర్వ్యవస్థీకరణపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ : రుణ పునర్వ్యవస్థీకరణపై రైతుల అవగాహన కల్పించాలని బ్యాంకర్లు, అధికారులకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. రుణ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో బీమా పరిహారం, ప్రభుత్వ ఆర్థిక సహాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, అర్హులైన రైతులకు వడ్డీ రాయితీ, సకాలంలో రుణ చెల్లింపుల ప్రోత్సాహక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన రుణ ఖాతాలను గుర్తించి, నిర్ణీత కాలపరిమితిలో ఉపశమన చర్యల అమలుకు బ్యాంకులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కరువు ప్రభావిత రైతులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డేవిడ్ విల్సన్, మెప్మా పిడి రవి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, పరిశ్రమల అధికారి శివ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఏజిఎం శ్రీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏజీఎం ఉదయ్ కిరణ్, కెనరా, యుబిఐ, బ్యాక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ , అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయకర్తలు, జిల్లా స్థాయి అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఈ నెల 28 నుంచి సమ్మెకు దిగుతాం - ఏఐటీయూసీ హెచ్చరిక

కాగజ్‌నగర్ నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులు 10 నుంచి 20 ఏళ్లుగా సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి మూడేళ్లకోసారి వేతనాలు పెంచేవారని, ప్రస్తుతం నాలుగేళ్లు దాటినా వేతనాల పెంపు చేపట్టలేదని విమర్శించారు. కొత్తగా విధుల్లో చేరిన వారికి రూ.16 వేల వేతనం చెల్లించాలని జీవో నంబర్ 6 జారీ చేసినప్పటికీ, సీనియర్ కార్మికులకు న్యాయం జరగాలంటే నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు చట్టప్రకారం పే స్కేల్ అమలు చేయాలని, జాతీయ సెలవులు, ఆర్జిత సెలవులు కల్పించాలని కోరారు. ఏటా ఒక నెల వేతనాన్ని బోనస్‌గా చెల్లించాలని, ప్రతి కార్మికుడికి రెండు జతల యూనిఫాంలు



అందించాలని, ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 9న డీఎంఈ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏ ఒక్క ఆసుపత్రిలోనూ అమలు చేయలేదని ఆరోపించారు. కాంట్రాక్టర్ చెల్లించే మొత్తం వేతనంపై ఈఎస్ఐ, పీఎఫ్ జమ చేయడంతో పాటు, ప్రధాన యజమాని తన వాటాను కూడా చెల్లించాలని స్పష్టం చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 28వ తేదీ నుంచి లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని ఇప్పటికే సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో సేవలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ ధర్నాలో యూనియన్ నాయకులు తిరుమల, మీనాక్షి, ఇమ్రాన్‌తో పాటు పలువురు ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

ఎస్ సి క్యూ యు ఎస్ టి 2026 పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్, ఫెరోజ్‌గూడలో ఉన్న ఎన్ ఎస్ కే కే, హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ సి క్యూ యు ఎస్ టి 2026: కార్యక్రమానికి అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.చిన్న వయస్సు నుంచే విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకొని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి కాతురాయ కవిత రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్ ప్రేమ్ కుమార్ శివాని తదితరులు పాల్గొన్నారు.

ఆయుధాలతో దాడి చేసిన కేసులో 6గురు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష

ఒక్కొక్కరికి 8000/- రూపాయల జరిమానా

నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)వాహనాలలో ఆయుధాలతో వచ్చి దాడి చేసిన కేసులో 6 గురు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 8000 వేల రూపాయలు జరిమానా విదిస్తూ గౌరవ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు గద్వాల్ జడ్జి ఏ.నాగరాజు గురువారం తీర్పును వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐ.పి.ఎస్. తెలిపారు.గద్వాల మండలం ముల్కలపల్లి కి చెందిన తెలుగు శ్రీనివాసులు, వయసు -45 సంవత్సరంలు, తేది : 28.02.2022 రోజున పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ గ్రామం నుండి అమరచింత గ్రామానికి ఇచ్చిన దేవర్ల పాపమ్మ, తమ తల్లి దండ్రుల మన్యం భూమిని ఆమెకు దక్కకుండా కులానికి దక్కేలా చేస్తున్నానని కోపం తో అదే రోజు కార్లలో తమ కొడుకులు, మరి కొందరితో వచ్చి కర్రలు రాళ్ళ తో దాడి చేసి గాయపరిచారు అని, గ్రామస్థులు విడిపించారని అ విషయంలో చర్యలు తీసుకోవాలని గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా అప్పటి గద్వాల రూరల్ ఎస్సై క్రైమ్ నెం. 23/2022, యు/ఎస్: 147,148,452,307 అర్/డబ్యూ 149 ఐపిసి గా ఏ1 నుంచి ఏ17 మొత్తం 17మంది పై కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం విచారణ చేపట్టి నిందితులను రిమాండ్ కు తరలించి కోర్టు లో ఛార్జి షీట్ దాకలు చెయ్యడం జరిగింది. కోర్టు లో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ ఆదేశాల మేరకు డి.ఎస్పి. వై. మొగిలయ్య పర్యవేక్షణలో, గద్వాల్ సీఐ శ్రీను , ఎస్సై శ్రీకాంత్ , సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తీసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు గద్వాల్ జడ్జి ఏ.నాగరాజు నిందితులు ఏ1 దండు తిరుమలేష్ తండ్రి లేట్ తెలుగు రామచంద్రయ్య వయసు 36 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి- వ్యాపారం నివాసం అమరచింత గ్రామం, మండలం వనపర్తి జిల్లా,ఏ2 దండు పరశురాముడు తండ్రి లేటు తెలుగు రామచంద్రయ్య వయసు 27 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి- వ్యాపారం స్థిరనివాసం అమరచింత గ్రామం, మండలం వనపర్తి జిల్లా.ఏ3. దండు కరుణాకర్ తండ్రి సత్యనారాయణ వయసు 22 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి- స్టూడెంట్ స్థిర నివాసం అమరచింత గ్రామం, మండలం వనపర్తి జిల్లా.ఏ4. జంగిడి మణికంఠ తండ్రి తండ్రి బాలరాజు వయసు 26 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి చాపల వ్యాపారం స్థిర నివాసం మరికల్ గ్రామం, మండలం నారాయణపేట జిల్లా.ఏ6. దేవర్ల పాపమ్మ అలియాస్ దండు పాపమ్మ భర్త లేటు రామచంద్రయ్య వయసు 60 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి గృహిణి స్థిర నివాసం అమరచింత గ్రామం, మండలం, వనపర్తి జిల్లా.ఏ10. దండు లక్ష్మి భర్త సింహాచలం వయసు 37 సంవత్సరాలు కులం- తెలుగు వృత్తి టైలరింగ్ స్థిర నివాసం అమరచింత గ్రామం, మండలం వనపర్తి జిల్లా.లకు 5సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి 8,000- వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మిగతా వారి పై కేసు కొట్టివేయడం జరిగింది.కోర్టులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అప్పటి ఐ.ఓ.. లు ఎస్సై ఆనంద్, ప్రస్తుత ఎస్సై శ్రీకాంత్ గద్వాల్ సి ఐ శ్రీను, డి. ఎస్పీ మొగిలయ్య, అడిషనల్ పిపి. జీ. సుగుణా దేవి, ఇంచార్జ్ అడిషనల్ పిపి పటేల్ శ్రీనివాస్ రెడ్డి,కోర్టు లైసన్ అధికారులు ఎస్సై కృష్ణ దేవా, ఏ. ఎస్సై శేఖర్,హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్,కోర్టు డ్యూటీ అధికారి గడ్డం రవి లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

కబడ్డీ క్రీడకు మరింత ఆదరణ కల్పించడమే లక్ష్యం

36వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాలుర కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు

33 జిల్లాల నుండి 34 టీములు పాల్గొంటున్నాయి

వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నేనావత్ పరశురాం నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : కబడ్డీ క్రీడకు మరింత ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా కబడ్డీ అధ్యక్షుడు నేనావత్ పరశురాం నాయక్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లాలో 36వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభించారు. ఏ కె ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు తెలంగాణ కాబట్టి అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, ఏ కె ఎఫ్ ఐ చైర్మన్ డైరెక్టర్ కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వినోద్ ముదిరాజ్ జిల్లా సలహాదారుడు జగ్గరి వెంకటరెడ్డి ఉన్నారు.వికారాబాద్ జిల్లా గౌలికల్‌లోని ఫంక్షన్ హాల్‌లో కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 34 టీములు బాలుర కబడ్డీ జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటనున్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, కబడ్డీ క్రీడకు మరింత ఆదరణ కల్పించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

కుళాయి నీళ్ళు వృధా చేస్తే కుళాయి కలెక్షన్ కట్

పట్టణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినమున్సిపల్ కమిషర్ చంద్రశేఖర్ రావు



అయిజ నవంబర్ 12 విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూఎల్‌నినో ప్రభావం వల్ల నీటి లభ్యత తగ్గి, నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించి, క్రింది నిబంధనలు పాటించాలని,మున్సిపల్ అనుమతి లేకుండా కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయరాదని అన్నారు.మున్సిపల్ పైప్‌లైన్‌కు మోటార్లు బిగించి నీటిని తోడరాదు. ఉల్లంఘించిన వారికి రూ.5,000 జరిమానా విధించబడుతుంది.

ుకుళాయి నీటిని వృధా చేయరాదు. వినియోగం పూర్తయిన వెంటనే కుళాయిని బిగించాలి. మున్సిపల్ కుళాయి నీటితో కింది పనులు చేసినట్లయితే జరిమానా విధించబడుతుందని తెలిపారు.ుకారు కడిగితే రూ.5,000.బైక్ కడిగితే రూ.2,000.ఇంటి ముందు నేలను కడిగితే రూ.2,000.ప్రతి కుళాయి కనెక్షన్‌కు బిట్ ట్యాప్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. నీటి వృధా లేదా అక్రమ వినియోగం గమనించినట్లయితే మున్సిపల్ నీటి సరఫరా లైన్ మెన్లు విభాగానికి తెలియజేయండి. నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు కోరారు.

సంగారెడ్డి సి.ఎస్.ఐ చర్చిలో శాసనసభ స్పీకర్‌కు ఘన సన్మానం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: స్పీకర్ గడ్డం ప్రసాద్



సంగారెడ్డి బ్యూరో , నవంబర్ :12(విజన్ ఆంధ్ర)సంగారెడ్డిలోని సి.ఎస్.ఐ చర్చిలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను సంగారెడ్డి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.ఎన్.జి.ఓస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.అనంతరం ఉద్యోగుల సమస్యలపైస్పీకర్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్ డి.ఏ, పి.ఆర్.సి, జి.పి.ఎఫ్ సమస్యలతో పాటు పింఛనుదారుల సమస్యలు, హాస్టల్ సంక్షేమ అధికారుల సమస్యలు, హెచ్.ఎం.డి.ఏ మార్గదర్శకాల ప్రకారం ల్యాండ్ ఫూలింగ్ కింద ఉద్యోగులకు స్థలాల కేటాయింపు తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓస్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. జావీద్ అలీ, జిల్లా కార్యదర్శి వి. రవి, అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జి. శ్రీనివాస్, కోశాధికారి కానిని శ్రీకాంత్, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు షరీఫ్, టౌన్ అధ్యక్షులు యాదవ రెడ్డి వెంకట్, టౌన్ కార్యదర్శి నాగమణి, వార్డు అధికారులు నవీన్, సాయి కిరణ్, రాజు, బిందు, రాధిక, రాజేశ్వరి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులకు రూ.26 వేల వేతనం చెల్లించాలి - ఏఐటీయూసీ



గద్వాల నవంబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. అంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,10 నుంచి 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు నాలుగేళ్లుగా వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, చట్టబద్ధమైన సెలవులు, వార్షిక బోనస్, రెండు జతల యూనిఫారాలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల వేతనాల నుంచి మినహాయిస్తున్న ఈఎస్ఐ, పీఎఫ్ మొత్తాలను నిబంధనల ప్రకారం వారి ఖాతాల్లో జమ చేయాలని, కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త కాంట్రాక్టర్లను నియమించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఆశన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, వెంకటేష్, యూనియన్ నాయకులు భాషా, నాగరాజు, లక్ష్మణ్, చామంతి, భాషా, చిట్టెమ్మ, అమరేష్, ఇంద్రమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

దీపావళి పండుగకు ఇంటికి వచ్చి తిరిగి హాస్టల్‌కు వెళ్తానన్న బాలుడు

నారాయణపేట, నవంబర్ 12(విజన్ ఆంధ్ర)నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని అలంపల్లి గ్రామానికి చెందిన బంగి మహాదేవప్ప, బంగి సంగీత దంపతుల కుమారుడు బంగి గౌతమ్ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. దీపావళి పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన గౌతమ్, ఈ నెల 11వ తేదీన తిరిగి హాస్టల్‌కు వెళ్తానని తల్లిదండ్రులకు తెలిపినట్లు సమాచారం.ఈ క్రమంలో ఇంటి నుంచి వెళ్లిన గౌతమ్, అలంపల్లి సమీపంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గౌతమ్ మృతి వార్తతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనకు గల కారణాలు, ఇతర పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేపట్టిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనుల నిర్మాణాలను పూర్తి చేయాలి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

- కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష



నిజామాబాద్, నవంబర్ 12 :(విజన్ ఆంధ్ర బోధన్ పట్టణ అభివృద్ధి పనులపై ఆర్డీఓ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పనుల ప్రగతిని, అమృత్ పథకం, టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిన అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని, నిర్దేశిత గడువు లోపు నాణ్యతతో పూర్తి చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పైప్ లైన్ల మరమ్మతులు, లీకేజీలను అరికట్టడం, ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. బోధన్ మున్సిపల్ పట్టణం పరిధిలో కుళాయిల ద్వారా రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నందున నీటి సరఫరా సమయాన్ని గంట పాటు కొనసాగించాలని సూచించారు. రానున్న రోజుల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని నీటి సరఫరా చేసేందుకు వీలుగా ప్రైవేటు బోర్లను గుర్తించాలన్నారు. బోధన్ మున్సిపల్ కార్యాలయ నూతన భవన సముదాయం నిర్మాణానికి టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు నిర్వహణ, బయో మైనింగ్ సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఇతర ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను మైల్ స్టోన్ ప్రకారం జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని, ప్రతి స్కూల్లో.తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండాలన్నారు. సమీక్షా సమావేశంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మా శరత్ రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ విజయ కుమారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆర్ అండ్ బీ ఎస్.ఈ అజ్మీరా రాము, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేలా 'రైతుకు రక్షణ' లఘు చిత్రం రూపకల్పన

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నవంబర్ 12, : సమాజంలో నెలకొన్న భూ వివాదాలు, వాటి కారణంగా కుటుంబాల మధ్య తలెత్తుతున్న సమస్యలపై సామాజిక దృక్పథంతో అవగాహన కల్పించేలా 'రైతుకు రక్షణ' లఘు చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, జైపూర్ మండల తహసిల్దార్ వనజారెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి 'రైతుకు రక్షణ' లఘు చిత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భూములకు సంబంధించిన వివాదాలు కొనసాగుతున్నాయని, ఈ నేపథ్యంలో భూ సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించే ఉద్దేశంతో సామాజిక సందేశాత్మకంగా లఘు చిత్రాన్ని రూపొందించడం సంతోషకరమని తెలిపారు. సుమారు వంద సంవత్సరాల క్రితం నిర్వహించిన భూ సర్వే ఆధారంగా రూపొందిన రెవెన్యూ రికార్డులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, దీనివల్ల వారసత్వంగా సంక్రమించిన భూముల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో న్యాయస్థానాలలో వాటి పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులందరూ పరస్పర అంగీకారంతో ఒకే నిర్ణయానికి వచ్చి భూముల పంపిణీ చేసుకుంటే వివాదాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. భూముల పంపిణీ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం లఘు చిత్ర దర్శకుడు నాగరాజు రూపొందించిన 'రైతుకు రక్షణ' లఘు చిత్ర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు నాగరాజును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాప్రాల్‌కౌకూర్, మచ్చ బొల్లారం డివిజన్లలో రూ.3.48 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


- మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, నవంబర్ 12: విజన్ ఆంధ్ర: మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన, యాప్రాల్‌కౌకూర్, మచ్చ బొల్లారం డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో రూ.3.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దేవి కళ్యాణ్ ఎస్టేట్, యాప్రాల్‌లో రూ.63.50 లక్షలతో సీసీ రోడ్డు, శైలి గార్డెన్స్ మెయిన్ రోడ్, యాప్రాల్‌లో రూ.44.50 లక్షలతో సీసీ రోడ్డు,రాక్ గార్డెన్స్, యాప్రాల్‌లో రూ.62 లక్షలతో సీసీ రోడ్డు, సాయికృష్ణ ఎన్‌క్లేవ్ ఫేజ్-1, యాప్రాల్‌లో రూ.33 లక్షలతో సీసీ రోడ్డు,టావిష ఎలైట్, యాప్రాల్‌లో రూ.11 లక్షలతో సీసీ రోడ్డు, జీకే హ్యాబిటాట్‌లోని పెడ్సో-2 పార్కులో రూ.44 లక్షలతో పార్కు అభివృద్ధి, అండాల్ హోమ్స్, యాప్రాల్‌లో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు, మల్లారెడ్డి ఎక్స్‌టెన్షన్ కాలనీ, పద్మావతి కాలనీ, కౌకూర్‌లో రూ.44 లక్షలతో సీసీ రోడ్డు, పంచశీల కాలనీ, రోడ్ నంబర్ 15, మచ్చ బొల్లారంలో రూ.30 లక్షలతో పార్కు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మల్కాజిగిరి నియోజక వర్గంలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో రవాణా సౌకర్యా లు మెరుగు పడటంతో పాటు, వర్షాకాలంలో రహదారులపై ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కాలనీల ప్రజల విజ్ఞప్తులకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆయా పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డీఈలు మహేష్, పద్మలత, ఏఈలు రవళి, సత్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతిరావు, సురేష్, సందీప్ రెడ్డి, రాజు యాదవ్, సతీష్, హనుమాన్, నేమూరి శ్రీధర్ గౌడ్, శరణగిరి, పవన్, ప్రశాంత్ రెడ్డి, బషీర్, సత్యనారాయణ, శోభా సులోచన, శారద, వర్ష, సరిత, కాలనీవాసులు ప్రసాద్, గోపాలకృష్ణ, చందు, సాగర్, రుద్ర, అమర్నాథ్, నవీన్, సూరిబాబు, శంకర్, సురేందర్, ప్రకాష్ రావు, పంకజ్, రాజేందర్, పూర్ణిమ పాత్రో, పాండే, ముత్యాలు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : రెవిన్యూ కి సంబందించిన దరఖాస్తులని వేగవంతం గా పరిష్కరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు గురువారం పరకాల ఆర్డీ వో కార్యాలయం లో వివిధ అంశాల మీద శాసనసభ్యులు, కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలన్నారు అలాగే భూ రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలనీ తెలిపారు రెవిన్యూ కి సంబంధించిన ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లో ఉండకుండా క్షేత్ర స్థాయి లో విచారణ జరిపించి దరఖాస్తు దారులకు సమాచారం అందించాలన్నారు ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు

ప్రారంభోత్సవానికే పరిమితమైన వరి కొనుగోలు కేంద్రం!

- -రోజులు గడుస్తున్నా కొనుగోళ్లకు నోచుకోని ధాన్యం..

- ఎండకు ఆరుతూ తగ్గుతున్న బరువు.. రైతుల్లో పెరుగుతున్న ఆందోళన!



భిక్కనూర్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): రైతుల కష్టాలు తీర్చాల్సిన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికే పరిమితమైందా? అన్న ప్రశ్నలు కంచర్ల గ్రామ రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఇటీవల వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, నేటికీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రం ప్రారంభించి రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ఎందుకు చేపట్టడం లేదని రైతులు నిలదీస్తున్నారు. ఇప్పటికే పలువురు రైతులు వరి కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి ఆరబోస్తున్నారు. కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభమవుతాయోనని ప్రతిరోజూ ఆశగా ఎదురుచూస్తున్నారు. కేంద్రం సిబ్బందిని సంప్రదిస్తే సాంకేతిక సమస్యలు, అలాట్‌మెంట్ సమస్యల కారణంగా కొనుగోళ్లు ప్రారంభించలేకపోతున్నామని చెబుతున్నట్లు రైతులు వాపోతున్నారు. మరోవైపు రోజులు గడుస్తున్న కొద్దీ ఎండకు ధాన్యం ఆరిపోవడంతో బరువు తగ్గుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసి పంట సాగు చేసిన తమకు, ఇప్పుడు ధాన్యం అమ్ముకునే సమయంలోనూ ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని జల్లెడ పట్టి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసినా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

ప్రారంభోత్సవం చేశారు.. కొనుగోళ్లు ఎప్పుడు?

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు, సిబ్బంది కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే ఎందుకు పూర్తి చేయలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. సాంకేతిక సమస్యలు, అలాట్‌మెంట్ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదే కదా అని నిలదీస్తున్నారు. రైతులు రోజూ కేంద్రం చుట్టూ తిరిగే పరిస్థితి రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఏపీఎం సాయిలు వివరణ:

ఈ విషయంపై ఏపీఎం సాయిలును ఫోన్ ద్వారా సంప్రదించగా, సాంకేతిక సమస్యల కారణంగానే వరి కొనుగోళ్లు ప్రారంభించలేకపోతున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామని, సమస్యలు పరిష్కారం కాగానే కొనుగోళ్లు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారమవుత ుందని, రైతులు సహకరించాలని కోరారు. అయితే కొనుగోళ్లు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారనే విషయంపై స్పష్టమైన హామీ లేకపోవడంతో రైతుల్లో ఆందోళన కొనసాగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సాంకేతిక, అలాట్‌మెంట్ సమస్యల ను తక్షణమే పరిష్కరించి కంచర్ల కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులు పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య చికిత్సలను పీఎం రాహత్ పథకం ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో పీఎం-రహత్ పథకం అమలు, సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని, హెచ్ఎంఎస్ పోర్టల్‌లో ఆసుపత్రుల వివరాలు, వైద్య సేవల సమాచారాన్ని నమోదు చేయడంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడంలో పీఎం -రెహత్ పథకం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, బాధితులకు ఈ పథకం ద్వారా నగదు రహిత వైద్య చికిత్స అందేలా ప్రైవేట్ ఆసుపత్రులు సహకరించాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ ప్రసవాలపై ఆడిట్ ప్రతి నెల నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. వైద్యపరమైన అవసరం ఉన్నప్పుడే సిజేరియన్ ప్రసవాలు చేయాలన్నారు. అనవసరంగా సిజేరియన్ ప్రసవాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు (హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) పోర్టల్‌లో ఆసుపత్రుల పూర్తి వివరాలు, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ సేవలు, ప్రసవాలు, ఇతర వైద్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వానికి అందించే ఆరోగ్య గణాంకాలు కచ్చితంగా ఉండేలా ఆసుపత్రుల యాజమాన్యాలు బాధ్యత వహించాలని తెలిపారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య చికిత్స అందించేందుకు పిఎం-రహత్ పథకం మార్గదర్శకాలు, బాధితులకు గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత చికిత్స అందించే విధానంపై అవగాహన కల్పించారు. పథకానికి సంబంధించిన వివరాలను టీఎంఐఎస్ పోర్టల్‌లో సక్రమం గా నమోదు చేయాలని సూచించారు. ఐడీస్పీ మార్గదర్శకాల ప్రకారం నివేదికలు సమర్పించడం, హెచ్ఐవీ , టీబీ , క్యాన్సర్ వంటి నోటిఫై చేయాల్సిన వ్యాధుల వివరాలను సంబంధిత పోర్టల్లలో నమోదు చేయడం, ప్రసవ సమయంలో నవజాత శిశు వులకు అవసరమైన టీకాలు అందించడం వంటి అంశాలపై కూడా సూచనలు చేశారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కానాజిగూడలో జలమండలి అధికారుల పర్యటన



అల్వాల్, నవంబర్ 12: విజన్ ఆంధ్ర:అల్వాల్ కానాజిగూడలో గురువారం జలమండలి అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా జల మండలి డీజీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ..మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అదేశాల మేరకు కానాజిగూడ వాసవి గ్రాండ్ విస్టా అపార్ట్‌మెంట్ వద్ద పర్యటించి, సమస్యలు టరిశీలించామన్నారు. పాడైపోయిన యుజీడిని మరమ్మతు చేయిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమం లో జలమండలి మేనేజర్ రమేష్, ఏఈ అరుణ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఏరియా ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను తరితగతిన పూర్తి చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : పరకాల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరకాలలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని నూతన వంద పడకల ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై వైద్యాధికారులతో సమీక్ష చేశారు. సమీక్ష కు ముందు..ఆసుపత్రిలోని పలు విభాగాలను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... పాత భవనం నుండి నూతన భవనానికి బ్లడ్ బ్యాంకును తరలించి, అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. సీటీజీ యంత్రం, ఇతర అత్యవసర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యుల సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గైనకాలజీ వార్డు, లేబర్ రూమ్ లో అవసరమైన సదుపాయాలు కల్పించి, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ- ఔషధి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఓపి/ఐపీ సేవల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగం అవసరాలను గుర్తించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యులు, అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. పీఎం రాహత్ పథకం గురించి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్ఎంవోలు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ప్రవీణ్, ఇతర వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


రైతుల భాగస్వామ్యంతోనే భూముల రీసర్వే




రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్ నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): భూముల రీసర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్వేకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే వారికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో గురువారం కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందం సేకరిస్తున్న భూముల వివరాలను పరిశీలించి, రీసర్వే ప్రక్రియలో కచ్చితత్వం పాటించాలని సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల కొలతలు చేపట్టాలని, రీసర్వే ఉద్దేశం, విధానంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 19 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్ వేములవాడ, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో కొత్తగా 8,209 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 19 నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ నగదు జమ కానుందని తెలిపారు. వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 1,13,264 మందికి పెన్షన్లు అందుతుండగా, కొత్తగా మంజూరైన 8,209 పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి లబ్ధి చేకూరనుందని వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం



ప్రతి నెలా సుమారు రూ.25.97 కోట్లు ఖర్చు చేయనుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, నేత కార్మికులు, తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా, ఫైలేరియా, డయాలసిస్ బాధితుల నుంచి ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 18వ తేదీలోగా మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేస్తామని, 19వ తేదీ నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, పలువురు ప్యాక్స్ చైర్మన్లు, ఆర్డీఓ కేవీఎస్‌బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుడు మసూద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డిబ్యూరో, నవంబర్ : 12(విజన్ ఆంధ్ర) : గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకుడు మసూద్‌ను గురువారం నాడు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మసూద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా ఇచ్చారు. మసూద్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు ఎస్.కె. రషీద్, జీవీ శ్రీనివాస్, విఠల్, అజీమ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ






శేరిలింగంపల్లి.నవంబర్ 12: (విజన్ ఆంధ్ర) : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో నూతనంగా నిర్మించబోయే మియాపూర్ శ రోడ్డు ఫ్లై ఓవర్ మరియు అండర్ పాస్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న వారు మరియు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు తగు న్యాయం చేయాలని బిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు మాట్లాడుతూ మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన స్థలాలు, మరియు ఇండ్లు కోల్పోతున్న మాకు తగిన న్యాయం చేయాలని, మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అదుకోవాలని కాలనీ వాసులు పీఏసీ చైర్మన్ కి తెలిపారు ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ మాట్లాడుతూ మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం మరియు అండర్ పాస్ వలన రోడ్డు పక్కన ఉన్న ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎవరు అధైర్య పడకూడదు అని,ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అందరికీ ఆమోదయోగ్యంగా నష్టపరిహారం వచ్చేలా చూస్తాననీ, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని, అందరికీ ఁణ= అందేలా చూస్తామని, అందరికీ ఆమోదయోగ్య విధంగా మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా , ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరుగుతుంది అని, ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, ప్రతి ఒక్కరు సహకరించాలని,,రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ట్రాఫిక్ కష్టాలు తప్పునని, సమయం, ఇంధనం ఆదా అవునని ,ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి రెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలకు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి.నవంబర్ 12: (విజన్ ఆంధ్ర) : ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగదీష్ నాయక్, రాయుడు నాయక్ కు అభినందనలు రంగారెడ్డి అర్బన్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శిగా నియమితులైన జగదీష్ నాయక్ , రాయుడు నాయక్ మర్యాదపూర్వకంగా రవికుమార్ యాదవ్ ని వారి కార్యాలయంలో కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపినిచ్చిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జగదీష్ నాయక్ , రాయుడు నాయక్ లకు రవికుమార్ యాదవ్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, గుర్తింపు లభిస్తాయనడానికి వీరి నియామకాలే నిదర్శనమన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు.తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి అర్బన్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని నూతన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్ పాల్గొన్నారు.

సోనియా బయోపిక్‌లో "తెలంగాణ" మిస్సింగ్!

ఏర్పడ్డాక కూడా ఆమె తెలంగాణకు దూరంగానే ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఒక్కసారి కూడా తెలంగాణ పర్యటనకు రాలేదు. తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర నివాళులు అర్పించలేదు. ఉద్యమకారులను పలకరించలేదు.

ఇప్పుడు తన జీవిత కథ రాసుకున్నప్పుడు కూడా తెలంగాణకు చోటు ఇవ్వకపోవడం.. ఆమె మనసులో తెలంగాణకు ఎప్పుడూ స్థానం లేదని మరోసారి స్పష్టం చేసిందని విమర్శలు వస్తున్నాయి. తనకు ఇష్టం లేకపోయినా తెలంగాణ



ఏర్పాటు జరిగిందని సోనియా తన బుక్ ద్వారా పరోక్షంగా చెప్పకనే చెప్పారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

తెలంగాణను ఇచ్చింది సోనియా కాదు.. ప్రజల పోరాటం!

వాస్తవానికి తెలంగాణ ఎవరో దయతలచి ఇచ్చింది కాదు. కేసీఆర్ నిరాహార దీక్ష, విద్యార్థుల ఉద్యమం, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, మహిళలు.. ఇలా తెలంగాణ సమాజం మొత్తం ఒక్కటై చేసిన తిరుగులేని పోరాటం ఫలితమే తెలంగాణ. వందలాది మంది విద్యార్థులు, యువకులు తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించారు. ఆ ఒత్తిడికి తలొగ్గే అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఒప్పుకోవాల్సి వచ్చింది.

ఆ నిజాన్ని సోనియా తన బుక్‌లో దాచిపెట్టారని, తెలంగాణ ఉద్యమాన్ని చరిత్ర నుంచి తుడిచేయాలని చూస్తున్నారని ఉద్యమకారులు మండిపడుతున్నారు. తెలంగాణను ఇచ్చింది సోనియా కాదు.. తెలంగాణ ప్రజల పోరాటమే తెలంగాణను సాధించిందని ఈ బుక్ మరోసారి రుజువు చేసిందని అంటున్నారు.

కాంగ్రెస్ నేతల ఓవర్ యాక్షన్ పై విమర్శలు!

మరోవైపు ఈ బుక్ విషయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతల తీరు విమర్శలకు గురవుతోంది. సోనియా బయోపిక్ బుక్ చదివి కన్నీళ్లు పెట్టుకున్నానని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చెప్పడం చూసి నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. తెలంగాణ ప్రస్తావనే లేని బుక్ చదివి కన్నీళ్లు ఎందుకు వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణను పట్టించుకోని బుక్‌ను పొగుడుతూ తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారని మండిపడుతున్నారు.

ఇక సోనియా బయోపిక్ బుక్ ఆధారంగా పాన్ ఇండియా సినిమా తీస్తానని సీనియర్ నేత జగ్గారెడ్డి ప్రకటించడం మరో చర్చకు దారితీసింది. తెలంగాణ లేని బుక్‌తో సినిమా తీస్తే తెలంగాణలో ఎవరు చూస్తారని, ముందు తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడాలని ప్రజలు అంటున్నారు.

మొత్తం మీద సోనియా బయోపిక్ బుక్ తెలంగాణలో కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. తెలంగాణ తల్లి అన్న ప్రచారం బుక్‌తో బెడిసికొట్టింది. తెలంగాణ ప్రజలకు నిజం ఏంటో మరోసారి అర్థమైందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా భూముల సర్వే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టాపూర్, అమరచింత మండలంలోని కిష్టంపల్లి గ్రామాల్లో జరుగుతున్న భూ సమగ్ర రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.

రోవర్ సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ సర్వే

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సాగులో ఉన్న భూములకు అధునాతన రోవర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా చూడటమే భూ సమగ్ర రీసర్వే ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామాల్లో రీసర్వే పనులను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతుల భాగస్వామ్యం తప్పనిసరి సర్వే ప్రక్రియలో గ్రామస్తులు, రైతులను భాగస్వాములుగా చేస్తూ అధికారులు నిరంతరం వారితో మమేకం కావాలని వినోద్ కుమార్ సూచించారు. ప్రతి రైతు తన భూమి సర్వే జరిగే సమయంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. భూయజమానుల సమక్షంలోనే భూముల కొలతలు చేపట్టి, హద్దుల విషయంలో ఎలాంటి అపోహలు, అభ్యంతరాలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

రీసర్వే పరిశీలన అనంతరం ఆయన ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను పరిశీలించి, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆత్మకూర్ తహసీల్దార్ చంద్ పాషా, అమరచింత తహసీల్దార్ రవికుమార్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు అంటే లెక్కలేదా?

తీసుకోబోమని హెచ్చరించింది.

మినహాయింపు కావాలని అడిగితే.. పిటిషన్ కొట్టివేత!

వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రంగనాథ్ తరఫు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. అధికారిక విధుల్లో బిజీగా ఉన్నామనే కారణంతో కోర్టు హాజరు నుంచి తప్పించుకోలేరని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతి అధికారికి పని ఉంటుంది, అయినా కోర్టు పిలిస్తే రావాల్సిందేనని అన్నారు.

"బిజీగా ఉన్నామని చెబితే సరిపోదు. కోర్టు ముందు హాజరై వివరణ ఇవ్వాల్సిందే. లేకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నవంబర్ 17న తప్పకుండా వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించిన కోర్టు, ఆ బాధ్యతను డీజీపీ సీవీ ఆనంద్‌కు అప్పగించింది. రంగనాథ్‌ను ఆ రోజు కోర్టుకు తీసుకురావాల్సిన బాధ్యత డీజీపీదేనని చెప్పింది. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

అసలు కేసు ఏంటి? శంషాబాద్‌లో 9.05 ఎకరాల భూమి వివాదం!

శంషాబాద్‌లో 9.05 ఎకరాల భూమి స్వాధీనం వ్యవహారంలో ఈ కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. భూమి వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే హైడ్రా అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

కోర్టులో కేసు నడుస్తుండగా, కోర్టు తీర్పు రాకుండానే భూమిని స్వాధీనం చేసుకోవడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. కోర్టు స్టే ఉన్నా, కేసు పెండింగ్‌లో ఉన్నా హైడ్రా అధికారులు హడావుడిగా భూమిని స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ఈ కేసులోనే రంగనాథ్‌ను హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.

శంషాబాద్ తహసీల్దార్‌కు కూడా సమన్లు!

అదే రోజు నవంబర్ 17న శంషాబాద్ తహసీల్దార్ కూడా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశించింది. భూమి స్వాధీనంలో తహసీల్దార్ పాత్రపై కూడా కోర్టు విచారణ జరపనుంది. భూమి స్వాధీనానికి ఎవరు ఆదేశాలు ఇచ్చారు, ఎలా స్వాధీనం చేసుకున్నారు, కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని తెలిసీ ఎందుకు ముందుకు వెళ్లారనే విషయాలపై కోర్టు ప్రశ్నించే అవకాశం ఉంది.

హైడ్రాపై మళ్లీ విమర్శల వెల్లువ!

ఈ ఆదేశాలతో హైడ్రా వ్యవహారంపై మళ్లీ చర్చ మొదలైంది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా హైడ్రా కూల్చివేతలు, స్వాధీనాలు చేస్తోందని ఇదివరకే పలు ఆరోపణలు వచ్చాయి. హైడ్రా వచ్చినప్పటి నుంచి ఎన్నో చోట్ల పేదల ఇళ్లు కూల్చేశారని, భూములు స్వాధీనం చేసుకున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కోర్టే స్వయంగా హైడ్రా కమిషనర్‌ను హాజరుపర్చాలని డీజీపీకి ఆదేశించడం సంచలనంగా మారింది.

నవంబర్ 17న జరిగే విచారణలో రంగనాథ్ ఏం చెబుతారో, కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఆ రోజు కూడా హాజరుకాకపోతే కోర్టు మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు.

కష్టమర్ల బంగారం, నగదు స్వాహా చేసిన వ్యక్తి అరెస్ట్



బోథ్, నవంబర్ 12. విజన్ ఆంధ్ర : బోథ్ పట్టణంలో గతంలో అయ్యప్ప జ్యువెల్ షాప్ నిర్వహించిన రంగు రాము (45) =/శీ బోథ్, వినియోగదారులను మోసం చేసిన కేసులో గురువారం బోథ్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు తన వద్దకు నగలు తయారు చేయించుకోవడానికి, మరమ్మతులు చేయించుకోవడానికి వచ్చే కష్టమర్ల నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద నుండి బంగారం, నగదు తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడని పోలీసులు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిసై, సొంత అవసరాల కోసం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ, డబ్బులు లేకపోవడంతో కష్టమర్లను మోసం చేయడం ప్రారంభించాడనీ అన్నారు. ఈ క్రమంలో భారతి సమత ఔ/ా సందీప్ కుమార్ వద్ద బంగారు గొలుసు తయారు చేస్తానని రూ.45,000 తీసుకొని గొలుసు, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. ముస్తాక్ అహ్మద్ షేక్ ౕా/ా షేక్ అస్మత్ వద్ద 9 గ్రాముల బంగారం, రూ.15,050 తీసుకొని రెండు జతల కమ్మలు తయారు చేసి ఇస్తానని మోసం చేశాడు (జతీ.చీశీ.277/2026). అలాగే మల్లారపు విజయ ఔ/ా బ్రహ్మయ్య వద్ద 3 గ్రాముల బంగారు కమ్మలు మరమ్మతుల కోసం తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు (జతీ.చీశీ.278/2026). ఇలా మరికొంత మంది కష్టమర్లను కూడా మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. కష్టమర్ల నుండి తీసుకున్న బంగారు నగలను బోథ్ పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో సుమారు 10 గ్రాముల బంగారు గొలుసు, 6 కమ్మలను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును కూడా తన సొంత అవసరాల కోసం వినియోగించుకున్నాడు. అనంతరం పోలీసులకు పట్టుబడతాననే భయంతో బోథ్ నుండి హైదరాబాద్‌కు పారిపోయాడు. గురువారం తిరిగి బోథ్‌కు వచ్చిన సమయంలో బోథ్ బస్ స్టాప్ వద్ద పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడి వద్ద నుండి ఒప్పో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ సీఐ డి. సాయినాథ్ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన బంగారు నగలను అప్పగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పాల్గొన్నారు.

వీదీ కాన్ఫరెన్స్‌లో నూతన శకం ఆరంభం!

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఐక్యత, పునర్నిర్మాణం, నూతన నాయకత్వం కోసం చేస్తున్న ప్రార్థనలకు ఫలితం దక్కింది. సుమారు 960 సంఘాల సమిష్టి మద్దతుతో, వివిధ గ్రూపుల ఏకగ్రీవ అంగీకారంతో నూతన గవర్నింగ్ కౌన్సిల్ (GC) ఎన్నికలు మహబూబ్‌నగర్‌లోని వీదీ మిషన్ కాంపౌండ్‌లో అత్యంత గంభీరంగా, ప్రార్థనా పూర్వక వాతావరణంలో జరిగాయి.

ఈ ఎన్నికల కోసం రాష్ట్రంలోని వివిధ ఫీల్డుల నుంచి సుమారు 2,000 మంది స్త్రీ, పురుషులు తరలివచ్చారు. ఉదయం నుంచే మిషన్ కాంపౌండ్ జనసంద్రంగా మారింది. సంఘ పెద్దలు, పాస్టర్లు, విశ్వాసులు, యువత, మహిళలు అందరూ ఈ చారిత్రాత్మక ఘట్టానికి సాక్షులు కావాలని ఆసక్తితో హాజరయ్యారు. 53 మంది డెలిగేట్లు అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదం లేకుండా, ఒక్క మాటగా నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి చివరి వరకు ఎక్కడా ఎలాంటి గందరగోళం లేదు. అందరూ ప్రార్థనతో, సంయమనంతో, సంస్థ క్షేమం కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. వివిధ గ్రూపుల మధ్య గతంలో ఉన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి, సంస్థ అభివృద్ధే ముఖ్యమని అందరూ ఒక్కటయ్యారు. ఇది వీదీ కాన్ఫరెన్స్‌లో ఐక్యతకు, సమిష్టి బాధ్యతకు, సంస్థాగత పునరుద్ధరణ పట్ల సభ్యులకున్న గాఢమైన ఆకాంక్షకు నిదర్శనంగా నిలిచింది.

నూతనంగా ఎన్నికైన గవర్నింగ్ కౌన్సిల్ వివరాలు!

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన గవర్నింగ్ కౌన్సిల్‌లో అనుభవం కలిగిన, సంస్థ పట్ల అంకితభావం ఉన్న నాయకులకు చోటు దక్కింది. వారి పేర్లు ప్రకటించగానే సభలో చప్పట్లు, హర్షధ్వానాలు మిన్నంటాయి. అందరూ లేచి నిలబడి నూతన నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు.

1. ప్రెసిడెంట్: రెవ. డా. C. S. జోయెల్
2. వైస్ ప్రెసిడెంట్: సహో. K. E. రాజారత్నం
3. జనరల్ సెక్రటరీ: రెవ. A. శ్యామ్ రావు
4. అసోసియేట్ సెక్రటరీ: రెవ. E. ప్రసాద్
5. కోశాధికారి: రెవ. బండారి ప్రసాద్

ఎగ్జిక్యూటివ్ సభ్యులు:

- సహో. V. వందనం
- సహో. G. G. పాల్

నూతన కౌన్సిల్ సభ్యులందరూ వేదికపైకి రాగానే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సంస్థను దేవుని మార్గదర్శకత్వంలో నడిపించాలని, న్యాయంగా, పారదర్శకంగా పరిపాలించాలని అందరూ ప్రార్థించారు.

సంస్థ పునర్నిర్మాణమే మా లక్ష్యం.. అధ్యక్షుడు జోయెల్ ఉద్బోధ!

ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షులు రెవ. డా. జ. ౕ. జోయెల్ మాట్లాడుతూ తమ ముందున్న కర్తవ్యాన్ని స్పష్టంగా వివరించారు. సుమారు 960 సంఘాలతో విస్తరించి ఉన్న వీదీ కాన్ఫరెన్స్‌ను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

"గత కొంతకాలంగా నిలిచిపోయిన సంస్థాగత కార్యక్రమాలను పునరుద్ధరించాలి. కోల్పోయిన సంస్థ ఆస్తులను తిరిగి పొందేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న ఆస్తులను సమర్థవంతంగా పరిరక్షించాలి. ఆర్థిక వ్యవహారాల్లో పూర్తి పారదర్శకతను పాటించాలి. ఇదే మా ప్రాధాన్యత. సంస్థ డబ్బు ప్రతి రూపాయి లెక్క చెప్పేలా వ్యవస్థను తీసుకువస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

అదేవిధంగా వీదీ కాన్ఫరెన్స్ పరిధిలోని అన్ని అనుబంధ విభాగాలను (ౕబ×అశ్రీఋతీఎ దీశీఒఅవం) బలోపేతం చేసి, వాటి ద్వారా నిలిచిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో సంస్థ గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, బైబిల్ పాఠశాలలు, యువజన, మహిళా, సంఘమిషన్ విభాగాలన్నింటినీ మళ్లీ చురుకుగా పని చేసేలా చేయాలని, ప్రతి సంఘానికి నాయకత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని చిన్న సంఘాల నుంచి పట్టణాల్లోని పెద్ద సంఘాల వరకు అందరికీ సమాన ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

విశ్వాసుల్లో నూతన ఉత్సాహం.. ఆశాభావం!

ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడంతో విశ్వాసుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఎన్నో రోజులుగా సంస్థలో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయిందని, ఇక నుంచి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన నాయకత్వం వీదీ కాన్ఫరెన్స్‌ను మరింత బలోపేతం చేస్తుందని, సంఘాల అభివృద్ధికి, విశ్వాసుల సంక్షేమానికి, యువత భవిష్యత్తుకు కృషి చేస్తుందని అందరూ నమ్మకంగా ఉన్నారు.

మొత్తం మీద మహబూబ్‌నగర్‌లో జరిగిన ఈ ఎన్నికలు వీదీ కాన్ఫరెన్స్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయి. ఐక్యతతో ముందుకు సాగితే ఎంత పెద్ద సంస్థనైనా పునర్నిర్మించవచ్చని ఈ ఎన్నికలు నిరూపించాయి. నూతన గవర్నింగ్ కౌన్సిల్ తమ హామీలను అమలు చేసి సంస్థను మళ్లీ గత వైభవానికి తీసుకువెళ్తుందని అందరూ ఎదురుచూస్తున్నారు.

హంగు ఆర్భాటాలకు వెళ్తే అప్పులపాలే!

పక్కింటి వాడు ఏం చేశాడు, ఎదురింటి వాడు ఎంత ఖర్చు పెట్టాడు అని చూసి, తాము కూడా అంతకంటే ఎక్కువ చేయాలనే పోటీ ఇప్పుడు గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి చోటా కనిపిస్తోంది. ఈ పోటీ చివరికి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. పక్కవాడి కంటే తక్కువ చేస్తే పరువు పోతుందనే భయం, అందరికంటే గొప్పగా చేయాలనే ఆరాటం మనిషిని అప్పుల పాలు చేస్తోంది. ఎవరికోసం ఈ హంగు? ఎవరికోసం ఈ ఆర్భాటం? అని ఆలోచిస్తే సమాధానం దొరకదు. ఒక్క రోజు వేడుక కోసం సంవత్సరాల తరబడి అప్పులు తీర్చాల్సిన పరిస్థితి వస్తోంది.

పెళ్లి అంటే లక్షల ఖర్చు.. పరువు కోసం అప్పు!

ముఖ్యంగా పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర వేడుకల పేరుతో అవసరానికి మించి ఖర్చులు చేస్తున్నారు. ఒకప్పుడు పెళ్లి అంటే ఇంట్లోనే, సొంత బంధువులతో సాదాసీదాగా జరిగేది. పెళ్లి పందిరి వేసి, అరిటాకులో భోజనం పెట్టి, పాత చీరలు, పాత బట్టలతోనే ఎంతో సంతోషంగా పెళ్లిళ్లు జరిగేవి. బంధువులే వచ్చి సాయం చేసేవారు. వంటవాళ్లు, డెకరేషన్ అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండేవి కావు.

ఇప్పుడు పెళ్లి అంటే ఫంక్షన్ హాల్, లైటింగ్, డీజే, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ప్రీ వెడ్డింగ్ షూట్, మెహందీ, సంగీత్, హల్దీ.. ఇలా వారం రోజుల హంగామా! పెళ్లికి ముందే లక్షలు ఖర్చు అవుతున్నాయి. ఫంక్షన్ హాల్ కు 2 లక్షలు, డెకరేషన్ కు 3 లక్షలు, ఫోటోగ్రఫీకి లక్షన్నర, వంటలకు 5 లక్షలు, బట్టలు, నగలకు 10 లక్షలు.. ఇలా లెక్క వేసుకుంటూ పోతే పెళ్లి ఖర్చు 20 లక్షలు దాటేస్తోంది.

సమాజంలో తమ పరువు, ప్రతిష్ఠ కోసం అప్పులు చేసి మరీ హంగులు, ఆర్భాటాలు ప్రదర్శిస్తున్నారు. "వాళ్ల అమ్మాయి పెళ్లికి 50 లక్షలు పెట్టారు, మనం 20 లక్షలు పెట్టకపోతే పరువు పోతుంది" అనే ఆలోచనతో చాలామంది తమకున్న ఆస్తిని తాకట్టు పెట్టి, అప్పులు చేసి మరీ పెళ్లిళ్లు చేస్తున్నారు. పొలం తాకట్టు పెట్టిన వారున్నారు, ఇల్లు తాకట్టు పెట్టిన వారున్నారు, బంగారం తాకట్టు పెట్టిన వారున్నారు. పెళ్లి రోజు అందరూ "ఎంత బాగా చేశారు" అని పొగడుతారు. కానీ మరుసటి రోజు నుంచి అప్పుల వారు ఇంటి ముందు నిలబడతారు.

పెళ్లి అయ్యాక మిగిలేది జ్ఞాపకాలు కాదు, తీర్చలేని అప్పులు అని చాలామంది ఆలస్యంగా తెలుసుకుంటున్నారు. చివరకు ఆ అప్పులు తీర్చలేక కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భార్యాభర్తల మధ్య గొడవలు, మనశ్శాంతి లేకపోవడం, పిల్లల చదువులకు డబ్బు లేకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంట సంతోషంగా ఉండాల్సిన సమయంలో అప్పుల గొడవలతో జీవితం మొదలవుతోంది. ఇది ఎంత బాధాకరమో ఆలోచించాలి.

ఒకరిని చూసి మరొకరు.. ఇదే పెద్ద జబ్బు!

ఇప్పుడు సమాజంలో అతిపెద్ద జబ్బు "చూసి నేర్చుకోవడం" కాదు, "చూసి పోటీ పడటం". పక్కవాడు కారు కొన్నాడని తానూ కారు కొనడం, పక్కవాడు పెద్ద ఇల్లు కట్టాడని తానూ ఇల్లు కట్టడం, పక్కవాడు ఐఫోన్ కొన్నాడని తానూ ఐఫోన్ కొనడం.. తన జేబులో డబ్బు ఉందా, లేదా అని ఆలోచించకుండా అప్పు చేసి మరీ కొంటున్నారు.

పక్కవాడు నెలకు లక్ష సంపాదిస్తున్నాడో, 20 వేలు సంపాదిస్తున్నాడో తెలియదు. కానీ వాడు కొన్నాడని మనం కూడా కొనాలి అనే ఆలోచనతో ఈఎంఐల మీద, లోన్ల మీద వస్తువులు కొంటున్నారు. కారుకు ఈఎంఐ, ఫోన్‌కు ఈఎంఐ, ఫ్రిడ్జ్‌కు ఈఎంఐ, టీవీకి ఈఎంఐ.. ఇలా జీతం రాగానే సగం ఈఎంఐలకే పోతోంది. మిగిలిన డబ్బుతో ఇల్లు గడవడం కష్టమైపోతోంది.

సోషల్ మీడియా ఈ పోటీని మరింత పెంచేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో, ఫేస్‌బుక్‌లో ఇతరుల హంగు ఆర్భాటాలు చూసి తాము కూడా అలా ఉండాలని అనుకుంటున్నారు. రీల్స్ కోసం, ఫోటోల కోసం అప్పులు చేసి మరీ ఖర్చు పెడుతున్నారు. కానీ ఆ రీల్స్ 30 సెకన్లే ఉంటాయి, అప్పు మాత్రం 30 నెలలు వెంటాడుతుందని మర్చిపోతున్నారు. ఇతరుల సంతోషాన్ని చూసి మనం బాధపడటం, ఇతరుల జీవితాన్ని చూసి మన జీవితాన్ని తక్కువ చేసుకోవడం ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది.

పుట్టినరోజు, బారసాల, సీమంతం కూడా లక్షల ఖర్చే!

ఇది కేవలం పెళ్లిళ్లకే పరిమితం కాలేదు. పుట్టినరోజు, బారసాల, సీమంతం, గృహప్రవేశం, పదవ తరగతి పాసైన పార్టీ, ఉద్యోగం వచ్చిన పార్టీ.. ప్రతి చిన్న వేడుకకు ఇప్పుడు లక్షల ఖర్చు అవుతోంది. పిల్లాడి పుట్టినరోజుకు కేక్ కట్ చేస్తే చాలనే రోజులు పోయాయి. ఇప్పుడు థీమ్ డెకరేషన్, డీజే, రిటర్న్ గిఫ్ట్, ఫోటోగ్రాఫర్ అంటూ 2 లక్షలు ఖర్చు చేస్తున్నారు.

"మా పక్కింటి వాళ్లు పుట్టినరోజుకు 1 లక్ష పెట్టారు, మనం 2 లక్షలు పెట్టాలి" అనే పోటీ చిన్న పిల్లల వేడుకల్లో కూడా వచ్చేసింది. ఈ పోటీలో పిల్లలకు ఏం నేర్పుతున్నాం? డబ్బు ఉంటేనే గొప్ప అని నేర్పుతున్నాం. కానీ డబ్బు ఎలా సంపాదించాలో, ఎలా పొదుపు చేయాలో నేర్పడం లేదు.

అధిక వడ్డీలకు అప్పులు.. చిట్టి ఫైనాన్స్ సంస్థల వద్ద క్యూ!

మరికొందరు చిట్టీలు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, చిట్టి వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని అవసరాలకు వినియోగిస్తున్నారు. బ్యాంకులో లోన్ రాదని తెలిసి ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర నెలకు 3 రూపాయలు, 5 రూపాయల వడ్డీకి డబ్బులు తెస్తున్నారు. కొన్ని చోట్ల రోజు వడ్డీ కూడా నడుస్తోంది. మొదట్లో తేలికగా అనిపించినా, వడ్డీ మీద వడ్డీ పెరిగి అసలు కంటే వడ్డీయే ఎక్కువైపోతోంది. లక్ష రూపాయలు అప్పు తీసుకుంటే, ఏడాదికి 36 వేలు వడ్డీ కట్టాలి. రెండేళ్లలో వడ్డీయే 72 వేలు అవుతుంది. అసలు తీర్చకుండా వడ్డీ మాత్రమే కడుతూ జీవితం గడిచిపోతోంది. తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించలేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి. కొంతమంది అప్పులు తీర్చడానికి మళ్లీ వేరే చోట అప్పు చేస్తున్నారు. ఇలా అప్పుల చక్రంలో ఇరుక్కుపోతున్నారు.

చిట్టి ఫైనాన్స్ సంస్థలు కూడా సంక్షోభంలో!

ఇది కేవలం ప్రజల సమస్య మాత్రమే కాదు. కొన్నిచోట్ల చిట్టి ఫైనాన్స్ సంస్థలు సైతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజలు చిట్టీలు కట్టడం ఆపేయడం, తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించకపోవడంతో ఫైనాన్స్ సంస్థలు కూడా ఇబ్బందులు పడుతున్నాయి.

ఒకరు డబ్బు కట్టకపోతే, మరొకరికి ఇవ్వాల్సిన డబ్బు ఆగిపోతోంది. దీంతో చిట్టీ వేసిన వారు కూడా నష్టపోతున్నారు. కొన్ని ఫైనాన్స్ సంస్థలు మూతపడే పరిస్థితికి వచ్చాయని తెలుస్తోంది. చిట్టీ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులు కట్టిన వారికి తిరిగి డబ్బులు ఇవ్వకుండా ఫైనాన్స్ యజమానులు పారిపోయిన ఘటనలు కూడా చాలా చోట్ల జరుగుతున్నాయి. దీంతో ప్రజల్లో భయం పెరుగుతోంది. ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి వచ్చింది.

పెద్దల మాట.. ఆలోచించి ఖర్చు చేయండి!

ఆర్థిక నిపుణులు, పెద్దలు చెబుతున్న మాట ఒక్కటే. ఉన్నంతలో సంతోషంగా బతకండి. ఇతరులను చూసి పోటీ పడకండి. పెళ్లి, వేడుకలు సాదాసీదాగా చేసుకున్నా, అందరూ సంతోషిస్తారు. పరువు, ప్రతిష్ఠ అనేది ఖర్చులో కాదు, మనసులో ఉంటుంది. మనం ఎంత మంచిగా మాట్లాడుతాం, ఎంత మర్యాదగా చూసుకుంటాం అనేదే నిజమైన పరువు. లక్షలు ఖర్చు పెట్టి చేసిన పెళ్లిని అందరూ ఒక వారం గుర్తుంచుకుంటారు. కానీ మంచి మనసుతో చేసిన పెళ్లిని జీవితాంతం గుర్తుంచుకుంటారు.

అప్పు చేసి హంగులు చేస్తే ఒక్క రోజు అందరూ పొగుడుతారు, కానీ ఆ తర్వాత సంవత్సరాల తరబడి అప్పుల బాధ వెంటాడుతుంది. అందుకే ఆడంబరాలకు పోకుండా, అవసరానికి తగ్గట్టు ఖర్చు చేయాలని, పొదుపు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

మీ సంపాదనలో 10 శాతం అయినా పొదుపు చేస్తే భవిష్యత్తులో ఇబ్బంది ఉండదని, అప్పు చేయాల్సిన అవసరం రాదని అంటున్నారు. హంగు ఆర్భాటాల కంటే పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ భవిష్యత్తు ముఖ్యమని గుర్తుచేస్తున్నారు. పెళ్లికి 20 లక్షలు పెట్టే బదులు, ఆ డబ్బును పిల్లల పేరు మీద బ్యాంకులో వేస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని సూచిస్తున్నారు. ఉన్నంతలో తృప్తిగా బతకడమే నిజమైన సంపద అని పెద్దలు చెబుతున్నారు.

వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై వ్యాపారులతో సమావేశం

- ప్రభుత్వ నిబంధనల మేరకు పన్ను తగ్గింపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తాం

- - జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు నవంబర్ 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి : గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వాణిజ్య భవనాల యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య భవనాల ఆస్తి పన్నును యూనిట్‌కు 30 పైసలుగా నిర్ణయించడంతో గతంలో చెల్లించిన ఆస్తి పన్ను కంటే ప్రస్తుతం భారీగా పెరిగిందని పలువురు వ్యాపారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పన్ను పెంపు వల్ల తమపై అదనపు భారం పడుతోందని, పన్ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాలకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కమిషనర్ నిబంధనలు, జీవో నెం. 230, తేదీ 11.12.2020 ప్రకారం క్యాపిటల్ వాల్యూ నిర్ణయించబడిందని, దానికి అనుగుణంగానే వాణిజ్య భవనాల ఆస్తి పన్ను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. నివాస భవనాల ఆస్తి పన్నులో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వల్ల ఆయా ప్రాంతాలను బట్టి క్యాపిటల్ వాల్యూ కూడా అప్‌డేట్ అవుతుందని తెలిపారు. వాణిజ్య భవనాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఆస్తి పన్ను తగ్గింపునకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, మున్సిపల్ కమిషనర్ సంపత్, మేనేజర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వాణిజ్య భవనాల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'అక్షరకృషి గ్రంథాలయం' ప్రారంభం

" దేవాన్ పల్లి గడ్డ రేపటి పరిశోధనలకు అడ్డాగా మారాలి" : ఎబిపిఎస్ జాతీయ అధ్యక్షులు ఎం.ఎస్.ఆర్. ప్రబోధ సుమేర్





హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) :జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ అందించాలనే సదుద్దేశంతో రాష్ట్రం లోని నిజామాబాద్, భీమ్గల్ మండలం, దేవాన్ పల్లి గ్రామంలో అఖిల భారత ప్రబోధ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ (ఎబిపిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అక్షరకృషి గ్రంథాలయం "దేవాన్ పల్లి జ్ఞానాలయం" ని మంగళవారం గ్రామ ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంబించారు. ఆర్మూర్ ఎం.జె ఆసుపత్రి అధినేత డాక్టర్ బి. మధుశేఖర్ ముఖ్య అతిథిగా, ఎబిపిఎస్ జాతీయ అధ్యక్షుడు నిర్వాహకుడు ఎం. ఎస్. ఆర్. ప్రబోధ సుమేర్, గ్రామస్థులు, యువత సమక్షంలో ఈ గ్రంథాలయాన్ని ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోప్రబోధ సుమేర్ మాట్లాడుతూ, అందరికీ సమానమైన విద్యను అందించడమే తన లక్ష్యమని, "తన దేవాన్ పల్లి గడ్డ రేపటి పరిశోధనలకు అడ్డాగా మారాలని అందు కోసం తాను ఎప్పటికీ కృషి చేస్తూ అందరికీ అండగా ఉంటానని తెలిపారు. అందరం ఐక్యతతో, స్నేహభావంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం" అన్నారు. యువ, డైనమిక్ సర్పంచ్ శేఖర్ , ఉప సర్పంచ్ గంగా శైలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని సుమేర్ ప్రశంసించారు. తరగతి గదినే ఆపరేషన్ థియేటర్గా మార్చిన స్ఫూర్తిప్రదాత డాక్టర్. మధుశేఖర్ ను కొనియాడుతూ, దేవాన్ పల్లి ప్రజలకు ఎం.జె ఆసుపత్రిలో ఉచిత ఓపీ, తక్కువ ఫీజుతో వైద్యం అందించాలని ఈ సందర్భంగాసుమేర్ కోరారు. ఈ గ్రంథాలయం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్. బి. మధుశేఖర్ హాజరై ప్రసంగిస్తూ, "సుమేర్ పనులు, మాటలు వింటుంటే 25 ఏళ్ల క్రితం నన్ను నేను చూసుకున్నట్లు ఉందన్నారు. ఇంతటి గొప్ప ఆశయాలున్న సుమేర్ ను కన్న తల్లిదండ్రులకు తన ధన్యవాదాలు తెలుపుతూ, 'గ్రంథాలయం' ఏర్పాటు గ్రామానికే కొత్త వెలుగు, ఇతర గ్రామాలకు ఆదర్శం అని అభినందించారు. సుమేర్ జ్ఞానాన్ని అందిస్తే,తాను వైద్యాన్ని అందిస్తానని ప్రకటించారు. దేవాన్ పల్లి నుండి ఎవరు ఎం.జె ఆసుపత్రికి వచ్చిన ఉచిత ఓపీ తోపాటు ఆపరేషన్లు, ఇతర చికిత్సలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తామని హామీ ఇచ్చారు. దేవాన్ పల్లి గ్రామ సర్పంచ్ శేఖర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, మన గ్రామంలో ఎలాంటి డ్రగ్స్ (మత్తుపదార్థాలు) లేవని, ఇదే ఆదర్శ వాతావరణాన్ని చివరి వరకు కొనసాగిస్తూ మద్యం, డ్రగ్స్ రహిత గ్రామంగా నిలుపుకుందామని పిలుపునిచ్చారు. గ్రంథాలయాన్ని స్థాపించిన ప్రబోధ సుమేరకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, విద్య, వైద్యం, సంక్షేమానికి తన పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.ఉప సర్పంచ్ గంగా శైలు మాట్లాడుతూ, ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యేనని, సుమేర్ ఊరి కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దాత్రిక మహిపాల్ మాట్లాడుతూ, సుమేర్ ను అభినందిస్తూ, రాజకీయాల కంటే విద్య, వైద్యం అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ నూతన గ్రంథాలయం కోసం 'ఓపెన్ హౌస్' వ్యవస్థాపకులు డాక్టర్ సూర్యప్రకాష్ రూ. 23,000 విలువైన స్టడీ టేబుల్స్ లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవాన్ పల్లి ప్రబోధ ట్రస్ట్ అధ్యక్షులు రామావత్ వెంకటేష్, బొడ్డు గంగాధర్, విడిసి చైర్మన్ ఉషన్న, వైస్ చైర్మన్ స్వామి, యంగ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ బృందం, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ప్రాజెక్ట్ ఆఫీసర్



ములుగు నవంబర్ 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలను సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు సంపత్‌ను, ఉపాధ్యాయులను, విద్యార్థులను ముఖ గుర్తింపు ద్వారా హాజరు వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత, పట్టిక ప్రకారం భోజనం, విద్యార్థుల చదువులో పురోగతి, పాఠ్య ప్రణాళిక, ఉపాధ్యాయ దినచర్య పుస్తకం, విద్యార్థుల దుస్తులు, ధన సంస్థ వివరాలను సరిచేయాలని సూచించారు. అనంతరం పలు తరగతుల విద్యార్థులను చదవడం, రాయడం, లెక్కలు చేయడం, అర్థం చేసుకోవడంలో పరీక్షించి అభినందించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఉప విభాగ పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా పోలీసు అధికారి



ములుగు నవంబర్ 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి : వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీసు అధికారి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ములుగు ఉప విభాగ పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, కేసుల వివరాలు, స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఉప విభాగ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఉప విభాగ అధికారి నలువాలా రవీందర్‌తో పాటు పస్రా, ములుగు, వెంకటాపూర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విజయ గణపతి దేవాలయ కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలి

- భక్తుల్లో అధిక శాతం మహిళలే.. నిర్వహణలో మాత్రం ప్రాతినిధ్యం కరువు

- త్వరలో భర్తీ చేయనున్న డైరెక్టర్ పదవుల్లో అవకాశం ఇవ్వాలి

- ఈసీ నగర్ మహిళా సంఘం కార్యదర్శి సి.హెచ్. పద్మిని డిమాండ్





కాప్రా/ఓ.యు. నవంబర్ 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : చర్లపల్లి ఈసీ నగర్‌లోని విజయ గణపతి దేవాలయ నిర్వహణ కమిటీలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఈసీ నగర్ మహిళా సంఘం కార్యదర్శి సి. హెచ్. పద్మిని డిమాండ్ చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మహిళలే ఉన్నప్పటికీ, నిర్వహణ కమిటీలో వారికి స్థానం కల్పించకపోవడం విచారకరమన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా పార్లమెంటు చట్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కనీసం ఈ.సీ.నగర్‌లోని ఇతర సంఘాలు, సంస్థలను ఆదర్శంగా తీసుకుని దేవాలయ కమిటీలోనూ మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించాలన్నారు. ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీలో ఇద్దరు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, వెల్ఫేర్ కమిటీలోనూ మహిళలకు అవకాశాలు ఇచ్చారని తెలిపారు. అలాంటప్పుడు విజయ గణపతి దేవాలయ కమిటీలో మాత్రమే మహిళలకు స్థానం లేకపోవడం సమంజసం కాదన్నారు. విజయ గణపతి దేవాలయ ఎన్నికల సమయంలో ఎన్నికల కన్వీనర్‌ను కలిసి మహిళలకు కూడా నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని కోరినప్పటికీ, మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో భర్తీ చేయనున్న డైరెక్టర్ పదవుల్లోనైనా మహిళలకు అవకాశం కల్పించాలని కోరారు. మహిళలను కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ఆలయ నిర్వహణ, అభివృద్ధి, నిర్ణయాత్మక బాధ్యతల్లోనూ భాగస్వాములను చేయాలని సూచించారు. మహిళలు సేవ చేయడానికి మాత్రమే అర్హులు, నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికి అర్హులు కారన్నట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. విజయ గణపతి దేవాలయ కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, డైరెక్టర్ పదవుల్లోనూ తగిన అవకాశాలు ఇవ్వాలని సి. హెచ్. పద్మిని డిమాండ్ చేశారు.

1,100 మంది విద్యార్థులతో 'ఖేలో జీతో 2026' సంబరాలు!

- 27 పాఠశాలల భాగస్వామ్యం.. విజేతలకు నగదు..!

- బహుమతులు, పతకాలు.. విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు





కాప్రా/ఓ.యు.నవంబర్ 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, ప్రతిభను ప్రోత్సహించేందుకు రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అంతర్ పాఠశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నారు. 'ఖేలో జీతో' పేరుతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయి. మేడ్చల్ జిల్లాలోని 27 పాఠశాలలకు చెందిన సుమారు 1,100 మంది విద్యార్థులు ఇందులో పాల్గొననున్నారు.

వివిధ విభాగాల్లో పోటీలు..

బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, క్విజ్, నృత్యం, గానం తదితర పోటీలు నిర్వహించనుండగా, బాలురకు ప్రత్యేకంగా క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా, సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేలా పోటీలను రూపొందించారు. ఆయా విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.2,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,500, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,000 నగదు బహుమతులు అందజేయనున్నారు. విజేతలకు పతకాలు, పాఠశాలలకు షీల్డులు ప్రదానం చేయడంతో పాటు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ప్రత్యేక కప్ అందజేయనున్నారు.

విద్యార్థుల సౌకర్యాలకు పెద్దపీట..

ఈ సందర్భంగా రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రేపాక సత్యనారాయణ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంచినీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్లు వంటి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) నుంచి అధిక సంఖ్యలో వాలంటీర్లను నియమించడంతో పాటు, క్రీడా కోచ్‌ల పర్యవేక్షణలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యార్థుల సౌకర్యాలు, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

14న బహుమతి ప్రదానోత్సవం..

ఈ నెల 12, 13 తేదీల్లో క్రీడాలి పోటీలు నిర్వహించనుండగా, 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు బహుమతి ప్రదానోత్సవం, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మౌలాలి హెచ్‌బీ కాలనీలోని మొదటి ఫేజ్ ప్లే గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. విద్యార్థులకు క్రీడలు, చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 12 తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు, అదేవిధంగా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అదేవిధంగా మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి లో మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు, తెలకపల్లి మండల కాంప్లెక్స్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సూచనలు చేశారు కార్యక్రమంలో,మార్కెట్ చైర్మన్ రమణారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, గ్రామాల సర్పంచులు రుక్సానా బేగం,శిరీష,ఉప సర్పంచి బాలగౌడ్, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో తరుణ్,కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఈఎస్ఐసీ పీజీ వైద్యుల వినతి..!



కాప్రా / ఓ.యు.నవంబర్ 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కంపల్సరీ సర్వీస్ బాండ్ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించాలని ఈఎస్ఐసీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, సనత్‌నగర్‌కు చెందిన 20232026 బ్యాచ్ పీజీ వైద్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు గురువారం మంత్రికి డాక్టర్ ప్రవల్లిక రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈఎస్ఐసీలో ఇప్పటికే ఏడాది పాటు సంస్థాగత సేవ చేయాల్సిన నిబంధన ఉన్నందున, ఆ సేవను తెలంగాణ ప్రభుత్వ ఒక సంవత్సరం కంపల్సరీ సర్వీస్ బాండ్‌కు పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. అదనపు రాష్ట్ర సర్వీస్ నుంచి మినహాయింపు ఇవ్వడంతో పాటు, ఒరిజినల్ సర్టిఫికెట్ల విడుదలకు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో శాశ్వత రిజిస్ట్రేషన్‌కు అవసరమైన ఎన్ఓసీ జారీ చేయాలని కోరారు.గతంలో 2021 బ్యాచ్ ఈఎస్ఐసీ పీజీ వైద్యులను రాష్ట్ర సర్వీస్ కౌన్సెలింగ్ నుంచి మినహాయించగా, 2022 బ్యాచ్‌కు రెండు చోట్ల కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించడంతో గందరగోళం నెలకొందని వివరించారు. త్వరలో సీనియర్ రెసిడెన్సీ, రాష్ట్ర సర్వీస్ బాండ్ కేటాయింపులు జరగనున్న నేపథ్యంలో సకాలంలో నిర్ణయం తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి అధికారులతో సంప్రదించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు

వనపర్తిలో ప్రెస్ క్లబ్ శంకుస్థాపనకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దూరం

- వివాదాస్పద స్థలంలో ఏకపక్ష కార్యక్రమాలు చేపట్టడాన్ని ఖండిస్తున్నాం

- ప్రస్తుత ప్రెస్ క్లబ్ కమిటీ వారి వ్యక్తిగతమే.. అందరు జర్నలిస్టులకు సంబంధం లేదు

- త్వరలో అన్ని సంఘాలను కలుపుకొని ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

- టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా నాయకుల స్పష్టీకరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : వనపర్తి పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం వివాదాస్పదంగా ఉన్న నేపథ్యంలో.. అక్కడ నిర్వహించనున్న భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలకు తాము పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా నాయకులు స్పష్టం చేశారు. జర్నలిస్టులందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఒకరిద్దరు వ్యక్తులు ప్రెస్ క్లబ్ పేరుతో ఏకపక్షంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నించడం సరైన విధానం కాదని వారు మండిపడ్డారు.జర్నలిస్టు సంఘాల సమన్వయం, అందరి ఆమోదం లేకుండా ప్రెస్ క్లబ్ పేరుతో చేపడుతున్న ఏకపక్ష చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. 'సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్' పేరుతో కొంతమంది కలిసి రిజిస్ట్రేషన్ చేసుకున్న సంస్థ కేవలం వారి వ్యక్తిగతం మాత్రమేనని, దానికి అందరు జర్నలిస్టులకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. ఇప్పటికే వనపర్తిలో రెండు ప్రెస్ క్లబ్‌లు ఏర్పాటయ్యాయని, భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

ప్రభుత్వ నిధుల మంజూరుపై హర్షం.. ప్రత్యామ్నాయ స్థలానికి డిమాండ్


ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అందుకు జర్నలిస్టుల పక్షాన రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేని ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేసి భవన నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు. గతంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ఎదురైన పరిణామాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ భవనం జర్నలిస్టులందరికీ ఉపయోగపడేలా ఉండాలే తప్ప, భవిష్యత్తులో వివాదాలకు కేంద్రంగా మారకూడదని స్పష్టం చేశారు. జర్నలిస్టులందరికీ ఆమోదయోగ్యమైన స్థలాన్ని ఎంపిక చేసి, అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో చర్చించి, అందరి భాగస్వామ్యంతో భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించవద్దని, ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టులను రాజకీయాలకు పావులుగా వాడుకోవద్దని హెచ్చరించారు. జిల్లాలో 350కి పైగా సభ్యత్వాలు, వనపర్తి పట్టణంలో వందకు పైగా సభ్యత్వాలు కలిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘం తరపున ఈ స్పష్టీకరణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా అధ్యక్షుడు మాధవ రావు, జిల్లా కార్యదర్శి బి. రాజు, కోశాధికారి మన్యం, పట్టణ అధ్యక్షుడు అరుణ్ రాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, కోశాధికారి సురేష్, సీనియర్ పాత్రికేయులు నాగేంద్రం చారి, ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్యాశాఖ జిల్లా ఇన్‌చార్జిగా ఏ. పురుషోత్తం బాధ్యతల స్వీకరణ



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ జిల్లా ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన ఏ. పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకం గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఏ. పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు ఖూూూూ నవ భారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజల్లో విద్య పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్లు ఏ. సత్యనారాయణమూర్తి, ఎం. సుమన్ తదితరులు పాల్గొని నూతన జిల్లా ఇన్‌చార్జి ఏ. పురుషోత్తంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

GKS హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి.నవంబర్ 12: (విజన్ ఆంధ్ర) : గచ్చిబౌలి, స్ట్రీట్ నంబర్ 3లో నూతనంగా ఏర్పాటు చేసిన +ఖూ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డాక్టర్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జీకేఎస్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ కి అభినందనలు తెలియజేస్తూ, ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. జీకేఎస్ హాస్పిటల్ మరింత అభివృద్ధి చెంది, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులూ, కార్యకర్తుల తదితరులు పాల్గొన్నారు

ఘనంగా 'లలిత సాయి ఆయిల్స్ యూనిట్' ప్రారంభం



మల్కాజిగిరి, నవంబర్ 12, విజన్ ఆంధ్ర: కాకతీయ నగర్ డివిజన్‌లో 'లలిత సాయి ఆయిల్స్ యూనిట్' గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మల్కాజిగిరి డీసీపీ లక్ష్మి, ఎమరాల్డ్ స్వీట్స్ విజయరామ్, విమలక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న నేపథ్యం లో,సహజ సిద్ధమైన ఆహార పదార్థాలు, సంప్రదాయ పద్ధతుల్లో తయారయ్యే నూనెలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని తెలిపారు. కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ ప్రాధాన్యత, సంప్రదాయ పద్ధతుల్లో నూనెల తయారీ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి తెలియజేశారు. కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్‌తో ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని చెప్పారు. సాధారణంగా మార్కెట్లో లభించే శుద్ధి చేసిన నూనెలతో పోలిస్తే, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ తయారీ విధానం భిన్నంగా ఉంటుందని వివరించారు. విత్తనాలను అధిక ఉష్ణోగ్రతలకు గురిచేయ కుండా, యాంత్రిక పద్ధతిలో నూనెను వెలికి తీయడం దీని ప్రత్యేకత అన్నారు. దీని వల్ల విత్తనాల్లోని సహజమైన సువాసన, రుచి, యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్లు, సహజ పోషక భాగాలు మెరుగ్గా ఉంటా యన్నారు. కుసుమ నూనె, నువ్వుల నూనె, వేరుశెనగ నూనె, కొబ్బరి నూనె, వంటి సంప్రదాయ నూనెలు మన ఆహార సంస్కృతిలో ఎంతో ముఖ్యమైనవి అన్నారు. సంప్రదాయ పద్ధతిలో తయారీతో నాణ్యమైన నూనెలను అందించాలనే లక్ష్యంతో సుజనారాజేష్, లలిత సాయి ఆయిల్స్ యూనిట్ ను ప్రారంభించారని, వారి వ్యాపారం మరింత అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు.

రైతులకు మెరుగైన సేవలు అందించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి

- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..

- ఘనంగా సాలూర సొసైటీ చైర్మన్ అల్లే రమేష్ బాధ్యతల స్వీకరణ..



నిజామాబాద్ (విజన్ ఆంధ్ర) రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడం ద్వారా సహకార సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బోధన్ డివిజన్ సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సాలూర మండల కేంద్రంలోని పెరక సంఘంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి హాజరైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నూతన చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. సొసైటీల ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, రుణాలు అందేలా చూడాలని సూచించారు. పాలకవర్గం సమన్వయంతో పనిచేసి సాలూర సొసైటీని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. రైతులు పంటలు వేసుకునేందుకు వీలుగా స్ప్రింకర్లు అందిస్తామన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, సహకరించిన డైరెక్టర్లకు, రైతులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, సొసైటీని లాభాల బాటలో నడిపిస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, గ్రామ సర్పంచ్ లావణ్య రవి, ఆయా సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యతే మన ఊపిరి...!!

- బొగ్గు బంగారమైతేనే సింగరేణికి భవిష్యత్తు

- ప్రతి కార్మికుడి చేతిలోనే సంస్థ మనుగడ

- నాణ్యత ప్రమాణాలకు జై కొట్టిన ఆర్జీ-1



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): నల్లబంగారం వెలికితీతలో తనకంటూ ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న సింగరేణి, నేడు మారుతున్న మార్కెట్ సవాళ్లను ఎదుర్కొంటూ సరికొత్త సంకల్పంతో ముందడుగు వేస్తోంది. "ఉత్పత్తి ఎంత చేశామన్నదే కాదు.. ఎంత నాణ్యమైన బొగ్గును అందించామన్నదే నేడు మన ఉనికికి కొలమానం" అంటూ రామగుండం ఏరియా-1 కార్మిక లోకం ఒక్కటైంది. గురువారం ఆర్జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో క్వాలిటీ విభాగం ఆధ్వర్యంలో "బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2026" (నవంబర్ 12 నుండి 18 వరకు) అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం జె. వెంకటరమణ క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఉద్యోగులందరికీ అవగాహన కరపత్రాలను అందించి, "నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు" అంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

క్వాలిటీ ఉంటేనే కస్టమర్ మన వెంటే
: ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్

ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. "నేటి పోటీ ప్రపంచంలో వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకోవడమే మన ముందున్న అసలైన సవాలు. గనుల్లో బొగ్గును వెలికితీసేటప్పుడే బండ, మట్టి, షేల్ లేయర్లను వేరు చేస్తే.. మన బొగ్గుకు మార్కెట్లో తిరుగుండదు" అని స్పష్టం చేశారు. జిడికె-2ఏ భూగర్భ గనిలో షేల్ లేయర్‌ను వేరు చేస్తూ సాధించిన నాణ్యతను, అలాగే జిడికె-1 ఇంక్లైన్‌లో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి వల్ల స్థానిక కొనుగోలుదారులు పోటీపడి మరీ రోజుకు 500 టన్నుల బొగ్గును కొనుగోలు చేస్తున్న తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సూపర్‌వైజర్ నుండి షావెల్ ఆపరేటర్ వరకు ప్రతి ఒక్కరూ 'ఇది నా సంస్థ' అనే బాధ్యతతో పనిచేస్తే సింగరేణికి తిరుగులేదని పిలుపునిచ్చారు.



ప్రైవేటు పోటీకి నాణ్యతే సమాధానం
: క్వాలిటీ జీఎం వెంకటరమణ

ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం జె. వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రైవేటు సంస్థలు తక్కువ ధరలతో మార్కెట్‌ను ఆకర్షిస్తున్న తరుణంలో, మన వినియోగదారులను కాపాడుకోవడానికి మనకున్న ఏకైక ఆయుధం 'నాణ్యత' మాత్రమేనని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుండి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో నాణ్యతకు పెద్దపీట వేయాలని కోరారు.

అన్ని గనుల్లోనూ నాణ్యత నినాదం

వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఆర్జీ-1 పరిధిలోని జిడికే 1&3, 2&2ఏ, ఓసీ-5, జిడికే-11 ఇంక్లైన్ సహా అన్ని గనులు, విభాగాల్లో నాణ్యత ప్రతిజ్ఞలు, అవగాహన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కె. చంద్రశేఖర్, ఏజీఎం కాశీ విశ్వేశ్వరరావు, ఎస్ఓఎం (క్వాలిటీ) బ్రహ్మాజీ రావు, డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మి బాయి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఇతర అధికారులు మోహన్ రావు, కర్ణ, వేణు, సురేష్, సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఏఐటీయూసీ ప్రతినిధి ఇజ్జగిరి రాజుతో పాటు పెద్ద సంఖ్యలో అధికారులు, కార్మికులు పాల్గొని తమ నిబద్ధతను చాటుకున్నారు.

భూముల రీసర్వేను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

- మాడాపూర్, వెల్గటూర్ లో రీసర్వే ప్రక్రియ పరిశీలన



నిజామాబాద్, నవంబర్ 12 :(విజన్ ఆంధ్ర) రైతులు, భూ యజమానుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం మాదాపూర్, మెండోరా మండలం వెల్గటూర్ లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రోవర్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు, పట్టాదార్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రతిరోజు సగటున 30 ఎకరాల చొప్పున సర్వేను నిర్వహిస్తూ, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే, తమ దృష్టికి తేవాలన్నారు. రీ సర్వే వేగవంతానికి అదనంగా అవసరమైన రోవర్ యంత్రాలను సమకూరుస్తామని అన్నారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణలో అలసత్వానికి తావిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమి హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ హద్దు, ప్రభుత్వ భూమి, పట్టా భూములకు సంబంధించిన పూర్తి వివరాలు రీసర్వే ఆధారంగా పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహిస్తూ, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వేగంగా పరిష్కరించాలన్నారు. రీసర్వే విషయంలో రైతులకు, భూ యజమానులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామ సభలు

- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

- అమరచింత, మదనాపూర్ మండలాల్లో శుక్రవారం ప్రారంభం

- స్వయంగా హాజరుకానున్న అదనపు కలెక్టర్, ఆర్డీఓ



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లాలో భూముల సమగ్ర రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో 9(2) నోటీసులపై వచ్చిన అభ్యంతరాలు, ఇతర భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తెలిపారు. మొదటి విడతగా అమరచింత మండలం చింతరెడ్డిపల్లి, మదనాపూర్ మండలం అమరావతి నగర్ గ్రామాల్లో ఈ సభలు చేపట్టనున్నారు. రీ-సర్వే అనంతరం జారీ చేసిన 9(2) నోటీసులపై రైతులు, భూ యజమానుల నుంచి వచ్చిన అభ్యంతరాలను శుక్రవారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ఈ ప్రత్యేక గ్రామ సభల్లో పరిశీలించనున్నారు. అంతేకాకుండా, గ్రామాల్లో నెలకొన్న ఇతర భూ సమస్యలపై రైతులు, భూ యజమానులతో నేరుగా చర్చించి తక్షణ పరిష్కార మార్గాలను చూపనున్నారు.

అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ : ఈ గ్రామ సభలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం స్వయంగా హాజరుకానున్నారు. రైతులు, భూ యజమానుల నుంచి నేరుగా అభ్యంతరాలు, సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

రైతులకు విజ్ఞప్తి : చింతరెడ్డిపల్లి, అమరావతి నగర్ గ్రామాల ప్రజలు, రైతులు, భూ యజమానులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జరిగే గ్రామ సభలకు పెద్ద సంఖ్యలో హాజరై, తమ భూ సమస్యలు మరియు అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వనపర్తి పట్టణ అభివృద్ధిలో రోడ్ల విస్తరణ కీలకం..

- పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 12(విజన్ ఆంధ్ర) : వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో రోడ్ల విస్తరణ అత్యంత కీలకమని వనపర్తి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



పొట్టి శ్రీరాములు చౌరస్తా వద్ద పరిశీలన

పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తా వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మెరుగైన రహదారి సదుపాయాలే లక్ష్యంగా..

భవిష్యత్తులో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా పట్టణంలో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు, వ్యాపారులు మనస్ఫూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కదిరె రాములు, స్థానిక కౌన్సిలర్ రవి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బ్రహ్మచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విబీజీ రాంజీ పనుల వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ సమీక్ష

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు

- నీటి సంరక్షణ, చేయూత పింఛన్ల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో వివిజి రాంజీ పనుల అమలులో వేగం పెంచి, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిజి రాంజీ పనులు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు పకడ్బందీ ఏర్పాట్లు

నవంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులైన లబ్ధిదారుల వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో సేకరించి, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సూచించారు. పథకం అమలు విధానం, అర్హతలు, దరఖాస్తుల సేకరణపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, చెరువుల పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చేయూత పింఛన్ల పంపిణీలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ అమ్జాద్ బాషా, డీఆర్డీఓ ఉమాదేవి, జెడ్పీ సీఈఓ యాదయ్య, సీపీఓ హరికృష్ణ, డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ పీడీ విఠోభా, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుమనోహరంగా సాగిన "నృత్య సమాగం ఫెస్టివల్ "



హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ సాంస్కృతిక సంస్థ "నృత్యధామ్ " ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నృత్యోత్సవం 'నృత్య సమాగం ఫెస్టివల్ -2026', ఆహూతులకు కనువిందు చేసింది. రవీంద్రభారతి, మెయిన్ హాల్ హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం నేత్రపర్వంగా సాగిన ఈ కార్యక్రమంలో వివిధ నృత్య అకాడమీలలో నృత్యాన్ని నేర్చుకుంటున్న విద్యార్థులు ఎంతో సృతిపక్వంగా, లయబద్ధంగా, భావ, రాగ, తాళాలకు అనుగుణంగా చక్కటి నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు ప్రొఫెసర్ భగవతుల సేతురామ్, ప్రముఖ భరతనాట్యం నాట్యాచార్యురాలు గురువు డాక్టర్. రాజేశ్వరి సాయినాథ్ పాల్గొని 'నృత్యధామ్' నిర్వాహకుల తరపున ఒడిస్సీ డ్యాన్స్ ఎక్స్‌పోనెంట్, గురువు పద్మశ్రీ డాక్టర్. అరుణా మొహంతికి 'నృత్య సమాగం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను' ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. అద్భుతంగా నృత్యంశాలను ప్రదర్శించిన ఆకట్టుకున్న నృత్య కళాకారులకు, చిన్నారులకు అతిథులు ఈ సందర్భంగా మొమెంటోలను, ప్రశంశా పత్రాలను అందజేసి శుభాభినందనలు తెలిపారు. సుమనోహరంగా సాగిన ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్య గురువు బాలాజీ కుమార్ దొడ్డ తన విద్యార్థులతో కలిసి అద్భుతమైన అభినయంతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ, గురు శిష్య పరంపరను ప్రతిబింబించేలా వివిధ నృత్యాంశాలను ఎంతో నయనానందకరంగా ప్రదర్శించారు. ముఖ్యంగా 'శివాష్టకం' నృత్యాంశంలో చక్కటి ప్రతిభను కనపరిచిన కుమారి మాన్య, కుమారి హంసిని, ఇతర కళాకారులు నేత్రానందంగా ప్రదర్శించి అందరి ప్రశంశలను అందుకున్నారు.

సీసీ రోడ్ల పనులు వేగవంతం చేయాలి - కమిషనర్



ములుగు నవంబర్ 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీవంతరావుపల్లి, గణేష్ లాల్ పల్లిలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి, నిర్దేశిత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

దేవేందర్ కుటుంబానికి అండగా లక్ష్మణ్ బాబు



ములుగు, నవంబర్ 12: సోషల్ మీడియా వారియర్ ముసిపెద్ది దేవేందర్ పై పెట్టిన అక్రమ కేసును బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఖండించారు. దేవేందర్ స్వగ్రామం పంచోతుకులపల్లికి వెళ్లి, ఆయన వృద్ధ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యకర్తల గొంతు నొక్కేందుకు కేసులు పెడితే ఊరుకోమని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట కాసిందేవ్ పేట సర్పంచ్ నిరోషా అమర్ సింగు, తదితర నాయకులు ఉన్నారు.

పెంచిన పన్నులు తగ్గించాలి - బీజేపీ



ములుగు నవంబర్ 12. ;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు మున్సిపాలిటీలో భువన్ సర్వే పేరుతో 800 శాతం వరకు పెంచిన ఇంటి, వాణిజ్య పన్నులను వెంటనే తగ్గించాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ పెంపును నిరసిస్తూ నవంబర్ 16 నుంచి చేపట్టనున్న 48 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆత్మకూరి క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం తదితరులు పాల్గొన్నారు. పన్నుల భారం అద్దెలు, ఫీజులు, ధరల రూపంలో ప్రజలపైనే పడుతుందని, పెంచిన పన్నులు తగ్గే వరకు పోరాటం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

వి.బి.జి. రామ్ జి పనులు వేగవంతం చేయాలి - కలెక్టర్



ములుగు నవంబర్ 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి : వి.బి.జి. రామ్ జి పథకం పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డాడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎంపీడీఓలతో సమీక్షించిన ఆయన, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం వద్దని, ప్రతి మండలంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.

ఓటు హక్కే కాదు, ఓటేయడం సామాజిక బాధ్యత - ప్రేమలత



ములుగు నవంబర్ 12 ;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఓటు హక్కు మాత్రమే కాదు, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరికీ ఓటు వేయడం సామాజిక బాధ్యత అని స్వీప్ నోడల్ అధికారి, డీడబ్ల్యూవో ఈపీ ప్రేమలత అన్నారు. ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదు, ఓటు ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, తప్పకుండా ఓటు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు శాతం పెంచేందుకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

దేవరకద్ర అభివృద్ధి పనులకు భూసేకరణ చేపట్టాలి

- కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



మహబూబ్‌నగర్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): దేవరకద్ర నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో చర్చించారు. ఈ సందర్భంగా దేవరకద్ర పట్టణంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని, స్టేడియం నిర్మాణం కోసం అదనంగా 3 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే చిన్నచింతకుంట జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలను చర్చించారు. భూత్పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే రోజుల్లో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రస్తావించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సానుకూలంగా స్పందించారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు మున్నూరు కాపు సంఘం ప్రతినిధుల కృతజ్ఞతలు!



నిజామాబాద్ నవంబర్12:(విజన్ ఆంధ్ర) : మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి, సంఘటిత శక్తికి కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బొబ్బిలి రామకృష్ణ, నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రత్నాకర్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు

అన్నపూర్ణ సేవా రథం ప్రచార పత్రాన్ని ప్రారంభించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ నవంబర్12:(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నపూర్ణ సేవా రథం ప్రచార పత్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అన్నపూర్ణ సేవా రథం ద్వారా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కుటుంబంలోని అప్పులను కోల్పోయి విషాదంలో ఉన్న సమయంలో అంతక్రియల కార్యక్రమానికి వచ్చే బంధుమిత్రులకు భోజనం ఏర్పాటు చేయడం అనే ఉద్దేశంతో సేవలు అందించాలనే సంకల్పం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్,తాటి ప్రసాద్,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు,జమీల్, సలీం,చింతల రవీందర్ గౌడ్, చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, రంగా రమేష్ గౌడ్,సునీల్ గౌడ్,బండారి శ్రీకాంత్, అరవింద్, బల్ల శ్రీనివాస్,ఉన్నారు.

చోరీ చేస్తూ తప్పించుకునేందుకు యత్నం..?

- జీజీహెచ్ పైనుంచి జారిపడి వ్యక్తి



నిజామాబాద్ నవంబర్12:(విజన్ ఆంధ్ర) : ఆస్పత్రిలో చోరీకి యత్నించిన ఓ వ్యక్తి నాల్గో అంతస్తు పైనుంచి జారి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది.

చోరీకి వచ్చి..!

ఆస్పత్రిలో రోగుల బంధువులు, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జీజీహెచ్‌లోని నాల్గో అంతస్తులో ఓ వ్యక్తి చోరీకి యత్నించాడు. ఆ ఫ్లోర్‌లో మెడికల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తమ బ్యాగులను ఉంచుతారు. ఈ క్రమంలో చోరీకి యత్నించిన వ్యక్తిని ఫ్లోర్ ఇన్‌ఛార్జి గమనించాడు. దీంతో అనుమానిత వ్యక్తి తప్పించుకునే ప్రయత్నంలో కిటికి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించి కిందపడ్డారు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం జీజీహెచ్‌లోనే చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. సంబంధిత వ్యక్తి వివరాలు తెలియరాలేదు. 1వ టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా,నవంబర్ 12,(విజన్ ఆంధ్ర); అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించడంతో పాటు, లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సోన్ మండలం సంగెంపేట్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్లకు అవసరమైన అన్ని సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని, తద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ విబిజి రామ్ జీ పథకం ద్వారా ఉపాధి పనులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో రామకృష్ణ, హౌసింగ్ డీఈ గంగాధర్, సర్పంచ్ విలాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు!ప్రతి చిన్నారికి విద్య అందాలి - డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్



నిజామాబాద్ నవంబర్12:(విజన్ ఆంధ్ర) : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడం, సమాజంలో విద్యా చైతన్యాన్ని విస్తరించడం లక్ష్యంగా డిచ్‌పల్లిలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యా విస్తరణ, అవగాహన కార్యక్రమం (ఔటర్‌రీచ్ ప్రోగ్రామ్) నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో "తాలీమ్ సబ్ కే లియే అందరికీ విద్య" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్య ప్రాముఖ్యత, బాలబాలికలకు సమాన విద్యావకాశాలు, వ్యక్తిత్వ వికాసం, విద్య ద్వారా సామాజిక అభివృద్ధి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారానే వ్యక్తిగత వికాసంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మైనారిటీలు, వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకోవాలని పిలుపునిచ్చారు.

దేశంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం చేసిన విశేష కృషిని విద్యార్థులకు తెలియజేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

తెలంగాణ యూనివర్సిటీ మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ ఖవి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్య పట్ల ఆసక్తిని కలిగించడంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి విద్య ప్రాముఖ్యత, బాలికల విద్య, సమాన అవకాశాలు, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, భవిష్యత్తు లక్ష్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో విద్యా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీబా నాజ్లీ, ఉపాధ్యాయులు మాధవి కుమారి, నస్రీన్ సుల్తానా, సయ్యద్ బుఖారీ, సంపత్ కుమార్, హలీమా బేగం, అయూబ్, అబ్దుల్ బిన్ మొహ్సిన్, లావణ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మనోహర్, మనీష్, రేవంత్, విష్ణు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఇష్టారాజ్యం ప్రజలకు తప్పని నిరీక్షణ

ఎంపీడీవో కార్యాలయంలో సమయపాలన ఏది? ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నా పట్టించుకునే నాథుడేలేడు

ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు పెండింగ్ చెల్లింపులు.. నిజమైన నిరుపేదలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం.. అర్హులకు కాకుండా పలుకుబడి, డబ్బున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు!





లింగాపూర్ నవంబర్ 12(విజన్ ఆంధ్ర)లింగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల పనితీరు, సమయపాలన, ప్రజా సమస్యల పరిష్కారంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పథకాల ద్వారా పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు సకాలంలో అందకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి కోసం జాబ్ కార్డులు కోరుతూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల పలువురు నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి వివిధ సమస్యలపై వస్తున్న ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా, సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రజలు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపిస్తున్నారు. (వీబీ,జి,రామ్,జి)పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు సకాలంలో కూలి చెల్లింపులు అందడం లేదని, మరోవైపు నిజంగా ఉపాధి అవసరమైన నిరుపేద కుటుంబాలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలను పక్కనపెట్టి డబ్బు, పలుకుబడి ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి ఉండి, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్న కొందరికే మళ్లీ మళ్లీ ఉపాధి హామీ చెల్లింపులు జరుగుతున్నాయని, ఈ వ్యవహారంలో కమిషన్ల ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ పనుల కొరత ఏర్పడే ఆందోళనల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఎంతో కీలకంగా మారింది. ఇప్పటికే కుటుంబ పోషణ కోసం అప్పులు చేసి జీవనం సాగిస్తున్న పేదలు, నెలవారీ ఈఎంఐలు సైతం చెల్లించలేని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధి పథకం ద్వారా అందాల్సిన పనులు, వేతనాలు సకాలంలో అందకపోవడం వారిని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు లింగాపూర్ ఎంపీడీవో కార్యాలయ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలన అమలవుతోందా లేదా పరిశీలించాలని, జాబ్ కార్డుల కోసం అందిన వినతిపత్రాలు, ఉపాధి పనుల కేటాయింపు, కూలీల పెండింగ్ వేతనాలు, పథకం చెల్లింపులపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ఉపాధి కల్పించడంతో పాటు కమిషన్లు, అక్రమాల ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు పలుకుబడి ఉన్నవారి కోసం కాకుండా పేదల జీవనోపాధికి ఉపయోగపడేలా అమలు చేయాలని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని లింగాపూర్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గర్భిణులకు వైద్య సౌకర్యాలు ఏవీ?

చిన్నారులకు నెల రోజులుగా వ్యాక్సిన్లు కరువు,ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా?

ఏఎన్ఎంల కొరతతో టీకాల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు, ఫార్మసీ విభాగంలో సిబ్బంది కొరత ఖాళీగా దర్శనమిస్తున్న ఆసుపత్రి కుర్చీలు,









లింగాపూర్ నవంబర్ 12(విజన్ ఆంధ్ర)లింగాపూర్ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన లింగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సదుపాయాలు, సిబ్బంది నిర్వహణపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య సేవలు, ఐదేళ్లలోపు చిన్నారులకు సకాలంలో టీకాలు అందించే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా చిన్నపిల్లలకు వేయాల్సిన వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్ణీత సమయంలో టీకాలు వేయించేందుకు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ వ్యాక్సిన్లు లేవనే సమాధానం ఎదురవుతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో టీకాలు ఎంతో కీలకమైనప్పటికీ నెల రోజులుగా వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడం పట్ల సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోవడం వల్ల కూడా టీకాల కార్యక్రమం నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. మరోవైపు గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, అవసరమైన మందులు, మెరుగైన వైద్య సలహాలు అందించాల్సి ఉండగా, ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఫార్మసీ విభాగంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ఆసుపత్రిలోని కొన్ని కుర్చీలు ఖాళీగా దర్శనమివ్వడం వైద్య సేవల నిర్వహణపై పలు ప్రశ్నలకు తావిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే పేద, గిరిజన కుటుంబాలకు సకాలంలో వైద్య సేవలు అందకపోతే వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఉన్నతాధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, గత నెల రోజులుగా వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు, ఐదేళ్లలోపు చిన్నారులకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు సిబ్బంది విధుల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం, గర్భిణుల భద్రతతో ముడిపడిన ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి లింగాపూర్ మండల ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదాత కళ్లలో ఆనందం!!

- ఆడబిడ్డల ఇంట కళ్యాణ తోరణం
- ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే ఖాతాల్లో డబ్బులు
- ఎల్‌నినో ముప్పును కలిసికట్టుగా జయిద్దాం
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు







పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలన్న రైతన్నల ఆశలకు ఊపిరిపోస్తూ.. మరోవైపు పేదింటి ఆడబిడ్డల పెళ్లికి మేమున్నామంటూ భరోసానిస్తూ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.

రైతన్నకు భరోసా.. సన్నాలకు రూ. 500 బోనస్!

మండలంలోని కుమ్మరికుంట, కోనరావుపేట గ్రామాలతో పాటు జూలపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వడ్ల కొనుగోలు కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రైతు కష్టాన్ని దగ్గరుల పాలు కానివ్వం. ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ధాన్యం తూకం వేసిన 24 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా పక్కా ఏర్పాట్లు చేశాం. అంతేకాదు, సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించి అండగా నిలుస్తున్నాం" అని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఎల్‌నినో హెచ్చరిక.. చుక్క నీటిని కాపాడుకుందాం!

అనంతరం జూలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కీలక అంశాలను ప్రస్తావించారు. రాబోయే ఎల్‌నినో ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ.. "జనవరి నుంచి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలి. చెరువులు, కుంటల నీటిని కేవలం తాగునీటి అవసరాలకే కేటాయిస్తున్నాం. ఎవరైనా అక్రమంగా తూములు ఎత్తి నీటిని వృథా చేస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. యాసంగిలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే

21 కుటుంబాలకు 'కళ్యాణ లక్ష్మి' కానుక..!

పేదింటి ఆడబిడ్డల వివాహ భారాన్ని తగ్గిస్తూ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 21,02,436 విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఆడబిడ్డల తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, ఎంపీడీఓ, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద ఎత్తున రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆందోల్ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా..

నవంబర్ 15న నిర్వహణ

- నిరుద్యోగ యువతకు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఏర్పాటు
- సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రారంభం





చౌటకూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్

చౌటకూర్, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఆందోల్ నియోజకవర్గంలో 'మెగా జాబ్ మేళా' నిర్వహించనున్నారు. ఈ నెల 15వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు చౌటకూర్ మండలం, సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ (జీచీఖ) కళాశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్, సర్పంచ్ పార్కుల రాంరెడ్డి పర్యవేక్షణలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. 10వ తరగతి ఆపై చదువులు పూర్తి చేసి, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈ ఉద్యోగాలకు అర్హులు.ఉద్యోగ వివరాలు:నెలవారీ వేతనం: రూ. 19,288,పని ప్రదేశం: కేకే పార్క్, కొంగర కలాన్, హైదరాబాద్,విధులు: రొటేషనల్ షిఫ్ట్ విధానం (వారానికి ఒక రోజు సెలవు)ఇతర సదుపాయాలు: ఉచిత భోజనం, ఉచిత రవాణా సౌకర్యం అభ్యర్థులు తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు (జెరాక్స్ కాపీలు):విద్యార్హత ధ్రువపత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, నిరుద్యోగ యువతకు పిలుపు:, అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ నెల 15న నిర్వహించే మెగా జాబ్ మేళాకు పైన పేర్కొన్న ధ్రువపత్రాలతో హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన నంబర్లు:- రాధిక: 9059618521,నవీన్:9398946830,మూర్తి: 7842461759.

సిగరెట్ కాల్చేవారికి బిగ్ షాక్..

ప్యాకెట్‌పై మరో రూ.10 పెంపు! - గోల్డ్ ఫ్లేక్ రూ.135కి!

5 నెలల్లోనే 17.4% పెరిగిన ధరలు.. జేబుకు చిల్లు, ఆరోగ్యానికి ముప్పు!

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 11 (విజన్ ఆంధ్ర): సిగరెట్ తాగే వారికి మరోసారి పెద్ద షాక్ తగిలింది. సిగరెట్ ధరలు మళ్లీ పెరిగాయి. దేశంలోనే అతిపెద్ద సిగరెట్ కంపెనీ ITC తన సిగరెట్ ధరలను ప్యాకెట్‌కు ఏకంగా రూ.10 మేర పెంచింది. దీంతో సామాన్య సిగరెట్ ప్రియుల జేబుకు మరింత చిల్లు పడనుంది. గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం ప్యాకెట్ ధర రూ.125 నుంచి రూ.135కి పెరిగింది. గోల్డ్ ఫ్లేక్ మాత్రమే కాదు, ITCకి చెందిన ఇతర ప్రీమియం, మిడ్ రేంజ్ బ్రాండ్ల ధరలు కూడా ఇదే స్థాయిలో పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. చిల్లర దుకాణాల్లో ఇప్పటికే కొత్త ధరలు అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది.

ఈ ఏడాదిలో రెండోసారి.. జూన్ నుంచి వరుస పెంపు!

2026 సంవత్సరంలో ధరలు పెరగడం ఇది రెండోసారి. జూన్‌లో ఒకసారి ధరలు పెంచిన ITC, ఇప్పుడు మళ్లీ పెంచింది. జూన్ నుంచి ఇప్పటివరకు మొత్తం 17.4 శాతం మేర ధరలు పెరిగాయి. అంటే లెక్క చూసుకుంటే.. జూన్‌లో రూ.100 ఉన్న ప్యాకెట్ ఇప్పుడు రూ.117కు పైగా అయ్యిందన్న మాట. రూ.115 ఉన్న ప్యాకెట్ రూ.135 దాటేసింది. ఒకప్పుడు రూ.10కి దొరికే సిగరెట్ ఇప్పుడు రూ.15 దాటేసే పరిస్థితి వచ్చిందని సిగరెట్ తాగేవారు వాపోతున్నారు. వరుసగా ధరలు



పెరుగుతుండటంతో సిగరెట్ తాగే సామాన్యులు భారం మోయాల్సి వస్తోంది. రోజుకు ఒక ప్యాకెట్ తాగేవారికి నెలకు రూ.300 అదనపు భారం పడనుంది. రోజుకు రెండు ప్యాకెట్లు తాగేవారికి అయితే నెలకు రూ.600 దాకా ఎక్కువ ఖర్చు కానుంది. ఏడాదికి లెక్కేస్తే రూ.7,200 వరకు అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది.

ఎందుకు పెంచారు? అసలు కారణం ఇదే!

ట్యాక్సేషన్ ఒత్తిడి, ఆపరేటింగ్ ఖర్చులు పెరగడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడం, ముడిసరుకు ధరలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో ధరలు పెంచక తప్పలేదని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. కంపెనీకి లాభాలు తగ్గకుండా ఉండేందుకు ఈ పెంపు అవసరమైందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనివల్ల కంపెనీ ప్రాఫిట్ మార్జిన్లు నిలకడగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, వినియోగంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ధరలు పెరిగితే కొంతమంది సిగరెట్ మానేయవచ్చు, మరికొంతమంది చౌక బ్రాండ్ల వైపు మళ్లవచ్చని, ఇంకొంతమంది బీడీలు, ఇతర చౌక పొగాకు ఉత్పత్తుల వైపు వెళ్లవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ITC అమ్మకాలపై కొంత ప్రభావం పడవచ్చని అంటున్నారు. కానీ గత అనుభవాలను చూస్తే ధరలు పెరిగినా సిగరెట్ అమ్మకాలు పెద్దగా తగ్గలేదని మార్కెట్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

దుకాణదారులు ఏమంటున్నారు?

ధరలు పెరిగినప్పటికీ సిగరెట్ కొనేవారి సంఖ్య తగ్గలేదని చిల్లర దుకాణదారులు అంటున్నారు. "రూ.10 పెరిగిందని తిట్టుకుంటూనే కొంటున్నారు. కొంతమంది ఒక్కో సిగరెట్ కొనడం మొదలుపెట్టారు. ప్యాకెట్ కొనేవారు తగ్గారు" అని ఓ దుకాణదారుడు చెప్పాడు. ప్యాకెట్ కొనలేని వారు లూజ్ సిగరెట్ వైపు మళ్లుతున్నారని చెబుతున్నారు.

సిగరెట్ మానేయడానికి ఇదే మంచి టైమ్ అంటున్న డాక్టర్లు!

ధరలు పెరగడం ఒక రకంగా మంచిదేనని డాక్టర్లు అంటున్నారు. సిగరెట్ వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, బీపీ, షుగర్ వంటి సమస్యలు వస్తాయని, ధర పెరిగిన ఈ సమయంలో సిగరెట్‌కు దూరంగా ఉండటమే ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. సిగరెట్ తాగే డబ్బుతో నెలకు పిల్లలకు పాలు, పండ్లు కొనవచ్చని, కుటుంబానికి మంచి ఆహారం పెట్టవచ్చని డాక్టర్లు సలహా ఇస్తున్నారు. ఒక ప్యాకెట్ సిగరెట్ మానేస్తే రోజుకు రూ.135, నెలకు రూ.4,050, ఏడాదికి దాదాపు రూ.49,000 ఆదా అవుతుందని లెక్క చెబుతున్నారు. ఆ డబ్బుతో బంగారం కొనవచ్చు, పిల్లల చదువుకు వాడవచ్చు అని అంటున్నారు. సిగరెట్ ధరలు పెరగడం వల్ల చాలామంది సిగరెట్ మానేసేందుకు ప్రయత్నిస్తారని, ప్రభుత్వం కూడా పొగాకుపై పన్నులు పెంచి ప్రజలను సిగరెట్‌కు దూరం చేయాలని చూస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ITC షేర్లపై ప్రభావం?

ధరల పెంపు వార్తతో ITC షేర్లపై కూడా మార్కెట్లో చర్చ జరుగుతోంది. ధరలు పెంచడం వల్ల కంపెనీ ఆదాయం పెరుగుతుందని కొందరు, అమ్మకాలు తగ్గితే నష్టం వస్తుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సిగరెట్ ధరల పెంపు సామాన్యుడికి భారంగానే మారింది.

ఘనంగా సాగుతున్న అన్నప్రసాద వితరణ!

మూడో రోజుకు చేరిన సేవా కార్యక్రమం!

కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు స్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అన్నదానం! హనుమాన్, శివ, అయ్యప్ప మాలధారులతో కిటకిటలాడుతున్న ఆలయం!





కల్వకుర్తి, నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి పట్టణంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా సాగుతోంది. గురు స్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్న ప్రసాద వితరణ మూడో రోజుకు చేరింది. కల్వకుర్తి మండలం చుట్టూ ఉన్న గ్రామాల నుంచి హనుమాన్ మాలలు, శివ మాలలు, అయ్యప్ప మాలలు వేసుకున్న స్వాములు పెద్ద సంఖ్యలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని అన్న ప్రసాద వితరణలో పాల్గొంటున్నారు. భక్తి భావంతో, క్రమశిక్షణతో స్వాములు అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న దృశ్యం చూపరులను ఆకట్టుకుంటోంది.

ఐదేళ్లుగా 41 రోజుల పాటు నిర్విరామంగా!

దాతల సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా మండల దీక్ష వ్యవధి అయిన 41 రోజుల పాటు ఈ అన్న ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు గురు స్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు. ప్రతి ఏటా దీక్షాపరులకు అన్నదానం చేయడం తమ సేవా భాగ్యంగా భావిస్తున్నామని అన్నారు.అన్నదానం కంటే గొప్ప దానం లేదనే నమ్మకంతో దాతలు ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, వారి సహకారం వల్లే ఈ కార్యక్రమం ఇంత ఘనంగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

ముందుగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి - గురు స్వామి విజ్ఞప్తి

అన్న ప్రసాద వితరణకు వచ్చే స్వాములు ముందుగా ఫోన్ చేసి సమాచారం అందించాలని గురు స్వామి ఆనంద్ గౌడ్ కోరారు. ఎంతమంది వస్తున్నారో తెలిస్తే ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవడానికి వీలవుతుందని చెప్పారు. ఈ అన్న ప్రసాద వితరణలో దాతలు కూడా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. దాతల సహకారంతోనే మరిన్ని రోజులు, మరింత మందికి అన్నదానం చేయగలుగుతామని తెలిపారు. భక్తి, సేవ, అన్నదానంతో కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి దేవాలయం పరిసరాలు పుణ్యక్షేత్రాన్ని తలపిస్తున్నాయి.

మాదిగల సంప్రదాయ కులవృత్తిపై

వ్యాపార ఆధిపత్యం..

- ఉపాధి అవకాశాలకు గండికొట్టొద్దు...!
- చెప్పుల పరిశ్రమలో మాదిగలకు 50 శాతం వాటా కల్పించాలి...
- మార్వాడి గో -బ్యాక్ ఉద్యమ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

హైదరాబాద్ నవంబర్ 12 : మాదిగల అనాదిగా వస్తున్న సంప్రదాయ కులవృత్తి అయిన చెప్పులు కుట్టడం, చెప్పుల తయారీ, విక్రయ రంగాల్లో ఇతర వ్యాపార వర్గాల ఆధిపత్యం పెరుగుతుండటంతో తరతరాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మాదిగ కుటుంబాల ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని డాక్టర్ పిడమర్తి రవి పేర్కొన్నారు. ముఖ్యంగా మార్వాడీలు చెప్పుల వ్యాపార రంగంలోకి ప్రవేశించడంతో సంప్రదాయంగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మాదిగలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. తరతరాలుగా చెప్పులు కుట్టడం, చెప్పుల తయారీ వంటి పనుల ద్వారా మాదిగలు తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే కాలక్రమేణా చెప్పుల వ్యాపార రంగంలో పెద్ద వ్యాపార వర్గాల ప్రభావం పెరగడంతో సంప్రదాయ వృత్తిదారులకు తగిన గుర్తింపు, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల కష్టాన్ని, వారి వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి చెప్పుల పరిశ్రమలో వారికి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చెప్పుల తయారీ, విక్రయ రంగాల్లో మాదిగలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని, వారి సంప్రదాయ వృత్తిని పరిరక్షించే విధంగా చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం తరతరాలుగా ఒక వృత్తిని కొనసాగిస్తున్నారనే కారణంతో కాకుండా, ఆ వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న కుటుంబాలకు ఆర్థిక భద్రత, వ్యాపార అవకాశాలు, సామాజిక గౌరవం కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. మాదిగల సంప్రదాయ వృత్తి, ఉపాధి హక్కుల పరిరక్షణ లక్ష్యంగా మార్వాడీ గో బ్యాక్ జేఏసీ చేస్తున్న డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. మాదిగల కులవృత్తిని కాపాడటంతో పాటు చెప్పుల పరిశ్రమలో వారికి తగిన వాటా, ప్రాధాన్యత దక్కేలా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని డాక్టర్ పిడమర్తి రవి స్పష్టం చేశారు.

బాలల ఆధార్ నమోదు ప్రక్రియ, బయో మెట్రిక్ నవీకరణను త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర) : కొత్తగా బాలలు ఆధార్ కార్డు కోసం నమోదు చేసుకునేవిధంగా, ఇప్పటికే ఆధార్ కార్డు ఉన్న బాలల బయో మెట్రిక్ నవీకరణను త్వరగా పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులు, యూఐడీఏఐ ప్రతినిధులతో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు కూడా ఆధార్ నమోదు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. చిల్డ్రన్ హోమ్స్ లో ఉండే చిన్నారులు, ఓల్డేజ్ హోమ్ లలో ఉండే వృద్ధులకు వంద శాతం ఆధార్ కార్డు కోసం నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డీఈవో గిరిరాజ్ గౌడ్ , డీఐఈవో గోపాల్, డీడబ్ల్యూవో విశ్వజ, ఈడీఎం శ్రీధర్, యూఐడీఏఐ అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్ కుమార్, కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెండెంట్ నాగరాజు పోస్టల్ శాఖ నుండి ఇన్స్పెక్టర్ రవి, మీ సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల పౌష్టికాహారంపై కేంద్ర కొనుగోలు విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

- హనుమకొండ డిఆర్ఓ కు ఏఐఎస్ఎఫ్ వినతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (విజన్ ఆంధ్ర): ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే పౌష్టికాహారంపై కోతలు విధిస్తూ, అధిక ధరలకు నాసిరకం సరుకులను సరఫరా చేస్తున్న ఎన్ఏసీఓఎఫ్ కేంద్ర కొనుగోలు విధానాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాష బోయిన సంతోష్ మాట్లాడుతూ గతంలో జిల్లా పర్చేస్ కమిటీ ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన సరుకులను కొనుగోలు చేసి విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించేవారని, ప్రస్తుతం ఎన్ఏసీఓఎఫ్ విధానం కారణంగా అధిక ధరలకు నాసిరకం సరుకులు సరఫరా అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు అందించే గుడ్లు, అరటిపండ్లు, చికెన్ వంటి పౌష్టికాహార పదార్థాల మెనూలో కోతలు విధించడం అన్యాయమని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో మాదిరిగా జిల్లా పర్చేస్ కమిటీ ద్వారా నాణ్యమైన సరుకులను సరసమైన ధరలకు కొనుగోలు చేసే విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్ఏసీఓఎఫ్ ద్వారా సరఫరా అవుతున్న సరుకుల నాణ్యత, ధరలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు



పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కు ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భాషబోయిన సంతోష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు మల్లెబోయిన రామ్ చరణ్, కస్తూరి పవన్ చారి, అరికెల శాంతికుమార్, కేశవేణి సాత్విక్, రావుల చరణ్, ఆలేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (విజన్ ఆంధ్ర) : ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను హనుమకొండ జిల్లా అదనపు ఎన్. రవి పరిశీలించారు.గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన భూ రీసర్వే వివరాలను, ఇంకా ఎన్ని ఎకరాలను రీసర్వే చేయాల్సి ఉందని సర్వేయర్లను అదనపు కలెక్టర్ అడిగి తీసుకున్నారు. స్థానిక రైతులతో రీసర్వే జరుగుతున్న తీరును గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూములు కొలతలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రైతులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు , ప్రజా ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు .ఎస్ ఐ శ్రీకాంత్



బచ్చన్నపేట విజన్ ఆంధ్ర నవంబర్ 12 బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు, కేఆర్ఎంసీ కాలువ ధ్వంసం కేసు, కేసిరెడ్డిపల్లి శివారులో కన్నబోయినగూడెం డ్యామ్ నుంచి బచ్చన్నపేట వైపు వచ్చే కేఆర్ఎంసీ కాలువను 10వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి నీటిని గోపరాజుపల్లి-పెదపాడు వైపు మళ్లించారన్నారు .ఇరిగేషన్ ఏఈ రేగట్టి వెంకట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వారు పేర్కొన్నారు.అలాగే మహిళ అదృశ్యం మిస్సింగ్ కేసు, ఇటికాలపల్లి గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి ఈ నెల 11 ఉదయం 9 గంటలకు పక్కింటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి అదృశ్యమైందని . తల్లి ఒగ్గు రజిత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చేపట్టామని వారు వెల్లడించారు.



సోనియాగాంధీ ఆత్మకథ ఆధారంగా సినిమా తీస్తా

-వచ్చే ఏడాది డిసెంబర్ 9 నాటికి విడుదల చేస్తా: జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :12(విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ ఆత్మకథ ఆధారంగా సినిమా నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వెల్లడించారు. వచ్చే ఏడాది డిసెంబర్ 9 నాటికి సినిమాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తన సన్నిహిత మంత్రులతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడు తండ్రి మరణిస్తే ఆ తల్లి పడే కష్టాలు ఎలా ఉంటాయో తనకు తెలుసని, ఆ విషయాన్ని తన తల్లి నుంచి తెలుసుకున్నానని జగ్గారెడ్డి తెలిపారు. సోనియాగాంధీ జీవిత ప్రయాణం, ఆమె ఎదుర్కొన్న పరిస్థితులు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ సినిమాలో తన నిజ జీవిత పాత్ర కూడా ఐదు నిమిషాల పాటు ఉంటుందని వెల్లడించారు. సోనియాగాంధీ తన జీవిత ప్రయాణాన్ని పుస్తక రూపంలో ఆవిష్కరించారని, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల ఆదర్శాలను దృష్టిలో పెట్టుకొని పార్టీని నడిపిస్తూ ప్రజాసేవ చేసిన చరిత్ర ఆమెదని జగ్గారెడ్డి అన్నారు. మూడు సార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా సోనియాగాంధీ దూరదృష్టితో ఆ పదవిని తిరస్కరించారని, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లను ప్రధానమంత్రులుగా చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రులు కావడానికి సోనియాగాంధీ పాత్ర ఉందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన



సోనియాగాంధీ గురించి మనమే రాయాల్సిన అవసరం ఉందని, ఆమె తన పుస్తకంలో తెలంగాణ ప్రస్తావన చేసుకోవడంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రతి మహిళను తల్లిగా భావించాలని ఆర్ఎస్ఎస్ నేతలు ప్రసంగాలు చేస్తూ, సోనియాగాంధీని మాత్రం విమర్శించడం వారి సిద్ధాంతమా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నేతలకు ఈ మాత్రం ఆలోచన లేదా అని ప్రశ్నించిన జగ్గారెడ్డి, మంచి కుటుంబం నుంచి వచ్చిన బోయినపల్లి వినోద్‌కుమార్ ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయడం తగదని అన్నారు. కంగనా రనౌత్ నాయకురాలు కాదని, ఆమె ఒక నటిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.